సంపుటము-VII
నెం. 3

23 జూలై, 1997,
బుధవారము,
(శక సం. 1919
శ్రావణ - 1)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

విషయ సూచిక

| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమం :<br>వాయిదా తీర్మానముల అనుమతి గురించి. | 125 |
| 2 | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | 131 |
| 3 | జీరో అవర్ :<br>బేగంపేట మరియు బంజారా హిల్స్ భూములు మరియు తదితర అంశముల గురించి. | 164 |
| 4 | సంతాపప్రతిపాదన :<br>ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వి.కె. ఆదినారాయణరెడ్డి గారి మృతిపట్ల | 210 |
| 5. | సభా సమక్షములో ఉంచిన పత్రములు | 211 |
| 6 | ప్రభుత్వ బిల్లులు:<br>1997, ఆంధ్రప్రదేశ్ అటవీ (సవరణ) బిల్లు | 211 |
| 7 | సభా కార్యక్రమం | 212 |

(ప్రవేశపెట్టబడినది)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1997

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శి | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| ఉప కార్యదర్శులు | . | శ్రీ బి.వి. శర్మ |
| | | శ్రీ ఎమ్.ఎచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనిబాయి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి. కాశిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. లక్ష్మీనారాయణ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## (పదకొండవ సమావేశము : మూడవరోజు)

బుధవారము, 23 జూలై, 1997

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

### సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

**Mr. Speaker:-** Questions.

(All the Congress-I and CPI Members on their legs)

I have received four adjournment motions ..

(Interruptions)

Let me read out. We have posted very important business today. Please save the time. I have received four adjournment motions. The first one is given notice of by Sri Ch. Vittal Reddy, Sri Ch. Rajeshwar Rao, Sri V. Satyanarayana, Sri K. Subba Raju, Sri K. Ramakrishna, Sri P Nageshwar Rao, Sri G. Demudu, Sri G. Mallesh, Sri M. Anjaneyulu and Sri Abbaiah with regard to the reorganisation of APSEB and the consequent problems. It has been disallowed. The Business Advisory Committee has decided to bring it as a special discussion and I will try to bring it out

The second adjournment motion is given notice of by Sri P. Janardhan Reddy, Sri M. Kodanda Reddy, Dr. D.L. Ravindra Reddy, Sri Gade Venkata Reddy, Sri Kanna Lakshminarayana Sri M. Sashidhar Reddy, Sri K. Bapi Raju, Sri J.C. Diwakar Reddy, Sri K.R. Suresh Reddy, Sri Sompalli Sambaiah, Sri E. Pratap Reddy, Sri N. Varada Rajulu Reddy, Sri R. Venkata Reddy, Sri R. Damodar Reddy, Sri M. Sikhamani, Sri D.S. Redyanaiak, Sri D. Nagender and Sri M. Narayana Reddy with regard to the steps taken by the Government to develop the Backward Areas with special reference to Telangana as assured by the House earlier. It has been disallowed. You raise it at appropriate time later.

(All the Congress-I Members and Sri R. Damodar Reddy rose at the same time and interrupted the proceedings)

The third Adjournment Motion is given notice of Sri M. Narasimhulu. It is with regard to demolition of houses of poor people in the name of road widening in Alair and Bhongir. It has been disallowed. You come in another form and I will allow.

**Sri M. Narasimhulu (Alair):-** When, Sir?

**Mr. Speaker:-** You give notice under different form. I will allow it.

The fourth adjournment motion is given notice of by Smt. N. Lakshmi Parvathi, Sri S. Madhusudhana Chary, Sri Gali Muddukrishnama Naidu, Sri TSL Naiker and Sri H. Appaiah Dora with regard to Yeleru scam. It has been disallowed.

(Interruptions)

Let us not waste the time of the House. Today, we have posted very important business. If you want to raise it, you raise it later but not now. Now Question No. 5027.

(Dr. N. Janardhan Reddy read out the answer amidst interruptions)

**Mr. Speaker:-** Today I have posted very important issues. At 2 O' clock I will adjourn the House.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి (ఖైరతాబాద్):- తెలంగాణాలోని మూడు కోట్ల జనాభాకు సంబంధించిన సమస్య సార్ ఇది. తెలంగాణాకు అన్యాయం జరుగుతోంది సార్.

**Mr. Speaker:-** Discussion on Drought situation has been demanded in the Business Advisory Committee as well as in the House. I have posted it today. If you don't want to discuss it, I have no objection. It is a burning problem. It has been posted today. It is very important issue

(అంతరాయం)

If you want to raise, you raise during Zero Hour. Now Question No. 5027.

(Dr. N. Janardhan Reddy once again read the answer amidst interruptions)

I will discuss with you later. Please resume your seats. Whatever you have requested has been posted today. If you don't discuss it, it is your fault.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్):- మీరు డిసైడ్ చేసిన తరువాత మళ్ళీ డిస్కషన్ ఎందుకండీ?

**Mr. Speaker:-** No discussion. I am not allowing any discussion.

(Sri K. Bapi Raju, Sri T. Jeevan Reddy, Sri D. Nagender, Sri D.S. Redyanaik, Sri K.R. Suresh Reddy, Sri E. Pratap Reddy, Sri Kanna Lakshminarayana and Sri R. Damodar Reddy rushed to the podium and tried to argue with the Chair)

No discussion. I am not allowing any discussion. You raise it later. Today important issues are coming. I am not allowing. If you want to waste the time of the House, you waste. I don't allow anything.

(Interruption by Smt. N. Lakshmi Parvathi)

During Zero Hour you can raise. You are at liberty to raise whatever issue you want during Zero Hour. I don't prevent you.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- మీరు నోటీసు ఇవ్వమని చెప్పారు. ఆ ప్రకారమే నోటీసు ఇచ్చాము. రాష్ట్ర ముఖ్యమంత్రిపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. మీరు వాయిదా తీర్మానాన్ని నిరాకరిస్తే ఆయన అవినీతిపరుడు కాకపోతాడా? వాటీజ్ దిస్ సర్?

**Mr. Speaker:-** I will give during Zero Hour. Then you can rise.

(Interruption by the Members standing at the podium.)

I feel you don't have seriousness to discuss the drought situation which is coming up now.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- స్పీకర్‌గారిని సక్రమంగా సభను నడప నివ్వండి. ఆయన తిరస్కరించిన తరువాత అనవసర వాదనలెందుకు?

(అంతరాయం)

**Mr. Speaker:-** I don't allow. If you want to waste the time, you waste. I don't allow. If you want you can raise during Zero Hour. I won't permit any one now. If you won't discuss the djrought situation today, we are going to lose another day. Please resume your seats. This is not good at all. Whatever you have requested in the BAC and also in the House has been posted for today. If you fail to discuss, the people will laugh at us. Please resume your seats.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సార్, బంజారాహిల్స్ రోడ్ నెం. 3 గురించి

మీకు వాయిదా తీర్మానం పంపించాను. ఈ విషయాన్ని గవర్నమెంట్ తప్పుదారి పట్టిస్తోంది. ప్రైవేటు స్థలంగా మార్చడానికి ప్రభుత్వం అనుమతిని యిస్తోంది. దాని మీద మాట్లాడడానికి మాకు అవకాశం యివ్వండి.

**Mr. Speaker:-** If you want to raise any issue, you raise during Zero Hour. I will permit you. Please resume your seat. It has been discussed yesterday. Now question No. 5027.

(Dr. N. Janardhan Reddy once again read out the answer amidst interruptions)

I don't yield to anybody. I will go according to the agenda. If you want to raise any issue, you raise during Zero Hour. You have to follow the agenda. Now Sri M. Sasidhar Reddy to put the supplementary, otherwise I will go to the next question.

(Continued interruptions from the Members standing at the podium)

No, please I don't allow any one during Question Hour I am sorry You are spoiling the time At 1 O' clock, I will ask the Government to reply on drought. If you want to participate, you participate or else I will close it at 2 O' clock. It is left to you I am sorry. You are losing time. What is important than drought? Let me know. Drought issue was discussed in the BAC We have finalised the agenda and brought it today The tribal issue was discussed in the BAC and the House also wanted it We have brought it today. What more you want? I don't hear anything.

(Interruptions)

No, please. You can't demand. I don't ask the Government to make a statement. It you want to raise, you raise during Zero Hour Your do whatever you want, I don't allow. This is not the way to behave. You can't stall the proceedings. You are going to lose discussion on drought Why do you waste so much time? I have to take action

**Sri K.R. Suresh Reddy (Balkonda):-** You direct the Government

I don't give direction. I will go according to the agenda Please resume your seats. At the appropriate time you raise the issue. If you want to raise, you raise during Zero Hour.

(Repeated interruptions from the Members standing at the podium)

I will discuss with the floor leaders. Please resume your seats You are losing time. I don't yield to anybody. You can't demand standing at the podium. Please resume your seats. I don't yield at all I will go according to the agenda. Yesterday, you have said Drought and

today I have brought it. You are not able to discuss it What can I do? Tomorrow I will post it and you will raise another issue tomorrow. This is not the way to behave in the House. I don't yield at all. If you want to go according to the agenda, I will follow. I am sorry

(The Members standing at the podium continued to interrupt the proceedings)

I am requesting you to resume your seats. I am very sorry. Please hear me first. If you are interested in raising any particular issue, you can raise it during Zero Hour. The issue decided in the agenda will get priority. If you want to discuss anything, you come to my chamber You can't demand and direct the Chair standing at the podium Please resume your seats. You come to the chamber I will finalise the issue I will discuss with the floor leaders and try to bring it out

(Interruptions)

**Mr. Speaker:-** Please hear me first I will discuss with the floor leaders including the Government in my chamber and finalise as to when it should be brought

**Sri R. Damodar Reddy (Thungathurthi):-** It is very important

**Mr. Speaker:-** Already you have wasted 15 minutes People are looking at us. Yesterday you have raised the drought issue and I have brought it today How can you override it? I will discuss with the floor leaders including the Government and finalise This is not good I am sorry. You cannot stall the proceedings This House pertains to everybody. People are looking at us

**Sri K.R. Suresh Reddy:-** People will not excuse us if we don't discuss it.

**Mr. Speaker:-** This is also being seen by the people. What is this? This is very bad Mr Suresh Reddy, you have raised very important issues yesterday and I have brought them today Without discussing them, you are raising some other issue You are wasting the time of the House. Every day you are spoiling fifteen to thirty minutes.

(The Members standing at the podium resumed their seats)

**శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:-** సార్, మేము ప్రజల సమస్యలను చర్చించాలని అడుగుతున్నాం. మేము తప్పకుండా ప్రజల ఇబ్బందుల గురించి ఈ విధంగా రెయిజ్ చేస్తూనే వుంటాం.

**Mr. Speaker:-** I will discuss with the floor leaders and also the Government and finalise.

**శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:-** ఫ్లోర్ లీడర్స్‌తో ఎప్పుడు చర్చలు జరుపుతారో చెప్పండి సార్, యిది చాలా యింపార్టెంట్ యిష్యూ. వాళ్ళను పిలిచి డిస్కస్ చేయండి.

**Mr. Speaker:-** I will call Otherwise you call on my behalf. I said I will call. I have to discuss because this issue has not figured in the BAC. I have to consult all the floor leaders. I can't help. I have got minutes. I will call as soon as possible

**Sri K. Bapi Raju:-** When, Sir?

**Mr. Speaker:-** I can't say. I will call as soon as possible. Today, very important issue is coming. You discuss it. I don't know when you are going to conclude it

(Interruption by Sri P Janardhan Reddy)

Leave it to me. I will discuss it with the floor leaders. I can't say the time at this juncture. Please resume your seat I will have a meeting with the floor leaders as soon as possible Don't waste time Already twenty minutes you have wasted

(Interruption by Smt Lakshmi Parvathi)

During Zero Hour you can raise You can raise whatever you want during Zero Hour.

(Interruption by Sri P. Janardhan Reddy)

Unless I discuss with the floor leaders and the Government, I can't include in the agenda Only the issues which figured in the BAC are being brought on the agenda. Today or tomorrow I will discuss with the floor leaders. Why did you not raise it in the BAC?

**శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:-** సార్ మాకు అవకాశం యివ్వండి. ఈ నిరంకుశ పద్ధతికి వ్యతిరేకంగా మేము వాకౌట్ చేస్తాం. యిదేమి పద్ధతి సార్? మాకు మాట్లాడడానికి సమయం యివ్వండి.

**Mr. Speaker:-** Please resume your seat.

**శ్రీ బద్దం బాల్ రెడ్డి (కార్వాన్):-** అధ్యక్షా, తెలంగాణా యిష్యూను చర్చించడానికి రేపు పెట్టండి. ఈ విషయంలో మాకు కూడా అవకాశం యివ్వండి సార్. యిది చాలా యింపార్టెంట్ యిష్యూ సార్.

**శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:-** అధ్యక్షా, మాకు అవకాశం యివ్వాలి సార్.

**Mr. Speaker:-** If the notice sent has reached me in time, I will definitely bring it before the House.

***శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:-*** సార్. ఫ్లోర్ లీడర్స్‌తో ఎప్పుడు చర్చలు స్టార్ట్ చేస్తారో చెప్పండి. తెలంగాణా ప్రజలు చాలా యిబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**Mr. Speaker:-** I don't allow at this juncture You have time in Zero Hour. క్వశ్చన్ నెం. 5027 ప్లీజ్.

***శ్రీ ఎం. శశిధర్ రెడ్డి (సనత్‌నగర్):-*** దయచేసి మంత్రిగారిని ఆన్సర్ మరొకసారి రిపీట్ చేయమని చెప్పండి సార్.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- యిప్పటికే నాలుగు సార్లు చదివాను అయినా మీరు చెబుతున్నారు కదా. మళ్ళీ చదువుతాను సార్.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

## సీసములేని పెట్రోలు సరఫరా

11—

**5027-సర్వశ్రీ యం. శశిధర్ రెడ్డి, డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):-* ముఖ్య మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కాలుష్యనియంత్రణకై కొత్తఢిల్లీ, ముంబాయి, కలకత్తా మరియు చెన్నయిలలో సీసములేని పెట్రోలును సరఫరా చేయుచున్నారను విషయము ప్రభుత్వమునకు విదితమేనా;

(ఆ) హైదరాబాదులోకూడా అటువంటి పెట్రోలును సరఫరా చేయమని కేంద్ర ప్రభుత్వమును రాష్ట్ర ప్రభుత్వము కోరుతుందా?

***ముఖ్యమంత్రి తరపున ఆరోగ్య శాఖామంత్రి (డా. ఎన్. జనార్ధన్ రెడ్డి):-*** (అ) అవునండీ.

(ఆ) హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో అన్‌లైడెడ్ పెట్రోలు సౌకర్యాన్ని ప్రవేశపెట్టే ప్రతిపాదన పెట్రోలియం పరిశ్రమ తుదిపరిశీలనలో వున్నది.

*9.20 ఉ.* ***శ్రీ యం. శశిధర్ రెడ్డి:-*** లెడ్‌తో ఏర్పడే కాలుష్యంవల్ల ఆరోగ్యానికి చాలా ప్రమాదం ఏర్పడుతోంది. ముఖ్యంగా సెంట్రల్ నర్వస్ సిస్టం దెబ్బతింటోంది, నరాల బలహీనత ఏర్పడుతుంది. అంతేకాకుండా మెంటల్ రిటార్డేషన్

కూడా వచ్చే అవకాశంఉంది. వాహన కాలుష్యంవల్ల హైదరాబాద్-సికిందరాబాద్ జంటనగరాలలో, ప్రధానంగా ట్రాఫిక్ ఎక్కువగా వున్న ప్రాంతాలలోని స్కూళ్ళలో విద్యార్థులకు ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతోంది. అన్‌లెడెడ్ పెట్రోల్ సరఫరా గురించి పెట్రోలియం ఇండస్ట్రీ వారు పరిశీలిస్తున్నారని మంత్రిగారు చెప్పారు. ఇప్పటికే చాలా జాప్యం జరిగింది. చాలా రోజుల క్రితమే అన్‌లెడెడ్ పెట్రోలును సరఫరా చేస్తారనే వార్త వచ్చింది. ఇప్పటికైనా ఈ విషయంలో ప్రభుత్వం ఖచ్చితంగా చర్య తీసుకోవాలని, దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

*డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:-* అధ్యక్షా, 4 మెట్రొపాలిటన్ సిటీస్‌లోపల అన్‌లెడెడ్ పెట్రోల్ సౌకర్యం కల్పించడం జరిగింది. హైదరాబాద్‌లో కూడా అక్టోబరు 1997 నాటికి అన్‌లెడెడ్ పెట్రోలును సప్లయిచేసేందుకు ఆయిల్ కంపెనీలు తయారుగా ఉన్నాయి. మన రాష్ట్రంలో తిరుపతి, నగరి, నెల్లూరు, తడ, సూళ్ళూరుపేట - ఈ ప్రాంతాలలో అన్‌లెడెడ్ పెట్రోలును సరఫరా చేయడం జరుగుతోంది. హైదరాబాదులో కూడా దాదాపు 10 ప్రాంతాలలో అక్టోబర్ 1997 నాటికి అన్‌లెడెడ్ పెట్రోల్‌ను ప్రొవైడ్ చేయడం జరుగుతుంది.

*శ్రీ యం. శశిధర్‌రెడ్డి:-* అధ్యక్షా, అక్టోబర్ 1997 కల్లా అన్‌లెడెడ్ పెట్రోలును ప్రొవైడ్ చేస్తామని మంత్రిగారు హామీ ఇచ్చారు. అప్పటినుంచి అన్‌లెడెడ్ పెట్రోల్ సరఫరాచేయని కంపెనీలపై ఏమైనా చర్య తీసుకొనే అవకాశం ఉందా?

*డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:-* అధ్యక్షా, షెడ్యూల్ ప్రకారం ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 ఉన్నాయి. ఫేజ్-1 ప్రకారం మొదట 4 మెట్రొపాలిటన్ సిటీస్‌లోపల ఇవ్వడం జరిగింది. ఫేజ్-2 ప్రకారం హైదరాబాదుకు 1998-99లో ఇవ్వాలి అయితే ఈ లోపలే 1997లోనే ఇవ్వాలని రిక్వెస్ట్ చేసిన తరువాత అక్టోబర్ 1997లో హైదరాబాదులో టెంటిటివ్‌గా 10 చోట్ల ఇవ్వాలని ఆయిల్ కంపెనీలు నిర్ణయించుకొన్నాయి. దానిని పర్స్యూచేసి వీలైనంత తొందరగా హైదరాబాదులో అన్‌లెడెడ్ పెట్రోల్ సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నంచేస్తాం.

*శ్రీ డి. నాగేందర్:-* అధ్యక్షా, జంటనగరాలలో అన్‌లెడెడ్ పెట్రోల్ వాడకం వల్ల ఏర్పడుతున్న కాలుష్యంవల్ల ఎంతో మంది అనారోగ్యానికి గురౌతున్నారు. ఈరోజు కాలుష్యం ఏ రేటులో వుందో, రోజూ ఏ రేటులో పెరుగుతోందో మంత్రిగారు చెప్పగలుగుతారా? హైదరాబాదు- సికిందరాబాద్ జంటనగరాలలో స్కూటరిస్టులు ముక్కులకు మాస్క్‌లు ధరించి తిరిగడంవల్ల కూడా ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. లెడ్‌పెట్రోల్‌వల్ల ఏర్పడే కాలుష్యాన్ని అరికట్టేందుకు

గతంలో ట్రాఫిక్ పోలీసులు టాంక్‌బండ్ మొదలైన కొన్ని ఇంపార్టెంట్ ప్లేసెస్‌లో కంట్రోల్ చేసేందుకు, చెక్ చేసేందుకు కొన్ని పరికరాలను వాడడం జరిగింది. పొల్యూషన్ కంట్రోల్ కొరకు మళ్ళీ అలాంటి చర్యలు తీసుకొంటారా? ఇప్పుడు ఏం చేయబోతున్నారు?

డాక్టర్ ఎన్. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, ఈ అంశం ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ పరిధిలోకి వస్తుంది. కాబట్టి వారు వేరే ప్రశ్న వేస్తే ఆ మంత్రిగారు సమాధానం చెపుతారు.

శ్రీ డి. నాగేందర్:- పొల్యూషన్ గురించి పట్టించుకోకపోతే ఎట్లా?

డాక్టర్ ఎన్. జనార్ధన్ రెడ్డి:- ఈ అంశం ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు, ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించింది. కాబట్టి వారు వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెప్పడం జరుగుతుంది.

శ్రీ డి. నాగేందర్:- పొల్యూషన్ ఏర్పడుతోందా లేదా, ఏర్పడితే ఏ పర్సెంటేజ్‌లో ఉంది అని అడిగితే మంత్రిగారు సమాధానం చెప్పకుండా అది ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించింది అని ఈజీగా తీసుకొంటున్నారు. మంత్రిగారు మొన్న విదేశాలలో తిరిగివచ్చారు, దీనిగురించి రీసెర్చ్‌చేసి వచ్చారా అని అడుగుతున్నాను.

డాక్టర్ ఎన్. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, అన్‌లెడెడ్ పెట్రోల్ సరఫరా అనేది సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ప్రశ్న. ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌వారు పొల్యూషన్ చెక్ చేస్తున్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఉంది. దానికి సంబంధించిన మినిస్టరుగారు వున్నారు. అందువల్ల సపరేట్ ప్రశ్న వేస్తే సమాధానం చెపుతాము.

**Sri D. Nagender:-** Separate question is not necessary. He can answer on this question. About pollution control he can say.

డాక్టర్ ఎన్. జనార్ధన్ రెడ్డి:- జంటనగరాలకు అన్‌లెడెడ్ పెట్రోల్‌ను సరఫరా చేస్తున్నారా అనేది ప్రధానమైన ప్రశ్న. 1997 అక్టోబరులో సరఫరాచేసేందుకు చర్య తీసుకొంటామని చెప్పడం జరిగింది. The Department of Energy, Environment, Forests and Science and Technology వారు నియంత్రణ చేస్తున్నారు. పొల్యూషన్ కంట్రోల్‌కు అప్పుడప్పుడు టెస్ట్‌లు జరుగుతున్నాయి. పెట్రోల్ బంకులలో కూడా దీనికోసం వసతులు కల్పించడం జరిగింది.

## వంశధార ప్రాజెక్టు 2వ దశ

12—

*6[illegible]-ప్రశ్న:- శ్రీ టి. భద్రయ్య (పాలకొండ), ఎస్.వి. చినఅప్పలనాయుడు (బొబ్బిలి), జి.ఎన్.ఎస్. శివాజీ (సోంపేట), వి. లక్ష్మణరావు (నర్సన్నపేట):- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) పెద్దతరహా నీటిపారుదల ప్రాజెక్టయిన వంశధార 2వ దశ క్రింద ముంపునకు గురికాగల ప్రాంతాన్ని తగ్గించుటకై తొలి డిజైన్‌ను మార్చిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి?

పెద్దతరహా, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):- (అ) అవునండి.

(ఆ) మార్పుచేసిన ఈ ప్రతిపాదనలవల్ల అంతర్‌రాష్ట్ర సమస్య పూర్తిగా సమసిపోయింది. ఈ రెండు ప్రతిపాదనలలో ముంపుకు గురయ్యే ప్రాంతాలలో తులనాత్మకంగా కాపాడగలిగిన ప్రాంతాల వివరాలను ఈ క్రింద తెలియజేయడ మైనది:-

| | ఒరిజనలు ప్రతిపాదనల ననుసరించి. | రెండవదశలోని 1వ ఫేజ్ ననుసరించి. |
|---|---|---|
| 1. నేరడి బ్యారేజి | 43.72 హెక్టార్లు | — |
| 2. హిరమండలం రిజర్వాయరు | 2,779 హెక్టార్లు | 2,083 హెక్టార్లు |

9.30 ఉ. శ్రీ టి. భద్రయ్య:- అధ్యక్షా, వంశధార రెండవదశ అనేది అంతర్‌రాష్ట్ర సమస్యగా ఇదివరకే వున్న విషయం. అయితే, ఒరిస్సా రాష్ట్రం కూడా యీ సమస్యను పరిష్కరించాలని సెంట్రల్ వాటర్ కమీషన్‌కు వ్రాయడంజరిగింది. ఇది పెండింగులో వుంది. ఇప్పుడు ఏమో డిజైన్ మార్పు చేసినట్లుగా మంత్రిగారు సభలో చెపుతున్నారు. యీ డిజైన్‌లో మార్పుచేయడంవల్ల అంతర్‌రాష్ట్ర సమస్య పూర్తిగా సమసిపోయిందని కూడా మంత్రిగారు చెప్పారు. మార్పు చేసినటువంటి యీ ప్రపోజల్స్‌ను ఎప్పుడు ఆమోదిస్తారు? దీనికి అయ్యే ఖర్చు ఎంత? ఎప్పుడు పనులు ప్రారంభిస్తారు? దీనివల్ల భవిష్యత్తులో ఎన్ని ఎకరాలకు నీరు అందచేస్తారు? యీ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో మంత్రిగారు తెలియచేయాలని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:-** అధ్యక్షా, వంశధార స్టేజ్ టూకు సంబంధించి 750 కోట్లతో సిడబ్ల్యుసికి పర్మిషన్ కొరకు పంపించడం జరిగింది. ఒరిస్సా రాష్ట్రంతో వున్న 106 ఎకరాల ముంపుకు సంబంధించిన వివాదానికి గత ఫిబ్రవరి నెలలో ముఖ్యమంత్రిగారి ఆదేశం మేరకు ఆ రాష్ట్ర మంత్రివర్గంతో సంప్రదించడం జరిగింది. 106 ఎకరాల తేడా విషయంలో వున్న వివాదాన్ని పరిష్కరించాము. దానికి సంబంధించిన ఇరు రాష్ట్రాలయొక్క అధికారులు జాయింటు సర్వేకు ఒప్పుకున్నారు. జాయింటు సర్వే కూడా గత నెలతో అయిపోయింది. ఈ నెలలో ప్రభుత్వానికి నివేదిక కూడా వచ్చింది. 106 ఎకరాలకు సంబంధించిన వంశధార రెండవదశను సిడబ్ల్యుసికి ప్రభుత్వపరంగా పంపించడానికి చర్యలు తీసుకున్నాము. ఆలస్యం అవుతుందనే ఉద్దేశ్యంతో లిఫ్టు ప్రపోజల్ కూడా - గొట్టా బ్యారేజికూడా రెండు ప్రపోజల్స్ పెట్టాము. శ్రీ ఫణియ్యగారు అడిగినదానికి 500 కోట్లతో ఆ ప్రపోజల్సు సిడబ్ల్యుసికి పంపించాము. అది కూడా ప్రభుత్వంయొక్క ప్రపోజల్స్‌లో వున్నవి. దీని క్రింద కావలసిన 82,800 ఎకరాలకు లిఫ్టు కెనాల్ కూడా ప్రపోజల్ పెట్టాము. నాబార్డు సహాయంతో 30 కోట్లు యిచ్చి ఆ పనులు ప్రారంభిస్తాము. ఇలా రెండుప్రతిపాదనలున్నాయి. లిఫ్టు ప్రపోజల్‌లో 82 వేల ఎకరాలు సేద్యం చేయుడానికి అవకాశం వుంది. రెండు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం ఆమోదంకోసం పంపించాము. ఏది ముందువస్తే అది టేకప్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని మనవి చేస్తున్నాను.

**శ్రీ ఎస్.వి. చిన అప్పలనాయుడు:-** అధ్యక్షా, ఇలా రెండవ దశ గురించి రెండు ప్రపోజల్స్ గవర్నమెంటుకు పంపించామని మంత్రిగారు చెపుతున్నారు. ఏదానివల్ల రెండవ దశకు శ్రీకాకుళం జిల్లాలో ఎక్కువ భాగానికి కలిసి రావడానికి అవకాశంవుందో మంత్రిగారు తెలియచేయాలని కోరుచున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:-** అధ్యక్షా, వంశధార రెండవ స్టేజి నేరెడు బారేజి ద్వారా నీరు తీసుకునే అవకాశం వున్నది. రెండవ ప్రపోజల్, లిఫ్టు ద్వారా గొట్టా బారేజి నుంచి నీరు తీసుకునే అవకాశం వున్నది. గొట్టా బారేజి, లిఫ్టు ప్రపోజల్‌వల్ల ప్రతి సంవత్సరం మెయిన్‌టెనెన్సు ఖర్చులు అవసరం అవుతాయని దానిని అవాయిడ్ చేయడానికి........

**శ్రీ గద్దె బాబురావు (చీపురుపల్లి):-** మీద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటె, డిజైన్ మార్చింది వాస్తవం అన్నారు. యీ డిజైన్ మార్చడంవల్ల - ఇప్పుడే మంత్రిగారు చెప్పింది ఏమిటంటె, లిఫ్టు కెనాల్ ద్వారా కుడికాలువ నుంచి నాబార్డు నిధులతో 30 కోట్లతో ప్రారంభం చేస్తారని అన్నారు యీ డిజైన్ మార్చడంవల్ల లిఫ్టు కెనాల్ చీపురుపల్లి పొందూరు ఇతర ప్రాంతాలు

ముందు డిజైన్ వుంది - అది కొనసాగుతుందా? లేక తగ్గుతుందాయని అడుగుతున్నాను. రెండవది. 696 హెక్టార్లు తగ్గించి డిజైన్ మార్పు చేయడం జరిగింది. 106 ఎకరాల కోసం మూడు, నాలుగు సంవత్సరాలనుంచి ముఖ్యమంత్రిగారు వెళ్ళారు; మంత్రులు వెళ్ళారు; ఎన్నోసార్లు వెళ్ళారు. అలాంటప్పుడు తిరిగి డిజైన్ మార్చినప్పుడు ఇక ఒరిస్సాతో పని ఏమి వున్నది. మీరు మొదలు పెట్టవచ్చు కదా? మొదలు పెడతారా? ఇతర రాష్ట్రాల్లో మన రాష్ట్రంతో ఏమీ సంబంధం లేకుండా మనకు ఎంతో నష్టం వచ్చినా కూడా ప్రాజెక్టులు కడుతూనే వున్నాయి. డిజైన్ మార్చినా కూడా ఒరిస్సా గవర్నమెంటు క్లియరెన్సుకు వ్రాయడం అర్థంలేదు. దయచేసి, డిజైన్ మార్పుకు ఒరిస్సాతో సంబంధంలేకుండా పనులు మొదలు పెడతారా? ఎప్పుడు మొదలు పెడతారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, రెండు ప్రతిపాదనలు కూడా సిడబ్లుసి ఆమోదంకోసం పంపించాము. రెండవదానికి సంబంధించి లిఫ్టు కెనాల్ పనులు ప్రారంభించడానికి 30 కోట్లు కేటాయించాము. పనులు జరుగుతాయి; టెండర్పు పిలిచాము కాబట్టి, లిఫ్టు ద్వారా తీసుకుంటె, రికరింగు ఎక్స్‌పెండిచరు వస్తుందని ఉద్దేశ్యంతో 106 ఎకరాల వివాదాన్ని పరిష్కారం చేశాము. ఆ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒప్పంకుంది. దానికోసం జాయింటు సర్వేకూడా జరిగింది. ఆ ప్రతిపాదనలు రేపు ఎల్లుండి, సిడబ్లుసికి పంపించడానికి చర్యలు తీసుకుంటున్నాము. రెండవదానికోసం లిఫ్టు కెనాల్ పనులు చేపట్టవలసిన అవసరం వుందని తెలియచేస్తున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- రెండవదశ గురించి క్లియర్‌గాలేదు. దాని గురించి గవర్నమెంటు స్పష్టంగా చెప్పలేకపోతున్నది. మొదటి దశలో శ్రీ ఎన్.టి. రామారావు గవర్నమెంటులో శాంక్షన్ చేసినా నిర్మాణం పూర్తి కావడానికి నిధులు కేటాయించ లేకపోయింది. రెండవ దశ నిర్మాణంలో అనేక లోపాలున్నాయి. దానిగురించి క్లియర్‌గా చెప్పాలి? మొదటి దశను చేస్తారా లేదా? రెండవ దశలో వుండే అవకతవకలు తొలగించి దానికి క్లియరెన్సు ఏ విధంగా గవర్నమెంటు తీసుకుంటుందో స్పష్టంగా చెప్పాలి?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, మొదటి దశలో ఇంకా 20 వేల ఆయకట్టు వుంది. దానికికూడా చర్యలు తీసుకుని, 10 కోట్ల ప్రతిపాదనతో ప్రభుత్వం పరిశీలన చేస్తున్నది. మొదటి దశ కంప్లీట్ చేస్తాము. రెండవ దశ గురించి కూడా ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటాము; పనులు కూడా ప్రారంభిస్తాము.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- మొదటి దశకు ఫండ్సు రిలేజ్ చేయలేదు.

క్లియర్‌గా చెప్పమనండి?

**మిస్టర్ స్పీకర్:-** మంత్రిగారు చెప్పారు.....

**శ్రీ హెచ్. అప్పయ్యదొర (టెక్కలి):-** మొదటి దశ నిర్మాణం పూర్తి కాకుండా రెండవ దశ చేపట్టడం సమంజసమా? రెండవదశకు క్లియరెన్సులేదు. ఇప్పుడు జరుగుతున్న వాస్తవ పరిస్థితి ఏమిటంటె, నా నియోజకవర్గం ఆఖరుది. మొదటి దశకు సంబంధించి ఇంతకు ముందు శ్రీ కొడెల శివప్రసాదరావుగారు మా శ్రీకాకుళం జిల్లా ఎంఎల్ఏలతో మీటింగు పెట్టారు. ఇంకా చాలామంది పెద్దలతో మీటింగు పెట్టారు. ఒక రాత్రి మీటింగ్ పెడితే ఆ మీటింగులో నాబార్డు అధికారులు కూడా వున్నారు. వారు ఏమి చెప్పారంటె, మొదటి దశ నిర్మాణం చేయడానికి రూ. 15 కోట్లు అవుతుందని, సంబంధిత సిబ్బంది, ఇంజనీర్లు చెప్పడం జరిగింది. నందిగామ, వజ్రపు మండలాలకు మొదటి దశ పూర్తి అయితేనే ఆ మండలాలకు నీరువస్తుంది. ఆ 15 కోట్లు రూపాయలు ఏమి అయిందో తెలియచేయకుండా రెండవ దశ నిర్మాణం చేపట్టడం విధ్యుక్తమా? ఏది వాస్తవమో మంత్రిగారు తెలియచేయాలి?

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:-** అధ్యక్షా, మొదటి దశ నిర్మాణానికి రూ. 10 కోట్లు అవసరం వుంది. ప్రతిపాదనలు వచ్చాయి; ప్రభుత్వపరంగా శాంక్షన్ చేసి నెక్స్టు సీజన్‌లో టోటల్‌గా ఫస్టు ఫేజ్‌ను కంప్లీట్ చేస్తాము. రెండవ దశను ప్రారంభించాలనే ఆలోచనతో నాబార్డు నిధులతో తీసుకుంటున్నాము. మొదటిదశను కూడా తప్పకుండా పూర్తి చేస్తాము.

**శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-** అధ్యక్షా, వంశధార రెండవ దశ కింద ముంపుకు గురి అయ్యే ప్రాంతాన్ని తగ్గించడానికి వీలుగా ఒర్జినల్ ప్లాన్‌ను మార్పు చేయడం జరిగింది. డిజైనులో ఎందుకు మార్పువచ్చింది? ఒర్జినల్ డిజైన్ మార్పుచేయడంవల్ల 700 హెక్టార్లు తగ్గుతున్నది. ఒర్జినల్ డిజైనను రిడిజైన్ చేసిన తరువాత ఎస్టిమేట్ ఎంత అవుతున్నది? ఎన్ని రోజుల్లో పని మొదలు పెడతారు? ఎప్పుడు కంప్లీట్ చేస్తారు?

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:-** అధ్యక్షా, మొదటి దశ నెరెడు బారేజి నిర్మాణం చేసి 106 ఎకరాల ముంపుతో కంప్లీటు వర్కు చేసి, హీరమండలం రిజర్వాయరు ఏర్పాటు చేసుకుని 19 టిఎంసిలతో లక్షా 26 వేల దాకా సేద్యం చేసుకోవచ్చు. మొదటి ప్రపోజల్‌తో ఒరిస్సా ప్రభుత్వంతో ఆలస్యం అవుతుందనే ఉద్దేశ్యంతో గొట్టా బారేజి నుంచి తిరిగి లిఫ్టుద్వారా సెకండు ప్రపోజల్‌కు అధికారులు తయారు చేసిన మాట వాస్తవము. దానికి, దీనికి

సంబంధించినటువంటి హీరమండలం రిజర్వాయరు లిఫ్టు కెనాల్ ప్రభుత్వపరంగా పర్యవేక్షిస్తాము. కేంద్రప్రభుత్వం ఆమోదం కోసం సిడబ్లుసికి పంపించాము. అటు ఒరిస్సాతో నెగోషియేషన్స్ చేసి వివాదాన్ని పరిష్కారం చేయడం జరిగింగని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. యీ రెండు ప్రపోజల్స్‌లో ఏది ఒప్పుకున్నా కూడా ప్రభుత్వం ఇమ్మిడియేట్‌గా టేకప్ చేయడానికి సిద్ధంగా వుంది. లిఫ్టు అయితే ప్రతి సంవత్సరం ఎక్స్‌పెండిచరు అవుతుందనే ఉద్దేశ్యంలో సెకండు స్టేజి గ్రావిటేషన్‌ద్వారా జరుగుతుందని, నెరెడు బారెజిద్వారా చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. డబ్బులకు కూడా పరిష్కారమార్గాన్ని కనుక్కొంటున్నది. తప్పకుండా పనులు చేపడతాము.

## ఒకే పద్ధతిలో భూమి సర్వే

13—

*4271- సర్వశ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి), చిక్కాల రామచంద్రరావు (తాళ్ళరేవు), ఆర్. చంద్రశేఖరరెడ్డి (పెనపర్తి), ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం), సిహెచ్. రామచంద్రారెడ్డి (వాయల్పాడు), సి. కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్), శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల), సర్వశ్రీ జె. వెంకయ్య (అల్లూరు), కె. రాములు (ఇంబ్రహీంపట్నం):- రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఒకే పద్ధతిని అవలంభించి రాష్ట్రంలోని ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో భూమి సర్వేను తిరిగి నిర్వహించాలని ప్రభుత్వం యోచించుచున్నదా;

(ఆ) పూర్తిగా దెబ్బతిని, శిధిలమైపోయిన సర్వే రికార్డులను తిరిగి తయారు చేయాలను ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వమునకు కలదా?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్):- (అ) అవునండీ.

(ఆ) లేదండీ.

శ్రీ చిక్కాల రామచంద్రరావు:- మంత్రిగారి సమాధానంలో యీ లాండు సర్వే చేయడానికి ఆంధ్ర, తెలంగాణా ప్రాంతంలో ఒక విధమైన పద్ధతిని గ్రామాల్లో చేస్తామని చెప్పారు. వాటి వివరాలు తెలియచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. అది కాకుండా లాండు సర్వే ఎప్పుడో జరిగింది. సర్వే రికార్డ్సు అస్తవ్యస్తంగా పోయాయి. సర్వే రికార్డ్సు లేకుండావున్నాయి. దానివల్ల అనేక భూ వివాదాలు వస్తున్నాయి. అందుకని, మీరు కొత్తగా సర్వే చేసే ప్రతిపాదన వుందా? గతములో కూడా ఎన్నోసార్లు యీ సమస్య గురించి చర్చించుకున్నాం.

కేంద్రప్రభుత్వం కూడా 100 పర్సెంటు సహాయం చేయడానికి సిద్ధంగా వుంది. పైలెట్ ప్రాజెక్టు తయారు చేసిన మాట వాస్తవమా? వాటి వివరాలు తెలియచేయాలని మంత్రిగారిని కోరుచున్నాను.

*9.40 ఉ.* శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, మన రాష్ట్రంలో ఏదులాపూర్ విలేజ్ ఖమ్మం జిల్లాలో రాష్ట్రప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ ఒకటి తీసుకున్నది. రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్స్ సహాయంతో, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ సహాయంతో ఫొటో గ్రామెటిక్ టెక్నిక్ ఉపయోగించి 1:10 స్కేల్‌లో మనం ఎక్స్‌పెరిమెంట్ చేశాము. వాటి రిజల్ట్స్ కూడా వచ్చాయి. రూ. 40 నుంచి రూ. 80 వరకూ ఒక ఎకరానికి కాస్ట్ పడుతుంది. వేరియేషన్స్ కూడా చాలా వస్తాయి. సుమారు 35 శాతం వస్తాయి. ఈ మెథడ్ ఎడాప్ట్ చెయ్యడంవల్ల చాలా కాస్ట్‌లీ అవుతుందనే ఉద్దేశంతో ఎడాప్ట్ చెయ్యరాదనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా ఒరిస్సాలో అంథోల్ రెవెన్యూ డివిజన్‌లో ఒక ఎక్స్‌పెరిమెంట్ చేస్తున్నారు. గత నెలలో మా డైరెక్టర్‌ని, అసిస్టెంట్ డైరెక్టర్‌ని, జాయింట్ డైరెక్టర్‌ని ఒరిస్సా పంపాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు ఏ విధంగా జరుగుతోంది అనేది తెలుసుకోడానికి పంపాము. వారు రూ. 60 లక్షలు ఖర్చు చేశారు. ఇదే మెథడ్ వారు కూడా ఉపయోగిస్తున్నారు కనుక, ఇదే పరిస్థితి వారికి ఉంది కనుక అది కూడా పెద్దగా ఉపయోగపడదు అనే అభిప్రాయంతో ప్రభుత్వం ఉంది.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం ఇదివరకు సర్వే చేసిన పైలట్ ప్రాజెక్టుకి కేంద్రం నుంచి అసిస్టెన్స్ వచ్చిందా? ఇప్పుడు తెలంగాణా, ఆంధ్రా ఏరియాలలో రీసర్వే అంటున్నారు. ఎప్పటికి పూర్తి అవుతుంది? ఎప్పటిలోగా ప్రారంభిస్తారు? ఒక సర్వే నెంబరులో 10, 20 మంది డివైడ్ చేసుకుంటే 'బై నెంబర్స్' ఇచ్చే బదులు ఫ్రెష్ నెంబర్స్ ఇచ్చే ఆలోచన ఉందా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- రెండు ఎక్స్‌పెరిమెంట్స్ చేసిన తరువాత, రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఒకటి ఉంది. గ్లోబల్ పొజిషన్ ఇన్ సిస్టమ్ అనే క్రొత్త మెథడ్‌తో తయారుచేస్తే రికార్డ్స్‌ను కంప్యూటర్ సహాయంతో చేసుకోడానికి ఎకరానికి రూ. 24 ఖర్చు అవుతుందని ఒక ప్రాజెక్టును సమర్పించాము. ఈ మెథడ్‌ను మూడు రీజియన్స్‌లో వెంటనే అమలు చెయ్యడానికి ఎక్కువ సమయం పట్టదు. మూడు నుంచి నాలుగు నెలలలో చేసుకునే అవకాశం ఉంది కనుక ఇది చేసి, ఎక్యురేట్‌గా ఏ విధంగా వస్తుందో చూసిన తరువాత చెయ్యాలి. గౌరవ సభ్యులందరకూ తెలిసిందే. మొత్తం రాష్ట్రంలో సర్వే అంటే చాలా సమస్యలు ఉత్పన్నం అవుతాయి. ముందు పర్‌ఫెక్ట్‌గా ఒక పైలట్

ప్రాజెక్ట్ చేసి, వచ్చే సమస్యలను దృష్టిలో పెట్టుకుని స్టేట్ వైడ్ గా తీసుకుంటే బాగుంటుందనేది ప్రభుత్వ ఉద్దేశం.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి:- ఫ్రెష్ నెంబర్స్ ఎప్పటి నుంచి ఇస్తారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- ముందు సర్వే అయిన తరువాత ఆ సమస్య వస్తుంది.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు:- మొదటి ప్రశ్నకు అవును అని అన్నారు. 1969-70లో గిరిజన ప్రాంతాలలో మురాలు రద్దుచేసి, అక్కడ సర్వే చేశారు. అవి కూడా సర్వే చేస్తారా? తూర్పు గోదావరి జిల్లాలో ట్రయిబల్ ఏరియాలలో మురాలు రద్దు చేశారు. గతంలో సర్వేచేసి పట్టేదార్ పాస్‌బుక్స్ ఇవ్వమన్నారు. ఇప్పటికే జాప్యం అవుతోంది. మళ్ళీ సర్వే అంటే తీవ్రమైన జాప్యం జరుగుతుంది. అట్లా జరగకుండా ఏ రకంగా చర్యలు తీసుకుంటారు?

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ-పడమర):- సర్వేకి సంబంధించినంతవరకూ గతంలో రాష్ట్రప్రభుత్వం ద్వారా కూడా అధునాతనమైన పద్ధతిలో సర్వే చేస్తారనేది చెప్పడం జరిగింది. ఆ రకంగా చర్యలు తీసుకుంటున్నారా? రెండవ ప్రశ్నకు సమాధానం చూస్తే చాలా ఆశ్చర్యంగా ఉంది. పూర్తిగా పాడయిపోయిన సర్వే రికార్డ్స్‌ను తిరిగి తయారు చేసే అవకాశం ఉందా అంటే లేదు అన్నారు. మన ప్రభుత్వం స్పీడ్ యాటిట్యూట్ తో వెడుతున్న ప్రభుత్వం. గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక చర్యలు చేపడుతున్న తరుణంలో ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా ఈ సమాధానం ఉందని నేను అనుకుంటున్నాను. పాడైపోయిన రికార్డ్స్‌ని కంప్యూటర్ ద్వారా, అనేక రకాల పద్ధతుల ద్వారా భద్రపరచే చర్యలు తీసుకుంటారా?

శ్రీ జక్కా వెంకయ్య:- అధ్యక్షా, మన రాష్ట్రంలో స్వాతంత్ర్యం రాకముందు 1936లో కొంతవరకూ సర్వే జరిగింది. రెండవ ప్రపంచ యుద్ధం వచ్చిన కారణంగా ఆగిపోయింది. 1908-12 మధ్యనే జరిగిన సర్వే మాత్రమే ఉంది. 40 సంవత్సరాలకు ఒకసారి సర్వే చెయ్యాలనే ప్రిన్సిపుల్ ని ప్రభుత్వం వదులుకుందా? సర్వేని ఎప్పుడు మొదలు పెడతారు? ల్యాండ్ రికార్డ్స్ మొత్తం అస్తవ్యస్తం అయినాయి? ఏ భూమి ఏ సర్వే నెంబరులో ఉంది, ఎవరి క్రింద ఉంది అనే విషయం ప్రభుత్వం గుర్తించలేని పరిస్థితిలో ఉందనే దానికి రెవెన్యూ మంత్రిగారు ఏం సమాధానం చెబుతారు? ఏరియల్ సర్వే ద్వారా సర్వే నెంబర్లు ఏ రకంగా వస్తాయి? అది చాలదు అని భావిస్తున్నాము. ఎప్పుడు మొదలు పెడతారు? రికార్డ్స్‌ని ఎప్పుడు తయారుచేస్తారు? స్పష్టంగా చెప్పాలి.

శ్రీమతి ఎస్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా,

(ఇంటరప్షన్)

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- నేను సిగ్నిటరీని అధ్యక్షా, నాకు అవకాశం ముందు ఇవ్వాలి.

శ్రీమతి ఎస్. లక్ష్మీపార్వతి:- రూలింగ్ పార్టీకి కావాలేదు. ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వండి. వినే స్థాయిలో వారున్నారు. చెప్పే స్థాయిలో మేము ఉన్నాము. చెప్పడానికి ప్రాధాన్యతనివ్వండి.

(ఇంటరప్షన్)

ఆంధ్రా, తెలంగాణాలలో భూముల సర్వే ఎంత త్వరగా ప్రభుత్వం చేపట్టి ఆ కార్యక్రమాన్ని చేస్తే అంత బాగుంటుంది. రికార్డ్సు శిథిలం అవుతున్నాయి. ఈ సర్వే జరగనందువల్ల ప్రభుత్వ భూములు, దేవాదాయ భూములు, వక్ఫ్ బోర్డ్‌కి సంబంధించిన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. దనివల్ల చాలా ఇబ్బందులు ఎదురుకొంటున్నారు. సర్వే ఎప్పుడు మొదలు పెడతారు? శీఘ్రంగా సర్వే కావాలి. దేవాలయ, వక్ఫ్ భూముల సర్వేకి ప్రభుత్వం ముందుకి వస్తుందా? ఇటీవల ఒక ప్రత్యేకమైన కమీషన్ వేశారు. మూడు నెలల తరువాత దానిని రద్దు చేశారు. ఎందుకు ఆ విధంగా జరిగింది? దానిమీద వివరణ ఇవ్వాలి. పి.వి.ఆర్.కె. ప్రసాద్‌గారిని వేశారు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, సర్వే నిర్వహించాలనే ప్రపోజల్ ఉందని మంత్రిగారు సమాధానంలో చెప్పారు. ఎప్పటిలోగా ప్రారంభిస్తారు? ఆ విషయం వారు చెప్పలేదు. సాధ్యమయినంత త్వరలో చేయాల్సిన అవసరం ఉంది. రెండవ ప్రశ్నకు జవాబులో లేదు అని చెప్పారు. ప్రపోజల్ లేదని అన్నారు కానీ పూర్తిగా పాడయిపోయిన రికార్డ్సు విషయంలో లేదు అని వారు డినై చెయ్యడం లేదు. క్షీణించిన, పాడయిన రికార్డ్సుని తిరిగి రిజిస్టర్ చేసే అవసరం ప్రభుత్వానికి ఉంది. అది కూడా చెయ్యాలంటే వెంటనే సర్వే నిర్వహించవలసిన అవసరం ఉంది కనుక సాధ్యమైనంత త్వరలో నిర్వహించవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉంది కనుక ఎప్పటిలోగా ప్రారంభిస్తారు?

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:- అధ్యక్షా,.....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- మా పేర్లు లేవు. సి.పి.ఐ.కి ఒక క్వశ్చన్ వస్తుంది కదా?

మిస్టర్ స్పీకర్:- మీ పేర్లు లేవు. కోఆపరేట్ చెయ్యండి.

శ్రీ సి. నాగేశ్వరరావు:- వగా భావం అర్థం చేసుకుంటారని అభిప్రాయం.

9.50 ఉ. శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:- తెలంగాణా ప్రాంతంలో అత్యధిక గ్రామాలు జాగీర్, ఫాయిగా, ఖాల్సాన్ గ్రామాలున్నాయి. 100 సంవత్సరాలు అయినప్పటికీ అందులో ఇంతవరకూ సర్వే జరగలేదు. అందుకే ఆ భూములలో విపరీతమైన మార్పులు వచ్చాయి. కాబట్టి వెంటనే జాగీర్, ఫాయిగా, ఖాల్సాన్ గ్రామాలలో ఫ్రెష్ సర్వే చేయించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? లేదా? స్పష్టమైన సమాధానం చెప్పండి.

శ్రీ ఎం. శశిధర్ రెడ్డి:- అధ్యక్షా, గతంలో ఒకసారి ఒక సందర్భంలో మంత్రి గారు రిమోట్ సెన్సింగ్ ఉపయోగిస్తారా సర్వేకు అన్న ప్రశ్నకు వారు సమాధానం ఇస్తూ ఒరిస్సాలో ఈ ఎక్స్పెరిమెంట్ జరుగుతోంది. అది స్టడీ చేసిన తరువాత మన రాష్ట్రంలో చేపడతామన్నారు. అయితే ఈ రోజు మంత్రిగారు చెప్పిన విషయం ఒరిస్సాలో జరుగుతుండగానే మన రాష్ట్రంలో కూడా ఇది జరిపించాము ఇది కాస్ట్లీగా ఉండి ఎకరానికి రూ. 60 లు ఖర్చు అవుతుందని చెప్పడం జరిగింది. What was the necessity to conduct the survey in our State without getting feed back from Orissa, when something else was metnioned in the past? ఇది కాకుండా అప్పుడే ఈ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం తీసుకుని అంటే ఇంకా త్వరగా ఈ పని పూర్తిచేసే అవకాశం ఉండేది. Why was this simultaneously done without getting feed back from Orissa State? అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, ఇంచుమించు గౌరవ సభ్యులు అందరూ కూడా సిమిలర్‌గా ఉండే ప్రశ్నలే వేశారు. రాష్ట్రప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు క్రింద ఒకసారి ఎక్స్పెరిమెంట్ చేశాము. ఎదులాపురం, ఖమ్మం జిల్లాలో పైలట్ ప్రాజెక్టు, గౌరవ సభ్యులు చెప్పినట్లు ఇది జరుగుతోందని గతంలో చెప్పాను. కంప్లీట్‌గా రిపోర్టు తెప్పించుకోవడం జరిగింది. ఈ ఎక్స్పెరిమెంట్‌లో తేలింది ఏమంటే డబ్బు చాలా ఖర్చు అవుతోంది. రూ. 60 నుంచి 80 వరకు అవుతోంది. అది కూడా ఎక్యురేట్‌గాలేదు. ఎక్యురేట్‌గా రావడం లేదు. మళ్ళీ మాన్యుయల్‌గా చేయవలసిన అవసరం ఏర్పడుతోంది. ఇది టైం కన్స్యూమింగ్. ఇది కాస్ట్లీ ఎఫైర్. ఇది లేటెస్ట్ టెక్నాలజీతో వచ్చిందనే ఉద్దేశ్యంతో సీటీవి సర్వే చేయించడం జరిగింది. మీన్‌వైల్ ఒరిస్సా ప్రస్తావన తెచ్చారు. గవర్నమెంటాఫ్ ఇండియా గత సంవత్సరం స్టార్ట్ చేసింది. ఇంచుమించు ఇదే టెక్నాలజీతో స్టార్ట్ చేశారు. వారు 261 గ్రామాలకు ఇచ్చారు. మనం మాత్రం 3, 4 విలేజెస్ తీసుకున్నాము. ఆ 261 గ్రామాల్లో ఇంతవరకూ 61 గ్రామాల్లో మాత్రమే చేయగలిగారు. మ్యాప్స్ కూడా ఇంకా

పర్ఫెక్ట్‌గా తయారుచేయలేదని తెలియజేయడం జరిగింది. మెథడ్ పూర్తి సేమ్ మెథడ్‌లో అదే పద్ధతిలో వారు కూడా చేస్తున్నారన్న విషయాన్ని మన వాళ్ళు కనుక్కున్నారు. పర్సనల్‌గా డైరెక్టర్‌గారిని పంపించాము. ఇది చాలా డిలే జరిగే కార్యక్రమం. డైరెక్టర్‌గారు, జాయింట్ డైరెక్టర్‌గారు గత నెలలో ఒరిస్సా కూడా వెళ్ళివచ్చారు.

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి:- మళ్ళీ వేరే సబ్జెక్టుకి వెళ్ళేముందు ఒక చిన్న ప్రశ్న. గతంలో మంత్రిగారు ఒరిస్సాలో జరిపించినట్లు జరిపిస్తామన్నారు.

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ గారిని కంప్లీట్ చేయనివ్వండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్ గార్లు ఒరిస్సా వెళ్ళి ఆల్‌రెడీ కంప్లీట్ చేసిన 60 విలేజ్‌లయొక్క పరిస్థితి మొత్తం తెలుసుకున్నారు. మనకు పడ్డకాస్ట్ కంటే ఎక్కువ కాస్ట్ వారికి అవుతోంది. ఇది కూడా సేమ్ మెథడ్‌లో ఉంది. కాస్ట్‌లీ ఎఫైర్. చాలా రోజులు పడుతోంది. అక్యూరసీ కూడా లేదు. పర్ఫెక్ట్‌గా లేదనే ఉద్దేశ్యంతో ఈ మెథడ్ మనకు పనికి రాదనే కన్‌క్లూజన్‌కి రావడం జరిగింది. కనుకనే మళ్ళీ ఇప్పుడు ఆల్టర్నేటివ్ మెథడ్స్ అన్ని ఆలోచన చేసిన తరువాతనే ఈ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం అన్నది మన కంప్యూటర్ సిస్టంలోపల దీనిని చక్కగా చేసుకోవచ్చు. టైం కూడా దీనికి ఎక్కువ పట్టదు. మనకు కాస్ట్ కూడా రూ. 24 లు అవుతుంది. ప్రైవేట్ ఏజెన్సీ కూడా సైమల్టేనియస్‌గా మనం కొన్ని గైడ్‌లైన్స్ చేసి ఇది చేసుకోవడానికి అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ అవకాశం పరిశీలన చేస్తున్నది. మూడు మండలాలలో దీనిని తీసుకుని 3, 4 నెలల్లో కంప్లీట్ చేస్తాము. మీకు తెలియనిది కాదు. ఇంతకు ముందు విఠల్‌రెడ్డిగారు చెప్పారు. తెలంగాణాలో జాగీర్ విలేజెస్ ఇలాంటివి ఎప్పుడో 1917, 1918, 1898లో ఇలా 60, 70 సంవత్సరాల క్రితం చేసిన సర్వేలు తప్ప ఆ తరువాత ఎప్పుడూ సర్వే జరిగలేదు. కనుక ఈనాడు కొన్ని విలేజెస్‌లో 60, 70 శాతం వేరియేషన్ వచ్చేట్లు ఉందని అధికారులు చెబుతున్నారు. గ్రౌండ్ పొజిషన్‌కు, సర్వేకు వేరియేషన్స్ వస్తాయి. భూమికి సంబంధించి, సర్వేకు సంబంధించి చాలా సమస్యలున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడి మీ ముందు పెట్టమన్నారు. మీతో మాట్లాడిన తరువాతనే గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం ఎక్స్‌పెరిమెంట్ మీకు ఎక్స్‌ప్లెయిన్ చేస్తాము. చేసిన తరువాతనే దానిని మనం టేకప్ చేయవచ్చు.

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు.....

మిస్టర్ స్పీకర్:- మీతో మాట్లాడతామన్నారు. మాట్లాడిన తరువాతనే

ఫైనలైజ్ చేస్తామన్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మినిష్టర్‌గారు మాట్లాడిన తరువాత అవకాశం ఇస్తానన్నారు సర్. చిన్న క్లారిఫికేషన్ అడగనివ్వండి.

Mr Speaker:- For everything you cannot demand.. We have got lot of agenda, please.. He told that we would discuss with you all... Please co-operate with the Chair.

## పెద్దతరహా నీటిపారుదల ప్రాజెక్టులకోసం కార్పొరేషన్ ఏర్పాటు

14—

*4718-(ఇ)- సర్వశ్రీ యం.ఎ. గఫూర్ (కర్నూల్), బి. వెంకటేశ్వర రావు, పి. రామయ్య (విదుమోలు), జె. వెంకయ్య, ఎస్. రాఘవరెడ్డి (వ్రకెపల్), ఎన్. వెంకట పేరయ్య (పాలేరు), ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ), ఎన్. రామమోహనరావు (మంగళగిరి), డి. రాజగోపాల్ (ఆచంట), సి.హెచ్. రాజిరెడ్డి (జనగామ), పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్):- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో కొనసాగుతున్న పెద్దతరహా నీటిపారుదల ప్రాజెక్టుల పనులను పూర్తి చేయుటకు ప్రభుత్వం ఏదైనా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినదా; అయినచో, వివరములెవ్వి;

(ఆ) ఆ సంస్థ పనితీరుతోను, వనరుల సమీకరణతోను ప్రమేయమున్న ఏజెన్సీలేవి;

(ఇ) ప్రాజెక్టుల నిర్వహణ పనులను కూడా ఆ సంస్థకు అప్పగిస్తారా?

ముఖ్యమంత్రి తరఫున భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- (అ) అవునండీ. ఒక ప్రత్యేక చట్టంద్వారా ప్రభుత్వం, ఆంధ్ర ప్రదేశ్ నీటివనరుల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసింది.

(ఆ) వివిధ ఏజెన్సీలను ఈ క్రింద పేర్కొనడమయింది:-

(i) ఈ సంస్థ జారీచేస్తున్న బాండ్లకు రేటింగుకోసం "క్రిసిల్"ను ఉపయోగించుకోవడమయింది.

(ii) భారతీయ స్టేట్‌బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదులను సంస్థ బ్యాంకర్లుగా ఉపయోగించుకుంటున్నది.

(iii) బాండ్ల ప్రయివేటు ప్లేస్‌మెంటు కోసం వనరుల సమీకరణలో ఈ క్రింది నాలుగు లీడ్ మేనేజర్లు ప్రస్తుతం ప్రమేయం కలిగి ఉన్నాయి.

(ఎ)ఎస్.బి.ఐ. క్యాపిటల్ మార్కెట్లు, లిమిటెడ్, హైదరాబాదు.

(బి)కార్వికన్సల్టెంట్సు లిమిటెడు, హైదరాబాదు.

(సి)కోటక్ మహేంద్రా క్యాపిటల్ కంపెనీ, మద్రాసు.

(డి)డి.ఎస్.పి. మెర్రిల్ లించ్ లిమిటెడ్, ముంబయి.

ఈ ఇస్యూకు రిజిస్ట్రార్లుగా కార్వె కన్సల్టెంట్సును ఉపయోగించడం జరుగుతున్నది.

(ఇ) 1997, ఆంధ్రప్రదేశ్ జలవనరుల అభివృద్ధి సంస్థ చట్టం, సంస్థపనులను నిర్వహించాలని నిబంధిస్తున్నది. ఈ సంస్థ పనులను నిర్వహించాలనే విషయాన్ని ప్రభుత్వం ఇంకా నిర్ణయించవలసి ఉంది.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో భారీ నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి చేయడంకోసం ఒక సంస్థను ఏర్పాటు చేయడంకోసం బాండ్స్ కలక్టు చేస్తామని ఒక విధాన ప్రకటన చేసింది. చట్టం చేశామని చెబుతున్నారు కాని ఆ సంస్థ యొక్క పనులను ఇంకా నిర్ణయించలేదని చెబుతున్నారు. దీనిని బట్టి ఎంత సిన్సియర్‌గా ఎఫర్ట్స్ చేస్తున్నారో అర్థం అవుతోంది. 2 వేల సంవత్సరం రాబోతోంది. ఒకవైపు కర్నాటక రాష్ట్రం నెలకు రూ. 200 కోట్లు కృష్ణా భాగ్య జల నిగమంద్వారా వసూలు చేస్తున్నారని ఈరోజు పత్రికలలో చూశాము. ఇప్పటికే రూ. 1200 కోట్లు వసూలు చేశారు. మన ప్రభుత్వం డబ్బు వసూలు చేయకపోగా సంస్థ యొక్క పనులు ఏమిటో నిర్ణయించలేదు. ఎప్పటిలోగా నిర్ణయం చేస్తారు? ఇక్కడ బాండ్స్ రేటింగ్‌కోసం క్రిసిల్‌ను ఉపయోగించడం జరిగిందన్నారు. తరువాత రిజిస్ట్రార్‌గా కార్వీ కన్సల్టెంట్స్‌ను పెట్టామన్నారు. గవర్నమెంట్ ఆర్గనైజేషనా, ప్రైవేట్ ఏజెన్సీనా, వీటికి గవర్నమెంట్‌కి మధ్య ఉండే ఒప్పందం ఏమిటి? 1997 లో ఎంత టార్గెట్ పెట్టుకున్నారు? ఇప్పటికేమయినా కలక్టు చేశారా? 2000 సంవత్సరంలోగా ఎంత టార్గెట్ పెట్టుకున్నారు? భారీ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఎంత డబ్బు ఖర్చవుతుంది? ఈ బాండ్స్‌ద్వారా కలక్టు చేయవలసింది ఎంత? మిగతా డబ్బు ఏ రకంగా పూర్తి చేస్తారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- పోయిన శాసనసభలో చట్టం చేసుకోవడం జరిగింది. దానికి సంబంధించి అన్ని కార్యక్రమాలు రూపొందించుకుని నిన్న 21వ తేదీన బాండ్స్ రిలీజ్ చేయడం జరిగింది. ప్రైవేట్ రీప్లేస్‌మెంట్‌లో తరువాత దీని క్రింద తీసుకు రావలసిన ప్రాజెక్టులు అన్నిటిని గుర్తించాము. బాండ్స్ ఎక్కడైతే ఫ్లోట్ చేశామో డబ్బులు రాగానే అయా ప్రాజెక్టులలో

ఏవయితే వెనుకబడిన ప్రాంతాలు, ముఖ్యంగా అలక్ష్యం చేసిన ప్రాంతాలు కరువు ప్రాంతాలు దృష్టిలో పెట్టుకుని బాండ్స్ యొక్క డబ్బు వాడుకోవాలని ఆ చర్చలతో కూడా గౌరవ సభ్యులు చేసిన సూచనల మేరకు కరువు పీడిత ప్రాంతాలలో ఈ డబ్బు వాడుకోవాలని మొట్టమొదటి సారి రూ. 100 కోట్లు ఫ్లోట్ చేశాము. దానికి మంచి స్పందన ఉంది. తప్పకుండా రూ. 200 కోట్లపై చెలుకు వచ్చే అవకాశం మాకు నిన్నా, మొన్నా రెండు రోజులలో కనిపిస్తున్నది. ఈ యొక్క భారీ ప్రాజెక్టులు పూర్తి చేయడంకోసం బాండ్స్ రూపంలో రూ. 1000 కోట్లు తీసుకుంటామని ఆ రోజు శాసనసభలో చెప్పాము. 2 వేల సంవత్సరానికి రూ. 2 వేల కోట్లు భారీ ప్రాజెక్టుల నిధులు వెచ్చించేదానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను.

*10.00 ఉ.* శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవనీయ సభ్యుడు గఫూర్‌గారు చెప్పినట్లు ఇంతవరకు ఇంకా ఆలోచిస్తున్నాం అనే వ్రాశారు. ఎన్నిసార్లు ఆలోచిస్తారు? ఈవాళ హిందూలో వచ్చిన వార్త చదివినట్లయితే కర్నాటక ప్రభుత్వం అప్పర్ కృష్ణా విషయంలో 1999వ సంవత్సరం మాన్‌సూన్ వచ్చేనాటికే పూర్తి చేయాలని ఆలోచిస్తున్నదనే విషయం చెప్పారు. అదేవిధంగా 520 మీటర్స్ ఎత్తున ఆల్‌మట్టి డ్యామ్ పెంచామని చెబుతున్నారు. ఒకవైపున వాళ్ళు డబ్బు సమీకరించుకోవడంకోసం కృష్ణా భాగ్య జల నిగమం అనే పేరుతో ఇప్పటికే రూ. 3000 కోట్లు సాధించారని, ఇంకా కొంత రెయిజ్‌చేసి సాధించాలనే సంకల్పంతో వున్నారని గత శాసనసభలోనే మన మంత్రివర్గంవైపు నుంచి చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇటు భారీ నీటి పారుదల శాఖామంత్రిగారు కూడా చెప్పారు. కానీ మనం ఎక్కడ వున్నాము? కేవలం మాటల వరకే పరిమితం అవుతున్నాము తప్ప ఆచరణలో లేదనేది చాలా స్పష్టంగా కనబడుతున్నది. ఏ ప్రభుత్వం అయినా కానీయ్యండి, చేతకాని తనంతోటి పూర్తి చేసుకోలేకపోయాము. దీనికి ఒక స్పష్టమైన హామీ కావాలి. పైన చాలా దుర్మార్గంగా జరుగుతున్న విషయాలు ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే ఇప్పటికయినా దానికి కొంత ప్లాన్ చేసి గ్రాండ్ చేసే ఆలోచన వుందా; లేదా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, ప్రశ్నలు భారీ ప్రాజెక్టుల నిర్వహణ కూడా ఈ సంస్థ చేస్తుందా అని గౌరవ సభ్యులు అడిగారు. నిర్వహణ అంటే మెయిన్‌టినెన్స్ చేయాలా, వద్దా అనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదు. భారీ ప్రాజెక్టులు పూర్తి చేసే విషయంలో ఏ అనుమానం లేదు; ఏ ఆందోళన లేదు. గత సంవత్సరం కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు వచ్చే ముందు కూడా ఈ బాండ్లకోసం ఐ.డి.సి. ద్వారా ప్రయత్నం చేశాము. కేవలం మనం

అనుకున్న టార్గెట్ కంటే చాలా తక్కువ వచ్చింది. పూర్ ఫర్ఫార్మెన్స్ వున్నది. ఇప్పుడు నిన్న 21వ తేదీనాడు రిలీజ్ చేసిన దానిలో ఒక్క రోజులోనే రూ. 10 కోట్లు వచ్చింది. ఇంకా అనేక కంపెనీలు, అనేక బ్యాంకులు సంప్రదిస్తున్నాయి. మనం అనుకొన్న రూ. 100 కోట్లు, రూ. 200 కోట్లు కూడా దాటిపోయే పరిస్థితి వున్నది. అయితే వర్షాకాలం కాబట్టి, వర్కింగ్ సీజన్ కాదు కాబట్టి ఈ లోపల ఆ ప్రాజెక్టును గుర్తించడం, టెండర్స్‌ను పిలవడం, టోటల్ ఎస్టిమేషన్ చేయడం నవంబర్, డిసెంబర్ వర్కింగ్ సీజన్‌కంతా ప్రాజెక్టులు అన్నీ రడీగా పెట్టుకొని ఎన్ని డబ్బులు వస్తే అన్ని డబ్బులు ఆ ప్రాజెక్టులమీద ఖర్చు పెట్టాలనే ఉద్దేశ్యంతోటి మొట్టమొదటిసారిగా రూ. 100 కోట్లు అని చెప్పాము. అది రూ. 200 కోట్ల వరకు కూడా తీసుకొంటామని చెప్పి బాండ్లు అంగీకరించడం కూడా జరిగింది. రూ. 200 కోట్లు పైచిలుకు మొదటి ఇష్యూలోనే వచ్చే అవకాశం వున్నది. దీని పరిస్థితి బాగుంది వెంటనే కార్యక్రమాలు సక్రమంగా సాగుతూ వుంటే ఇంకొక రూ. 500 కోట్లకు కూడా ఈ ప్రభుత్వం వెనుకకు అడుగువేసే ప్రసక్తే లేదు.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, మంచి ఎఫర్టే. మన రాష్ట్రంలో కానీ, బయటకానీ ఈ వనరులను సేకరించి డబ్బు చేజిక్కించుకొనే దానికి మంచి ప్రచారం కూడా అవసరం అనేది కనబడుతున్నది. సరైన ప్రచారం బాగా విస్తృతంగా చేసి మనం ఎక్స్‌ట్రాక్ట్ రిలీజ్ చేయవలసిన అవసరం వున్నది. లేకపోయినట్లయితే లాస్ట్‌లో మనకు రూ. 65 కోట్లు వచ్చింది. అంతకు ముందు కర్నాటక వాళ్ళు రూ. 400 కోట్లు, అదే సమయంలో చేశారు. అందువలన మన రాష్ట్రంలో వుండే ప్రాజెక్టులకు మనం పెట్టుబడి పెట్టుకోవాలనే స్పందన కలిగేటట్లు చర్యలు కూడా తీసుకోవలసి వున్నది. అలాంటి చర్యలు తీసుకొంటారా, లేదా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, ప్రచారము చేసుకొనే బాధ్యత, బాండ్లు సేకరించవలసిన బాధ్యత ప్రయివేట్ కంపెనీలకు ఇచ్చాము. దానిలో కూడా తక్కువ రేట్లు కోడ్‌చేసే కంపెనీలకే ఇచ్చాము. ఆ కార్యక్రమం అంతా కూడా జరిగిపోయింది. డబ్బులు ఎన్ని తీసుకోవాలనేదే ఇప్పుడు టార్గెట్ తప్ప, డబ్బులు వచ్చే దానికి అవకాశం చాలా మెండుగా వున్నది. ప్రభుత్వం మీద విశ్వాసం తోటి, వాళ్ళు అందరు ముందుకు వస్తున్నారు. ప్రక్క రాష్ట్రాల యొక్క కార్పొరేషన్స్ కూడా ఇందులో పెట్టడానికి ముందుకు వస్తున్నాయని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ప్రచారం చేయవలసిన అవసరం కూడా పెద్దగా లేదని రామయ్యగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, భారీ నీటిపారుదల ప్రాజెక్టుల సమస్య

మన రాష్ట్రాభివృద్ధికి చాలా మౌళికమైన సమస్యగా మనం అంతా గుర్తిస్తున్నాము. కార్పొరేషన్ తరువాత బాండ్ల ద్వారా డబ్బు సేకరించే విషయం మంత్రిగారు చెప్పారు. ఇప్పటికంటే ఎక్కువ సంపాదిస్తాము, అయిదు సంవత్సరాలలో చాలా పెద్ద ఎత్తున చేస్తాము అంటున్నారు. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి నా మనవి ఈ రాష్ట్రంలో కృష్ణా బేసిన్‌లో, గోదావరి బేసిన్‌లో, ఇతర నదుల బేసిన్స్‌లో మనం తలపెట్టిన భారీ ప్రాజెక్టులు వచ్చే 5 సంవత్సరాలలో కనీసం 9వ ప్రణాళికలో ప్రతి సంవత్సరం బాండ్ల ద్వారా, రుణాలద్వారా, మన బడ్జెట్‌ద్వారా ఎంతెంత డబ్బును సమకూర్చి వాటిని పూర్తి చేస్తామనేది ఒక శుభ్రమైన ప్రణాళిక తయారుచేసి ప్రజల ముందు పెట్టి, ప్రజలలో రోజు, రోజుకు ఏర్పడుతున్న అవిశ్వాసాన్ని తొలగించి వారిలో విశ్వాశాన్ని పురిగొల్పి, ఈ విధంగా క్రమబద్ధమైన ప్రణాళిక, ప్రచారాల గురించి తయారుచేసి ప్రజల ముందు పెడతారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పిన సూచనను పాటించి గత అనేక సంవత్సరాలుగా కొనసాగింపబడే ప్రాజెక్టులు పూర్తిగాకుండా వున్నాయో వాటిలో మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు అన్నీ కూడా నాబార్డ్‌లో టేకప్ చేసి ఈ మూడు సంవత్సరాల కాలంతానికి పూర్తి చేయాలని ఒక రూపకల్పన చేశాము. దానిపరంగా మధ్యతరహా ప్రాజెక్టులు, ఆన్‌గోయింగ్ మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ కూడా పూర్తి చేస్తున్నాము. ఇప్పటికి రూ. 500 కోట్లు నాబార్డ్ నుంచి తీసుకోవడం జరిగింది. ప్రపంచ బ్యాంక్ నుంచి రూ. 1800 కోట్లు తీసుకొన్నాము. రూ. 900 కోట్లు ఎస్.ఆర్.ఎస్.పి.కి, రూ. 900 కోట్లు ఎస్.ఆర్.బి.సి.కి, అవి కూడా వచ్చే జనవరి నెల నుంచీ పనులు ప్రారంభించడానికి అన్ని కార్యక్రమాలు రూపొందించాము. అదే విధంగా కె.సి.కెనాల్ మోడరనైజేషన్‌కోసం రూ. 550 కోట్లు ఒ.ఇ.సి.ఎఫ్. జపాన్ నుంచి తీసుకొన్నాము. ఆ పనులు కూడా రేపు జనవరి నెల నుంచీ ప్రారంభిస్తున్నాము. అదేవిధంగా రూ. 500 కోట్లు ఎ.ఎల్.బి.పి. కేంద్ర నిధుల నుంచి తీసుకొన్నాము. దానిని కూడా ఎస్.ఆర్.ఎస్.పి. 234 నుంచి 284కు పనులు పూర్తి చేయడానికి కార్యక్రమం తీసుకొన్నాము. ఈ ఒక్క సంవత్సరంలోనే సుమారు రూ. 3,500 కోట్లు ఇతర సంస్థల నుంచి తీసుకొన్నాము. అవి కూడా చాలవు. ఇంకా వేల కోట్ల రూపాయలు అవసరం వున్నది. దాని కోసం ఈ కార్పొరేషన్‌ను కూడా ప్రారంభించుకొన్నాము. మనం అందరం కూర్చొని ఇంకో రూ. 1000 కోట్లో, ఇంకో రూ. 2000 కోట్లో బాండ్లు ప్రాజెక్టుల అవసరాలను గుర్తించి, అవసరం అయితే ఇంకా ఎక్కువ తీసుకోడానికి అభ్యంతరంలేదు. ఈ పరిస్థితులలో కూడా ఆన్ గోయింగ్ భారీ,

మధ్య తరహా ప్రాజెక్టులను పూర్తి చేయడానికే ప్రభుత్వం స్థిర సంకల్పంతో వున్నదని మనవిచేస్తున్నాను.

**శ్రీ జక్కా వెంకయ్య:-** అధ్యక్షా, బాండ్ల ద్వారా రుణ సేకరణ చేసిన మొత్తం నుంచి వెలిగొండ రిజర్వాయర్‌కు ఈ సంవత్సరం ఏమయినా ఖర్చు పెడతారా? ఎంత ఖర్చు పెడతారు. ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్ వేశారు. అలాగే పెన్నా డెల్టా మోడరనైజేషన్‌కు ఎంత ఖర్చు పెడతారు?

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:-** ఫండ్స్ సేకరణ పూర్తి కాగానే ఏ, ఏ ప్రాజెక్టులు తీసుకొంటామనేది కూడా తెలియజేస్తాను.

**శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూర్):-** స్పీకర్ సర్, కృష్ణా నదీ జలాలను ఉపయోగించుకొనే విషయం గురించి రెండు వేల సంవత్సరాలలోపల మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు చాలా బర్నింగ్ ఇష్యూ. దురదృష్టం ఏమిటంటే మిగులు జలాలను ఉపయోగించుకొనే దానికి కర్నాటక ప్రభుత్వం నిగమం అనే పేరుతోటి రూ. 500 కోట్లు, లేదా రూ. 600 కోట్లు బాండ్లు రెయిజ్ చేస్తున్నారు. ఆల్‌మట్టి డ్యామ్, తుంగ డ్యామ్‌కట్టి హైట్‌కూడా పెంచి వేస్తున్నారు. అలాగే మహారాష్ట్ర ప్రభుత్వం ఈనాడు దాదాపు రూ. 1000 కోట్ల బాండ్లు రెయిజ్ చేసి సంవత్సరానికి వాళ్ళ బడ్జెట్‌లో రూ. 700 కోట్లు ఇరిగేషన్ క్రింద పెట్టి కృష్ణానది మీద ప్రాజెక్టులు కట్టాలనే ఆలోచన వున్నట్లు పేపర్లో చూశాము.
10.10 అందులో మన ప్రభుత్వానికి సంబంధించి, కృష్ణానదీ జలాలను ఉప
ఉ. యోగించుకునే విధానంలో ఏ పద్ధతులను అమలు చేస్తున్నామో ఆలోచించుకోవలసిన అవసరం వుంది. నేను మనవి చేసేది, పోయిన సంవత్సరం ఐ.డి.సి. క్రింద రూ. 100 కోట్ల రుణాలు కావాలంటే, బాండ్సు రెయిజ్ అయినవి రూ. 64 కోట్లు మాత్రమేనని గుర్తుంచుకోవాలని. నాగేశ్వరరావు గారు మంచి దృక్పథంతో రూ. 200 కోట్లు అంటున్నారు. క్రెడిబిలిటీ ఆఫ్ ది గవర్నమెంట్ లేకపోబట్టి రూ. 100 కోట్లు రెయిజ్ చేస్తే కేవలం రూ. 64 కోట్లు మాత్రమే తెచ్చుకోగలిగాము. రెండు మూడు రోజులకని కాకుండా సంవత్సరాలుగా చూడాలి. అందరితో చర్చించి, పబ్లిక్కుకు చెప్పి, ఎంత ఇంట్రెస్టు యిస్తున్నారో, ఏ పద్ధతిమీద చేయాలో, ఏ ఏజన్సీని ఫిక్సు చేశారో సమగ్రంగా నలుగురితో చర్చించి ఎందుకు యివ్వవలసిన అవసరం వచ్చిందో అన్నీ చెప్పి బాండ్సు రెయిజ్ చేస్తే స్పందన వస్తుందని మనవి చేస్తున్నాను. దీనికి మంత్రిగారు సరైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, గాదె వెంకటరెడ్డిగారు చెప్పింది వాస్తవం ఇటీవల ఐ.డి.సి. ద్వారా ప్రైవేట్ ప్లేస్‌మెంటుకి వెడితే రూ. 61 కోట్లు వచ్చింది. అందులో రూ. 30 కోట్లు మనయొక్క పబ్లిక్ సెక్టారు ఎంటర్‌ప్రైజెస్‌వి పెట్టాం. ఆ విధంగా మనం పెడితేనే బయటినుంచి రూ. 31 కోట్లు వచ్చింది. ఆ రోజు గవర్నమెంటు క్రెడిబిలిటీ అది. ప్రైవేటు ప్లేస్‌మెంట్సు అంటే బ్యాంకులు ఇన్‌వెస్టు చేస్తాయి. అదే మాదిరిగా ఐ.డి.బి.ఐ. లాంటి ఇన్‌స్టిట్యూషన్సు ఇన్‌వెస్టు చేస్తాయి. పి.ఎఫ్. లాంటివి చేస్తాయి. పబ్లిక్ ఇష్యూకి మనం పోలేదు. ఈరోజు రూ. 100 కోట్లకు ప్రైవేటు ప్లేస్‌మెంటుకి పోయాము. మొదటి రోజు రూ. 10 కోట్లు వచ్చాయి. మన ఎస్టిమేషను ప్రకారం రూ. 200 కోట్లు వస్తాయని అనుకుంటున్నాం. అది కూడా రూ. 100 కోట్లు రిటెయిన్ చెసుకునే ఫెసిలిటీ పెట్టుకున్నాము. వాస్తవాలు మనం మాట్లాడుకొకపోతే, ఊరికే ఊహాగానాలు చేసుకోలేము. ఇటీవల తీసుకున్న ఎకనామిక్ మెజర్సువల్ల క్రెడిబిలిటీ వచ్చింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం తిరిగ పే చేస్తుందనే నమ్మకంతో ఇన్‌వెస్టర్లు ముందుకు వస్తున్నారు. ఆనాడు మహారాష్ట్ర, కర్నాటక వారికి వచ్చి, మనకు రాకుండా పోడానికి మనం దివాళా తీశామని, అప్పులు ఎక్కువ అయినాయని ఎవరూ రాలేదు. ఈ రెండు సంవత్సరాలలో మనం తీసుకున్న నిర్ణయాల వల్ల క్రెడిబిలిటీ వచ్చింది. ఇప్పుడు పబ్లిక్ యిష్యూకి పోయాము. డబ్బులు వచ్చే అవకాశం వుంది. తప్పకుండా ఈ రోజు, నాగేశ్వరరావుగారు చెప్పినట్లు, వరల్డు బ్యాంకుగాని, నాబార్డు ద్వారా, ఆర్.ఐ.డి.ఎఫ్.గాని, యాక్సెలెరేటెడ్ డెవలప్‌మెంటు క్రింద సెంట్రల్ గవర్నమెంటు యిచ్చే డబ్బులుగాని విపరీతంగా వచ్చాయి యిరిగేషనుకి. ఇది నాలుగైదు నెలలు మాత్రమే. మళ్ళీ సెకండ్ యిష్యూకి పోయి డబ్బులు రెయిజ్ చేయడానికి అవకాశం వుంటుంది. ఈ విధంగా వేరియస్ రిసోర్సెస్ మొబిలైజ్ చేసుకుని కృష్ణా బ్యాక్‌వర్డ్ ఏరియాస్ ఎక్కడ ఉన్నాయో వాటన్నిటినీ చేయడానికి ఒక పథకం ఏర్పాటు చేసుకుంటున్నాము. ఇటీవల ట్రిబ్యునల్ ఫర్ డిసిప్లినరీ ప్రొసీడింగ్సులో యింజనీర్లకు ప్రమోషన్సు పెండింగు వుండబట్టి యివ్వలేకపోయాము. మొన్ననే క్లియర్ అయింది. ఈరోజు ఎస్.ఇ. పోస్టులు ఫిలప్ చేస్తున్నాం. అన్ని యిరిగేషను వర్క్సుకూడా పికప్ అవుతాయని ఆశిస్తున్నాము. ఈరోజు మనం ఆలోచిస్తే, 20 సంవత్సరాలనుంచి వెంగళరాయసాగరుగాని, ఆంధ్ర ప్రాజెక్టుగాని వున్నాయి. వెంగళరావుగారు ఫౌండేషను వేస్తే ఈ రోజు కంప్లీట్ చేయగలుగుతున్నాం. ఆదిలాబాదు బ్యాకవర్డు ఏరియాలో 20 సంవత్సరాలు పెండింగు వున్న ప్రాజెక్టులు పూర్తి చేయగలిగాము. నిజామాబాదులో అయితే 10 సంవత్సరాల పెండింగు వున్న ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నాం. ఆ విధంగా ప్రాజెక్టులను టేకప్ చేస్తున్నాం. నిర్దిష్టమైన ఫండ్సుతో పోతున్నాం. ఒక

టైంబౌండు ప్రోగ్రాం పెట్టుకున్నాం. నిధులు కూడా వున్నాయి. డెవలప్‌మెంటు చేసుకోవాల్సిన అవసరం వుంది. అన్నిటికీ ఖర్చుపెట్టి, ఎక్కడా పని జరగకుండా కాకుండా, తీసుకున్న ప్రాజెక్టులను ఒకటి లేక రెండు సంవత్సరాల టైము యిచ్చి, దానికి కావలసిన ఫండ్సు యిచ్చి పూర్తి చేయాలని ఆలోచించుతున్నాము. రిజల్టు త్వరలోనే చూస్తారని అంటున్నాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ చెబుతూవుంటారు 2020 సంవత్సరం అని. ఇరిగేషను మినిస్టరుగారు 2000 అని చెప్పడం జరిగింది. కర్ణాటకలో కృష్ణా భాగ్య జల నిగం పేరిట బాండ్సు ఫ్లోట్ చేస్తే వేల కోట్లు వచ్చాయి. మన రాష్ట్ర ప్రభుత్వం ఫ్లోట్ చేస్తే 2 సంవత్సరాలలో రూ. 10 కోట్లు మాత్రమే వచ్చాయి. దానికి కారణం ఏమిటి? రెండవది, 2000 వ సంవత్సరం నాటికి కృష్ణా జలాల మీద పునరాలోచన వుంటుంది కనుక 2000 వ సంవత్సరం నాటికి ఈ బాండ్సుద్వారా ఎన్ని కోట్ల రూపాయలు సమకూర్చదలుచుకున్నారు? మూడవది, 2 సంవత్సరాలు ప్రయత్నం చేస్తే రూ. 10 కోట్లు వచ్చాయి కనుక, యింకో 2 ఏళ్ళు చూస్తే యింకో రూ. 10 కోట్లు రావచ్చు. ఇంత సుదీర్ఘమైన చర్చలో ముఖ్యమంత్రిగారు చెప్పేక అసలు ఆంధ్రరాష్ట్రప్రభుత్వం ఎన్నికోట్ల రూపాయలు బాండ్సుద్వారా సమకూర్చుకోబోతోందో స్పష్టంకాలేదు. నేను మనవిచేసేది, ప్రజలను ఉత్తేజపరిచి కర్ణాటకలో స్ఫూర్తిని కల్గిస్తున్నారు. ఆంధ్రరాష్ట్రంలో ఎన్ని వందల కోట్ల రూపాయలు ఈ బాండ్సుద్వారా 2 వేల సంవత్సరంనాటికి సమకూర్చుకోబోతున్నారనేది ఆలోచన వుందా? ఇక చివరిగా, మ్యాచింగ్ గ్రాంటు ప్రభుత్వం తరపున ఎన్ని వందల కోట్లు ఆన్‌గోయింగ్ ప్రాజెక్టుల కోసం వెచ్చించబోతోంది? 2000వ సంవత్సరంలోపున ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయుడానికి 2 3 సంవత్సరాలలో ఎన్ని వందల కోట్లు ఇరిగేషనుకు కేటాయించబోతున్నారు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- విద్యాసాగరరావుగారు వాస్తవాన్ని ప్రొజెక్టు చేసుకోడానికి యింకా టైము పడుతుంది. నేను చెప్పినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వానికి యింకా ఎంత వస్తుందని చెప్పమంటున్నారు. వాస్తవాన్ని ఒప్పుకోవాలి. నేను ముఖ్యమంత్రినైనాక ఐ.డి. సి. లో బాండ్సుకు పోయాము. ప్రైవేటు ప్లేస్‌మెంట్సుకి పోయాము. రూ. 61 కోట్లు మాత్రమే వచ్చింది. అందులో రూ. 30 కోట్లు మనం పెట్టాము. ఈరోజు ప్రైవేటు ప్లేస్‌మెంట్సులో డబ్బులు పెట్టడంలేదు. బ్యాంక్సు, ఇనిస్టిట్యూషన్సు పెడుతున్నారు. మనం రీటెయిన్ చేసుకునే కెపాసిటీ రూ. 200 కోట్ల వరకూ పెట్టుకోవాలి. దానిని ఉపయోగించుకుంటాం. ప్రైవేటు ప్లేస్‌మెంట్సులో డబ్బులు పెట్టడంలేదు. బ్యాంక్సు, ఇనిస్టిట్యూషన్సు

పెడుతున్నారు. మనం రీపేయిన్ చేసుకునే కెపాసిటీ రూ. 200 కోట్ల వరకూ పెట్టుకోవాలి. దానిని ఉపయోగించుకుంటాం. ప్రైవేటు ప్లేస్‌మెంట్సు అయినాక పబ్లిక్ యిష్యూకి వెళ్ళవచ్చు. పబ్లిక్ యిష్యూకి టైములేదు. 6 నెలల్లో ముందుకు పోవచ్చు. పబ్లిక్ యిష్యూల విషయంలో కర్ణాటక, మహారాష్ట్ర వారికి వస్తే బాధపడ్డాం. వాళ్ళకంటే మనం తక్కువగా లేము. వాళ్ళకంటే యింకా ఎక్కువ డబ్బు వచ్చే అవకాశం వుంది. తీసుకోవాలా వద్దా అని ఆలోచించే రోజు వస్తుంది. దాన్ని గురించి బాధలేదు. ఇదీ రాష్ట్రం యొక్క క్రెడిబిలిటీ. క్రెడిబిలిటీ వుండి, తిరిగి పే చేస్తారంటే ఎవరైనా డబ్బులు యిస్తారు. ఇదీ ఇండికేషన్. నిన్ననే వాటర్ యూజర్స్ అసోసియేషన్ పెట్టుకున్నాం. వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎగ్జిస్టింగ్ ప్రాజెక్ట్సుకి పెట్టుకున్నాం. రాబోయే రోజులలో ఆన్‌గోయింగ్ ప్రాజెక్ట్సుకు గాని, టేకప్ చేసుకునే ప్రాజెక్ట్సుకి గాని పెట్టి, వారి ఆధ్వర్యంలో చేయాలని అనుకుంటున్నాం. ఒకవేళ కాంట్రాక్టర్లు ఉన్నప్పటికీ వాళ్ళు ఆధ్వర్యంలో వుంటారు. వీలయితే రైతులను మోటివేట్‌చేసి యిరిగేషన్ బాండ్సు వారికిచ్చి, కావాలంటే 5 లేక 10 సంవత్సరాలకు రీపే చేయడం, ఎకరాకి యింత అని చెప్పి కలెక్టు చేయడం, పబ్లిక్ యిష్యూకి పోయి కలెక్టు చేయడం, బ్యాంకుల ద్వారా డబ్బులు తీసుకోవడం, ప్రైవేటు ప్లేస్‌మెంట్సుద్వారా తీసుకోవడంచేసి, ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా బ్యాక్‌వర్డు ఏరియాలను డెవలప్ చేయాలని ముందుకు పోతున్నాం. నాగేశ్వరరావు గారు చెప్పినట్లు, సుమారు రూ. 3,500 కోట్లు వేరియస్ ప్రాజెక్టులకు టైఅప్ చేశాము. ఈ రోజు ఆర్.ఐ.డి.ఎఫ్. కాని, యాక్సిలరేటెడ్ యిరిగేషన్ డెవలప్‌మెంటుగాని, వరల్డు బ్యాంకు గాని, మన బడ్జెటు గాని - వీటినుంచి డబ్బులున్నాయి. చాలా ప్రాజెక్టులకు ఖర్చు చేయడానికి సమస్యలేదు. నిర్దిష్టమైన నిదులు కేటాయించి, టైంబౌండు ప్రోగ్రాంపెట్టి, మీడియం యిరిగేషను ప్రాజెక్టులు కంప్లీట్ చేస్తున్నాము. దట్ ఈజ్ ద క్రెడిబిలిటీ. 20 సంవత్సరాలలో కంప్లీట్ చేయని ప్రాజెక్టులను ఈరోజు కంప్లీట్ చేయగలుగుతున్నాం. లిస్టు కావాలంటే వుంది. ఆ విధంగా మనం ముందుకు పోతున్నాం. వుయ్ ఆర్ వెరీ క్లియర్. రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి. నేను తీసుకున్న ప్రాజెక్టులకు రాబోయే రోజులలో మంచి రిజల్టు వస్తుంది. మీరు నిండు మనసుతో ఆశీర్వదించండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఇరిగేషను ప్రాజెక్టు గురించి కార్పొరేషను పెట్టి, దానిమీద బాండ్సుకు పోవడం జరుగుతోంది. కర్ణాటక వారు యిరిగేషను బాండ్సుకు వెళ్ళారంటే వారు ఆల్మట్టిగాని, తుంగగాని కడతామని రైతులకు చూపించి, డామ్సు నిర్మాణం చేస్తున్నారు. నేను మనవి చేసేది, ముఖ్యమంత్రి గారు క్రెడిబిలిటీ గురించి, ప్రాజెక్టుల గురించి చెప్పడం జరిగింది. బాండ్సుకు మేము వెడుతున్నాం రెండు సంవత్సరాలలో రిజల్ట్సు తెలుస్తాయి అంటున్నారు.

రైతులు బాండ్సు కొనాలంటే వారికి విశ్వాసం, నమ్మకం వుండాలి. పంటలు సస్యశ్యామలంగా వుంటాయని, ప్రాజెక్టులు కడతారని వారికి నమ్మకం వుండాలి. కృష్ణానదీ జలాలు ఆగిపోతున్నాయి. గోదావరిమీద మహారాష్ట్రలో పెద్దపెద్ద ప్రాజెక్టులు కడుతున్నారు. ముఖ్యమంత్రిగారే అన్నారు ఆల్మట్టివల్ల ఆంధ్రప్రదేశ్ 'అంధప్రదేశ్' అయిపోతుందని. ఈ బాండ్సు వసూలుచేసి, అక్కడ తుంగ ప్రాజెక్టు కట్టేక, ఈ ప్రాజెక్టులను ఆర్నమెంట్ ప్రాజెక్టులుగా కడుతున్నారా? ఎగువ

*10.20 ఉ.* తుంగ గురించి, ఆల్మట్టి గురించి మీరు ఏమి చేయబోతున్నారో చెప్పండి. దేవగౌడగారున్నప్పుడు మా ప్రధానమంత్రే అన్నారు. గుజ్రాల్ వచ్చినప్పుడు మా ప్రధానమంత్రే అంటున్నారు. మరి మీరు ఏమి చేయబోతున్నారు. రాష్ట్ర రైతులకు, రాష్ట్ర ప్రజలకు ఏమి అస్యూరెన్స్ ఇవ్వబోతున్నారు? ఎగువ తుంగ, ఆల్మట్టి ఈ రెండు ప్రాజెక్టులను ఆపినట్లయితే, ఏదైనా నీళ్ళు వచ్చినట్లయితే, లాభం అవుతుంది లేకపోతే మీరు చెప్పేదంతా ఉపన్యాసాలే అవుతాయి తప్ప ఏమి లాభంలేదు. రెండు సంవత్సరాల నుండి మీ మాటలు విని, విని అలసిపోయాం. ఇక ప్రజలు నమ్మేటట్లు లేరు. కావున మీద్వారా మనవి చేసేదే ఏమిటంటే, మీరు ఉపన్యాసాలిచ్చి మోసం, దగా చేయకండి. ఆల్మట్టి ఎట్లా ఆపుతారు? తుంగ ప్రాజెక్టును ఎట్లా ఆపుతారో చెప్పండి. మేము అన్ని పార్టీల వాళ్ళం మీకు సపోర్ట్ చేస్తాం అని అపుడే చెప్పాం, మీరు మరచిపోయారు....

**Mr. Speaker:-** You have to confine to the question. The question is pertaining to the Bonds. You Speak only about the Bonds. You should understand the question.

**శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:-** సార్, నీళ్ళులేకపోతే, ఆర్నమెంటల్ ప్రాజెక్టులుగానే ఉండిపోతాయని చెపుతున్నాం.

**శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-** వాస్తవాల్ని చూసే పరిస్థితిలేదు. చూసినా, ..నం డైజెస్ట్ చేసుకోలేం. అది ఇప్పుడు మన సమస్య. అందుకనే ఎవరు ఎన్ని మాటలు మాట్లాడినా, క్రెడిబిలిటీ, పర్ఫార్మాన్స్‌గాని బయట ప్రజలు చెప్పాలి. ఈరోజు మేము పబ్లిక్ ఇష్యూకి వెళ్ళితే 8 నుండి 10 పర్సెంట్ ఖర్చు అవుతుంది. మామూలుగా అయితే ప్రయివేట్ ప్లేస్‌మెంట్‌కు వెళ్ళితే అందులో 2 నుండి 3 పర్సెంట్ మాత్రమే ఖర్చు అవుతుంది. డబ్బులు వచ్చే అవకాశం ఉంది. ఈ రోజున ఈ డబ్బులు వస్తున్నాయంటే బికాజ్ క్రెడిబిలిటీ తప్ప ఇంకొకటికాదు. రెండవది, వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ పెట్టాం, సెంట్రల్ గవర్నమెంట్ కూడ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టిన బిల్ ఎక్సలెంట్ బిల్, మిగతా రాష్ట్రాలు కూడ ఇటువంటి బిల్‌పాస్ చేసుకోవాలని చెప్పడం జరిగింది. నిన్ననే జాయింట్ సెక్రటరీ వచ్చి పొగిడాడు. మనవాళ్ళను కనీసం అప్రిషియేట్

చేయకపోయినా, కనీసం క్రిటిసైజ్ చేయకపోయినా చాలని మీకు తెలియ చేసుకొంటున్నాను. అదే మాదిరిగా ఆల్‌మట్టి ప్రాజెక్టు గురించి మాట్లాడుతు న్నారు. ఒక ప్రక్కన డబ్బులు రాలేదంటున్నారు, మరొక ప్రక్క డబ్బులు వచ్చినా లాభంలేదు, అనవసరం అంటున్నారు. దేనికైనా కన్‌సిస్టెన్సీ ఉండాలి. ఒకటే మాట గుర్తు పెట్టుకోండి. ఆల్‌మట్టి గాని, ఎగువ తుంగకాని వీటి విషయంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుంది.....

(మెజారీ బెంచీలనుండి హర్షధ్వానాలు)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- ఎప్పుడు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎప్పుడు అని బయట కూర్చొని క్రిటి సైజ్ చేయడం కాదు, ఆత్మ విమర్శ చేసుకోవాలి. ఏ విధంగా అయినా సరే సహకరించాలనే మనస్తత్వం మీకు ఉండాలి. ఈరోజున మనమందరం కలిసి పరిష్కరించుకోవాలి. ఇది ఒక్కరి సమస్య కాదు. ఇది రాష్ట్ర సమస్య. నేను మిమ్మల్ని అందరినీ కోరేది - ఈ ఇష్యూ సుప్రీంకోర్టులో ఉంది. అక్కడ పోరాడుతున్నాం. నేను ఒక్కటే హామీ ఇస్తున్నాను - మనమందరం కలవాలి, దీంట్లో రాజకీయాలు అవసరంలేదు. అందరం కలిసి ఆంధ్రరాష్ట్ర హక్కు లను పరిరక్షించుకోవడంకోసం ప్రతి ఒక్కరం సహకరించుకోవాలి. తప్పకుండా తెలుగుదేశం ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుంది. అందుకు మీరు కూడ సహకరించవలసిందిగా అపోజిషన్ పార్టీల వారందరినీ కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- సార్, మేము ఎందులో సహకరించలేదు?

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నంబర్ 4719......

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- సార్, ముఖ్యమంత్రిగారికి మాట్లాడినంత సేపు అవకాశాలు ఇస్తారు. మాకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా? చెప్పండి సార్.

**Mr. Speaker:-** Already it is 10.30. Today, two important issues are to be debated. Please co-operate with the Chair.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- రాజీలేని పోరాటం అంటే ఏమిటో మాకు నేర్పాలి సార్. ప్రజలందరినీ మోసం చేస్తున్నారు....

**Mr. Speaker:-** We are going to cross 10.30. Hereafter only single supplementary Please take your seat.

## ఇ.సి. చట్టంక్రింద వరంగల్ జిల్లాలో నమోదు చేసిన కేసులు

15--

*4719-(ఎ)- శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

(అ) నిత్యావసర సరుకుల చట్టం, సెక్షన్ 6-ఎ క్రింద చర్య తీసుకొనవలసిన కేసులు ఎన్ని వరంగల్ జిల్లా పాలనా యంత్రాంగం దృష్టికి వచ్చాయి;

(ఆ) పరిష్కరించిన కేసులు ఎన్ని;

(ఇ) పరిష్కరించిన కేసుల విషయంలో తిరిగి ఆ డీలర్లనే కొనసాగించుటకు ఉత్తర్వులు జారీచేసిన విషయం వాస్తవమేనా;

(ఈ) అయినచో, ఈ విషయమై విచారణకు ప్రభుత్వం ఆదేశిస్తుందా?

*ముఖ్యమంత్రి తరపున వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డాక్టర్ ఎన్. జనార్ధన్ రెడ్డి):-* (అ) 130 కేసులండీ.

(ఆ) 117 కేసులండీ.

(ఇ), (ఈ) 12 చౌకధరల దుకాణాల కేసులలో డీలర్లను కొనసాగించడమైనది. 1955, నిత్యావసర వస్తువుల చట్టం యొక్క 3వ విభాగం క్రింద జారీ చేసిన వివిధ నియంత్రణా ఉత్తర్వుల నిబంధనలను ఉల్లంఘించినందుకుగాను జప్తు చేసిన నిత్యావసర వస్తువులను స్వాధీనం చేసుకోవడానికి 6-ఎ విభాగం క్రింద చర్య తీసుకోవచ్చు. లైసెన్సు లేదా అథరైజేషనును సస్పెండు చేయడం లేదా రద్దు చేయడం అనేది ఒక ప్రత్యేక చర్య. ఈ రెండు చర్యలు పరస్పరంగా ఒక దానికొకటి సంబంధంలేని చర్యలు. ప్రస్తుత విషయానికి ఈ రెండు చర్యలతో ఎటువంటి సంబంధంలేదు. అందుచేత, విచారణ చేయించాల్సిన అవసరం ఉత్పన్నం కాదు.

**శ్రీ ఎన్. యతిరాజారావు:-** గత సెషనల్ షార్ట్ నోటీస్ క్వశ్చన్ క్రింద ఈ క్వశ్చన్ ఇవ్వడం జరిగింది. ఈ రోజు ఈ విధంగా అలా చేశారు. అయితే మీరు ఇప్పుడు ఒకటే సప్లిమెంటరీ అంటున్నారు - ఎందుకంటే టైమ్ అయిపోతుంది కాబట్టి దయచేసి నేను మీతో కోరేది, ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌ఫోన్ చేస్తే బాగుంటుంది.

**Mr. Speaker:-** I can postpone it but I cannot bring it again in this session.

**శ్రీ ఎన్. యతిరాజారావు:-** ఈ 30వ తేదిలోపల అయినా వచ్చేటట్లు చేయండి.

**Mr. Speaker:-** O.K., I get it postponed.

## ఐ.టి.డి.ఎ.లకు ఐ.ఎఫ్.ఎ.డి. నిధులు

16—

***3868-(టి)- సర్వశ్రీ కె. చిట్టినాయుడు (పాడేరు), ఎస్. వెంకటేశ్వర రావు, పి. కనకసుందరరావు (తాడేపల్లిగూడెం), ఎస్. జయరాజు (నాగూర్):-** గిరిజన సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ఐ.టి.డి.ఎ.లకు అందిన ఐ.ఎఫ్.ఎ.డి. నిధుల మొత్తమెంత; అందులో ఖర్చు పెట్టినమొత్తమెంత;

(ఆ) లబ్ధిపొందిన గిరిజనుల సంఖ్యఎంత;

(ఇ) ఎంత విస్తీర్ణంలోగల భూమిలో పండ్ల తోటలను పెంచారు; ఎంత విస్తీర్ణంగల భూమిలో పట్టుపరిశ్రమను చేపట్టారు?

***గిరిజన సంక్షేమ శాఖమంత్రి (శ్రీ జి. నగేష్):-** (అ) ఆంధ్రప్రదేశ్‌లో ఐ.ఎఫ్.ఎ.డి. సహాయమందించిన రెండు ప్రాజెక్టులు ఉన్నాయి. రాష్ట్ర ప్రణాళిక నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర ప్రణాళిక నుండి 1991-92 నుండి 1996-97 సంవత్సరాలమధ్య ఆంధ్రప్రదేశ్ గిరిజనాభివృద్ధి ప్రాజెక్టు (ఎపిటిడిపి) సీతంపేట, పార్వతీపురం, పాడేరు, ఆర్.వి. వరంగలలోని ఐటిడిఎలు (ఐఎఫ్ఎడి-I) కోసం రూ. 45.78 కోట్లు, ఆంధ్రప్రదేశ్ భాగస్వామిక గిరిజ నాభివృద్ధి ప్రాజెక్టు (ఎపిపిటిడిపి) (ఐఎఫ్ఎడి-II) (ఉట్నూరు, ఏటూరునాగారం, భద్రాచలం, కె.ఆర్.పురం, శ్రీశైలంలోని ఐ.టి.డి.ఎ.లు) కోసం 1994-95 నుండి 1996-97 సంవత్సరాల మధ్య రూ. 13.05 కోట్లను విడుదలచేసింది. 1997, జనవరి ఆఖరునాటికి వరుసగా రూ. 43.91 కోట్లు, రూ. 11.59 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది. ఐ.ఎఫ్.ఎ.డి. ఇప్పటివరకు రూ. 40.66 కోట్ల మొత్తాన్ని తిరిగి చెల్లించింది.

(ఆ) లబ్ధిపొందిన కుటుంబాల సంఖ్య. ఎ.పి.టి.డి.పి. - 16231, ఎ.పి.పి.టి.డి.పి. - 5630.

(ఇ) మొదటి ప్రాజెక్టులో పట్టు పరిశ్రమకోసం కేటాయింపులేవీ చేయలేదు. ఉద్యానవనాలు, పట్టుపరిశ్రమ క్రింద వర్తింపజేసే ప్రాంతాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:-

| | ఎపిటిడిపి | ఎపిపిటిడిపి |
|---|---|---|
| ఉద్యానవనాల క్రింద వర్తించే ప్రాంతం. విస్తీర్ణం (హెక్టార్లు) | 23372 | 1811 |
| టస్సర్‌వాగు క్రింద వర్తించే ప్రాంతం విస్తీర్ణం | — | 140 |

శ్రీ కె. విట్టినాయుడు:- అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చూసినట్లయితే అందులో కొంత అసమగ్రంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఒకటి, 'ఇఫాడ్' నిధుల ద్వారా పండ్ల తోటలు, ఉద్యానవనాలతోబాటు [illegible] తోటలకు ఈ పథకాన్ని వర్తింపచేస్తారా? రెండవది, అనాస, జీడి, మామిడి, జామ, కొబ్బరి మొక్కల కొనుగోళ్ళలో అనేక అవకతవకలు పాడేరు, సీతంపేట ఐ.టి.డి.ఎ.లలో జరిగినట్లు తెలిసింది. దానిపై తీసుకొన్న చర్యలు ఏమిటి? మూడవది, ఈ మొక్కల కొనుగోలులో సీతంపేట, రంపచోడవరం, పాడేరు తదితర ఐ.టి.డి.ఎ.లలో భారీఎత్తున అవినీతి జరిగిన విషయం వాస్తవమేనా? దీనిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? నాలుగవది, ప్రస్తుతం 'ఇఫాడ్' పథకాన్ని కేవలం ఐ.టి.డి.ఎ. ప్రాంతాలలోనే అమలుచేస్తున్నారు. దానిని ఇతర ప్రాంతాల్లో కూడ అమలు చేసే పథకం ఏదైనా ఉందా తెలుపవలసిందిగా తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. నగేష్:- కేవలం ఉద్యానవనాలే కాకుండా, అగ్రికల్చర్ డెవలప్‌మెంట్, సాయిల్ కన్జర్వేషన్, హార్టికల్చర్ వంటి పథకాలను కూడ చేపట్టడం జరుగుతున్నది. అయితే వీటన్నింటిని కేవలం ఐ.టి.డి.ఎ. ప్రాంతాల్లోనే ప్రారంభించడం జరిగింది. ముఖ్యంగా దీనిని నెదర్లాండ్స్, రోమ్ దేశాలవారి ఆర్థిక సహాయంతో రాష్ట్రంలో చేపట్టడం జరుగుతున్నది. మిగతా ప్రాంతాలకు కూడ ఎవరైనా అడిగినట్లయితే అక్కడ కూడ చేపట్టడానికి ఏమి అభ్యంతరంలేదు. సీతంపేట, పాడేరు ఐ.టి.డి.ఎ.లో యాపిల్, పైన్‌ఆపిల్ మొదలైన పండ్లతోటల విషయంలో అవకతవకలు జరిగాయని గౌరవ సభ్యులు మనవి చేయడం జరిగింది. దానికి సంబంధించినటువంటి వివరాలను నాకు అందిస్తే, తప్పకుండా ఎగ్జామిన్‌చేసి, చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## కరీంనగర్-జగిత్యాల రోడ్డును జాతీయ రహదారిగా అభివృద్ధిపరచుట

17—

***4723- (ఎమ్)- సర్వశ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల), ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూర్), యం. నారాయణరెడ్డి:-** రోడ్లు, భవనముల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వరంగల్- కరీంనగర్- జగిత్యాల రోడ్డును అభివృద్ధిపరచటానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 1994-95 ఆర్థిక సంవత్సరంలో నిధులు మంజూరు చేసిన విషయం మరియు దానిని జాతీయ రహదారిగా ప్రకటించిన విషయం వాసవమేనా;

(ఆ) అయినచో, ఆ రోడ్డు అభివృద్ధి పనులు ప్రస్తుతం ఏ దశలోనున్నవి; జాతీయ రహదారిగా ఆ రోడ్డును అభివృద్ధి చేయుటానికి ఇంకా ఎంతకాలం పడుతుంది;

(ఇ) ఆ రోడ్డులో భాగంగా కరీంనగర్- జగిత్యాల రోడ్డును, రాజీవ్ రహదారిని, కరీంనగర్ నుండి జగిత్యాలవద్దగల 16వ జాతీయ రహదారి వరకు లింకు రోడ్డును వేయడం జరుగుతుందా;

(ఈ) అయినచో కరీంనగర్ నుండి జగిత్యాల వరకుగల రోడ్డును తక్షణమే జాతీయ రహదారిగా అభివృద్ధి చేయుటానికి అవసరమైన చర్యలు తీసుకుంటారా? ఆ పని ఎప్పటికి పూర్తవుతుంది?

రోడ్లు, భవనాల శాఖామంత్రి (శ్రీ, ఎస్.వి. సుబ్బారెడ్డి):- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

**10.30 ఉ.** ***శ్రీ, టి. జీవన్ రెడ్డి:-*** అధ్యక్షా, మంత్రిగారి జవాబు వింటే సభను పూర్తిగా తప్పుదోవ పట్టించే విధంగా ఉందని చెప్పవలసి వస్తుంది. మాకు సర్క్యులేట్ చేసిన జవాబులో అసలు మంజూరు లేదని చెప్పారు. ఇప్పుడు చెప్పిన జవాబులో కేంద్రప్రభుత్వం నిధులు మంజూరు చేయడంలేదని చెబుతున్నారు. వాస్తవంగా 1994-95 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారత ప్రభుత్వ ప్లానింగ్ కమీషన్ 29.6.1994న విడుదల చేసిన లేఖద్వారా, వరంగల్, కరీంనగర్, జగిత్యాలకు సంబంధించి, హైదరాబాదు వరంగల్ ములుగు నాగారం రోడ్డుకు సంబంధించి ప్రత్యేకించి 10 కోట్లు మంజూరు చేయడంతోపాటు స్టేట్ అవుట్ లెట్ ప్లానును రూ. 2,130 కోట్లనుండి రూ. 2,140 వరకు పెంచామని తెలిపారు. దీనికి అనుగుణంగా రాష్ట్రప్రభుత్వం ఒక ఎస్టిమేట్ ను కూడా తయారు చేసింది. మంజూరు పొంది కూడా మూడు సంవత్సరాలు అవుతోంది. 1994-95లో నిధులు విడుదల కాకపోతే 1995-96లో చేయించాలి. అసలు ఆ రోడ్డు చేపట్టే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా? లేదా? నిధులు కేంద్రప్రభుత్వం నుండి విడుదల పొంది వాటిని డైవర్ట్ చేసి ఇతరంగా డెవలప్ చేశారా? వాస్తవ విషయం బయటపెట్టండి. ఇది చాలా ముఖ్యమయిన రోడ్డు. వరంగల్ జిల్లా కేంద్రంనుండి నిజామాబాద్ జిల్లా కేంద్రాన్ని కలిపే ముఖ్యమయిన లింక్ రోడ్డు. హైదరాబాద్ నుండి రామగుండం వరకు ఉన్న రాజీవ్ గాంధీ రహదారి రోడ్డు కరీంనగర్ నుండి నేషనల్ హైవే 16 ద్వారా జగిత్యాలను కలిపే ఈ లింకురోడ్డువలన నేషనల్ హైవే 7కు కూడా లింక్ ఏర్పడుతుంది. దీనికి

మంజూరు చేయాలని అంటున్నారు. మరొకవైపు సిమెంటు విక్రయం చేయరా లేదని అంటున్నారు. దీనికి 1996లో ఫౌండేషన్ స్టోన్ వేశారు. ఎక్కడ వేసిన రాళ్లు అక్కడే ఉన్నాయి. కావాలంటే మంత్రిగారికి చూపించడానికి సిద్ధంగా వున్నాను. రోడ్డు వేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా లేదా అని అడుగుతున్నాను.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, 1994-95 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం హైదరాబాదు వరంగల్, ములుగు, భూపాలపల్లి, వెంకటాపురం రోడ్డు 290 కిలోమీటర్లకు మరియు కరీంనగర్ జగిత్యాల రోడ్డు 120 కిలోమీటర్లకు 10 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని, నేషనల్ హైవేగా తీసుకుంటామని న్యూమోటో వచ్చింది. నిబంధనలకు రెస్పాండెన్స్ చేస్తే, సరైన సమాధానం రాకపోవడం వలన ఈ రెండు రోడ్లు నేషనల్ హైవేగా గుర్తించబడలేదు. ఎ.డి.బి. క్రింద హైదరాబాదు కరీంనగర్ రామగుండం నేషనల్ హైవే 16ను మంచిర్యాల వరకు రూ. 8.2 కోట్లలో డెవలప్ చేస్తాము. వారుపైన చెప్పిన రోడ్లు మాత్రం నేషనల్ హైవేలో ఇన్‌క్లూడ్ కాలేదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- స్పెసిఫిక్‌గా క్వశ్చన్ వేస్తున్నాను. కరీంనగర్ నుండు జగిత్యాలవరకు 50 కిలోమీటర్ల లింక్‌రోడ్డు ఉంది. అది డెవలప్ చేస్తే నేషనల్ హైవే 16 రాజీవ్‌గాంధీ రహదారికి లింక్ ఏర్పడుతుంది. అది నేషనల్ హైవేగా డిక్లేర్ చేశారా? లేదా? అది చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతను చెప్పాం అని భావించవలసి ఉంటుంది. నేషనల్ హైవేగా డిక్లేర్ చేస్తున్నట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించిన తరువాత మంజూరు పొందలేదంటే అది ప్రభుత్వ వైఫల్యంగా గుర్తించాలి. ఈ 50 కిలోమీటర్ల రోడ్డు ఏ విధంగా చేస్తారు?

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:- కరీంనగర్ జగిత్యాల నేషనల్ హైవే లేదుగాని, ప్రపంచబ్యాంకు సైక్లోన్ హజర్డ్ స్కీము క్రింద పనిని టేకప్ చేసినా, రూ. 560 లక్షలకు ఎస్టిమేట్ తయారుచేశాము. త్వరలోనే టెండర్స్ పిలిపించి ఈ రోడ్డు పూర్తి చేస్తాము.

## లకిడికాపూల్ వద్ద బహుఅంతస్తుల భవనసముదాయముల నిర్మాణం

18—

*4724-(ఎ)- సర్వశ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్‌ఖాన్ (యాకుత్‌పురా):- పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాజ్‌భవన్‌రోడ్డును కలిపే లకిడీకాపూల్ సందులో 50 నివాస ఫ్లాట్లతో కూడిన 50 బహు అంతస్తుల వాణిజ్య సముదాయాలకు అనుమతిని

మంజూరు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు ప్లానును ఎం.సి.హెచ్. వారు తిరస్కరించిన విషయం, అధిక ట్రాఫిక్ కారణంగా అక్కడ వున్న గృహాలను కూలగొట్టిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ప్రస్తుతం, చట్టవిరుద్ధ నిర్మాణం జరుగుచున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, ఈ విషయమై తీసుకున్న చర్యలెవ్వి;

(ఉ) లేనిచో, అందుకుగల కారణములెవ్వి?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖమంత్రి (శ్రీ బి. సత్యనారాయణమూర్తి):- (అ) లేదండీ. అయితే, జోనల్ రెగ్యులేషన్ల సడలింపులను కోరుతూ ఈ క్రింది తెలియజేసిన రెండు నాన్-మల్టీస్టోరిడ్ ప్రతిపాదనలు అందాయి. అవి పరిశీలనలో వున్నాయి.

1. హైదరాబాదు, లకిడీకాపూల్ ఇంటి నెం. 6.2.9, వద్ద పార్కింగు కోసం సెల్లారు దుకాణాలు/షోరూములకోసం గ్రౌండ్ ఫ్లోర్, ఆపై 4 అంతస్తులు, గల ఒక వాణిజ్య భవన సముదాయాన్ని నిర్మించుకోవడానికి అనుమతి కోరుతూ శ్రీమతి నఫీస్ కుతుబుద్దీన్ ఒక విన్నపాన్ని సమర్పించారు.

2. హైదరాబాదు, లకిడీకాపూల్ ఇంటినెం. 6.2.10 వద్ద 35 ఫ్లాట్లుగల స్టిల్ పార్కింగు, ఆపైన 5 అంతస్తుల నైవాసిక భవన సముదాయాన్ని నిర్మించుకోవడానికి అనుమతిని కోరుతూ శ్రీ రాజేశ్వర్ ఒక విన్నపాన్ని సమర్పించారు.

(ఆ) లేదండీ.

(ఇ) లేందడీ.

(ఈ) ఈ ప్రశ్నలు ఉత్పన్నంకావు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- స్పీకర్ సార్, ఎ ప్రశ్నకు నోసార్ అన్నారు. అనుమతి ఇచ్చే విషయం కన్సిడర్ చేస్తున్నారా అంటే నో అంటున్నారు. ఆ ప్లాను ఎం.సి.హెచ్. తిరస్కరించారా అంటే కూడా నో అంటున్నారు. అసలు మీవద్దకు ప్లాన్ వచ్చిందా? ప్లాను కన్సిడర్ చేశారా అంటే లేదనీ, రిజెక్ట్ చేశారా అంటే లేదని అంటున్నారు. లకడీకాపూల్ క్రాస్‌రోడ్డులో హాస్పెటీ మాన్స్, రాయల్ కోర్ట్ ఫంక్షన్ హాల్ ఉంది. ఈ

రెండు భవనాల వెనుక 15 అడుగుల వెడల్పుగల ప్రైవేటు ప్యాసేజి ఉంది. దానిని జనరల్ ప్యాసేజిగా చూపించి రెండు కమర్షియల్ కాంప్లెక్స్‌లు అక్కడ కడుతున్నారు. దానివలన అక్కడి ప్రజలకు చాలా ఇన్‌కన్వీనియన్స్‌గా ఉంది. అక్కడి హౌస్సేనీ దర్గా మాస్క్ ప్రైవేటు ప్యాసేజిని వారు జనరల్ ప్యాసేజిగా చూపించడం జరిగింది.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- లేదని అంటే మల్టీస్టోరీడ్ బిల్డింగ్‌కు లేదని అన్నాము. నాన్ మల్టీస్టోరీడ్ బిల్డింగ్‌లకు సంబంధించి రెండు అప్లికేషన్లు వచ్చాయి. ఆ రెండు ఎఫ్.ఏ.సి. కమిటీ ముందు ఉంచగా, 27.6.97న జరిగిన మీటింగ్‌లో వారు ఒకటి రిజెక్ట్ చేయడం జరిగింది. మాస్క్‌కు సంబంధించి మునిసిపల్ కార్పొరేషన్ రిమార్క్స్ రాగానే ఎఫ్.ఏ.సి. కమిటీలో పెట్టడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- మునిసిపల్ కార్పొరేషన్ రిజెక్ట్ చేస్తే మరల ప్రభుత్వానికి పంపామని అన్నారు. గవర్నమెంట్ నుండి రికమండేషన్ చేసి రీ కన్సిడరేషన్ చేయాలంటే, కమర్షియల్ కాంప్లెక్స్‌లకు, రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లకు 15 అడుగుల వెడల్పు మాత్రమే ఉన్న రోడ్డు ఉన్నప్పుడు ఎట్లా కన్సిడర్ చేస్తున్నారు? దీని వెనుక ఏమయినా పొలిటికల్ ప్రెషర్ ఉందా?

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- మునిసిపల్ కార్పొరేషన్ రిజెక్ట్ చేసిన తరువాత ప్రభుత్వానికి పంపడం జరుగుతుంది. అక్కడి ఎఫ్.ఏ.సి. కమిటీ నామ్స్ ప్రకారం ఎటువంటి అభ్యంతరం లేకపోతే మాత్రమే శాంక్షన్ చేయడం జరుగుతుంది. ఆ రోడ్డు విషయం కూడా పరిశీలించిన తరువాతే వారికి అనుమతి ఇవ్వడం జరుగుతుంది.

## కాకినాడ డీప్‌వాటర్ ఓడరేవు

19—

*4459- శ్రీ చిక్కాల రామచంద్రరావు:- రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కాకినాడ డీప్ వాటర్ ఓడరేవును ప్రధాన ఓడరేవుగా మార్చాలను ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి?

శ్రీ సుబ్బారెడ్డి:- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

10.40 శ్రీ సి.హెచ్. రామచంద్రరావు:- అధ్యక్షా, కాకినాడ పోర్టు మన రాష్ట్రంలో
ని. అతిపెద్ద పోర్టు, ఈ పోర్టును డీప్ వాటర్ పోర్టుగా రూ. 300 కోట్ల ఆసియన్ బ్యాంకు నిధుల వ్యయంతో నిర్మించారు. కాని ఇంతవరకూ ఆ పోర్టును ప్రారంభించలేదు. పోర్టు నిర్మాణం పూర్తయి 9 నెలలైంది. ఆసియన్ బ్యాంకు నుండి రూ. 300 కోట్ల అప్పు తీసుకుని ఈ పోర్టును నిర్మించినా, 9 నెలల కాలం గడచినా, కనీస సదుపాయాలు లేకపోవడంవల్ల ప్రారంభించలేకపోయాము. కనీస సదుపాయాలను ఇవ్వడానికి, మినమమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కేటాయించ డానికి మీరు బడ్జెట్ కేటాయించారా? ఇస్తే, ఎంత కేటాయించారు? దానిని డవలప్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నారా? గవర్నమెంట్ డవలప్ చేసే పొజిషన్‌లో వుందా లేదా? ప్రజలు అడుగుతున్నారు. ఇప్పటికి పని పూర్తయి 9 నెలలు గడచినా అది అలాగే వుంది. లేకపోతే ప్రయివైటైజ్ చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా, ప్రయివేటు వారు వస్తున్నారా అనే విషయాలను గురించి తెలియజేయాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, కాకినాడ డీప్ వాటర్ పోర్టును ప్రైవై టైజ్ చేయడానికి అన్ని చర్యలూ తీసుకున్నాము. దీనికి మొత్తం రూ. 293.7 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అందులో ఎ.డి.బి.లోన్ రూ. 242.00 కోట్లు, స్టేట్ గవర్నమెంట్ షేర్ రూ. 58.7 కోట్లు. ప్రైవైటైజ్ చేయడానికి టెండర్లు కాల్‌ఫర్ చేయడం జరిగింది. 14 పార్టీలవారు జూలై 20వ తేదీ నాటికి ప్రపోజల్స్ పంపిస్తామని అన్నారు. తరువాత మళ్ళీ ఒకనెల టైమ్ ఎక్స్‌టెన్షన్ అడిగారు. ఆగష్టు 15వ తేదీలోపల ఈ 14 పార్టీలవారూ ప్రపోజల్స్ పంపిస్తామని అన్నారు. త్వరలోనే దీనిని ప్రైవైటైజ్ చేయడానికి అన్ని చర్యలూ తీసుకుంటాము.

## మణుగూరునుండి బొగ్గు అక్రమ రవాణా

20—

*6044- సర్వశ్రీ కొనేరు నాగేశ్వరరావు (కొత్తగూడెం), పి. కనకసుందర- రావు, శ్రీమతి కె. ప్రతిభా భారతి, శ్రీ సి.హెచ్. రామచంద్రారెడ్డి:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఖమ్మం జిల్లా, మణుగూరు సబ్ డివిజన్‌లోని మూడు మండలాల్లోగల 50 ఇటుక బట్టీలకు మణుగూరు బొగ్గు గనులనుండి ప్రతిరోజు 50 టన్నుల బొగ్గు అక్రమంగా రవాణా అగుచున్న విషయం ప్రభుత్వమునకు విదితమేనా;

(ఆ) బొగ్గు గనుల నిఘా విభాగంలో 100 మంది వున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఈ విషయంలో తీసుకొనదలచిన చర్య ఏమి?

**ముఖ్యమంత్రి తరఫున భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):-** (అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

శ్రీ కె. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో 'లేదండీ, లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండీ' అన్నారు. మా జిల్లా మంత్రిగారు. ఆయనకు అన్నీ తెలుసు. అక్కడ ఏమేమి కుంభకోణాలు జరుగుతున్నాయి, సింగ రేణి కాలరీస్‌లో ఏమి జరుగుతున్నాయి అనే విషయాలు అన్నీ వారికి తెలుసు. ఏదో అధికారులు వ్రాసి ఇచ్చింది వారు చదివారు. మణుగూరు కాలనీస్‌లో, ఆ చుట్టుప్రక్కల సుమారు 50, 60 ఇటుక బట్టీలు వున్నాయి. అక్కడకు బొగ్గు దొంగతనంగా పోతోంది. ఇటుక బట్టీల దగ్గర బొగ్గు వుంటుంది. వారికి ఎస్టిమేట్లు వుండవు. మంత్రిగారు లేదని చెబుతున్నారు. అది కరెక్టు సమాధానం కాదు. బట్టీల వారు అధికారులతో కుమ్మక్కవుతున్నారు. ఇల్లందులో చూసుకుంటే కొన్ని వందల లారీల బొగ్గు పోయినట్లు సింగరేణి కాలరీస్ వారి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి కూడా వచ్చింది. కేసు కూడా నమోదు చేయడం జరిగింది. దీనిమీద ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు. దొంగతనాన్ని కంట్రోలు చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు అనేది మంత్రిగారు చెప్పాలని తమద్వారా నేను కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:-** అధ్యక్షా, ఆ ప్రాంతంలో నలుగురికి బట్టీలు కాల్చుకోవడానికి పర్మిషన్లు వున్నాయి. గౌరవ సభ్యులు 50, 60 ఇటుక బట్టీలను బొగ్గుతో కాలుస్తున్నారని చెప్పారు. ఈ మధ్యకాలంలో దీనియొక్క నిఘా విభాగం పరిశీలించి కొంతమంది పర్మిషన్లులేని వారిని పట్టుకోవడం జరిగింది. వారి పేర్లు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. వారిమీద పోలీసు కేసులు పెట్టి యాక్షన్ తీసుకున్నాము. గౌరవసభ్యులు చెప్పిన ఈ ప్రాంతాలకు మళ్ళీ నిఘా విభాగపు అధికారులను పంపించి, పర్మిషన్లులేకుండా ఇటుక బట్టీలను కాలుస్తున్న వారిమీద యాక్షన్ తీసుకుంటాము.

## జీరో అవర్

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, ఇది రెవిన్యూ మినిస్టర్ గారికే సంబంధించిన విషయం. రాజధాని నగరంలో ఎయిర్‌పోర్టుకు దగ్గరగా బేగంపేటలో వున్న 5,107 చ.గ.లలో అల్మాస్‌గూడ పబ్లిక్ స్కూల్, హౌజ్ నెం. 1-8-411 మునిసిపల్ నెంబరుతో వుండేది. నిజాం నవాబులకు సంబంధించిన ఈ ప్రాపర్టీ ప్రెమిసెస్‌లో ఆ స్కూలు మొన్నటి వరకూ నడిచింది. ఆ భూమిని స్మ్రాజ్ మిర్జానీ అనే ఒక మత్తు మందుల వ్యాపారం చేసుకునే స్మగ్లర్, ఇల్లీగల్‌గా బ్రౌన్ షుగర్, మత్తుమందులు వ్యాపారం చట్ట వ్యతిరేకంగా చేసుకునే ఆయన తీసుకున్నాడు. ఈ ప్రాపర్టీలు అన్నీ అమ్మకూడదు, ఎవరూ కొనకూడదని 1995లో అసిస్టెంట్ డైరక్టర్, డైరక్టరేట్ ఆఫ్ రెవిన్యూ ఇంటెలిజెన్స్, అనే సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించిన అధికారి ఫైలు నెం. 8/48/1/95/1/డి.ఆర్.ఐ., తేది 30-5-1995 ప్రొసీడింగ్స్ జారీ చేస్తూ, దేశంలో ఈయనకు బొంబాయి, జబల్‌పూర్, హైదరాబాదులో వున్న ప్రాపర్టీలు అన్నీ కూడా అమ్మడానికి వీలు లేదని చెప్పడం జరిగింది. కేంద్రప్రభుత్వానికి సంబంధించిన ఈ డైరక్టరేట్ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది.

ఆ ఆదేశాలకు భిన్నంగా, వాటిని ఏ మాత్రమూ అమలు జరపకుండా సదరు ప్రాపర్టీ 5,107 చ.గ. భూమిని 10 పేర్లతో 1995లో చిన్న చిన్న ప్లాట్లుగా విభజించి, వివిధ పేర్లతో 10 మునిసిపల్ నెంబర్లతో అమ్మివేయడం జరిగింది. ఇది ఎట్టి పరిస్థితులలోనూ ఎవరూ కొనడానికి వీలులేదు, అమ్మడానికి వీలులేదు. అంతేకాకుండా ఈ 5,107 చ.గ. భూమి నిజాం నవాబులకు సంబంధించింది. ల్యాండ్ రిఫార్మ్స్ యాక్ట్ ప్రకారం ఎట్టి పరిస్థితులలోనూ దీనికి ఎగ్జెంప్షన్ ఇవ్వబడలేదు కాబట్టి అమ్మడానికి వీలులేదు. ఇది మీకు తెలియందికాదు. అంతేకాకుండా భూగరిష్ట పరిమితికి వస్తుంది. దీనిని అతిక్రమించి....

మిస్టర్ స్పీకర్:- ఇది జీరో అవర్ మెన్షన్. మీరు బ్రీఫ్ చేయండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ప్రభుత్వానికి పెద్ద ఎత్తున టోపీ పెట్టారు. ఇది దాదాపుగా రూ. 2,32,06,090/- విలువైన ప్రాపర్టీ, అక్కడ బజారు రేటు ప్రకారం చూస్తే. ఈ పరిస్థితులలో చూస్తే అంతకంటే ఎక్కువ విలువైన ప్రాపర్టీ. అటువంటి ప్రాపర్టీని కేవలం రూ. 46.30 లక్షలకు రిజిస్ట్రేషనుచేసి సుమారుగా రూ. 1.00 కోటి ప్రభుత్వ ఖజానాకు నష్టం ఇన్‌కంటాక్సు ఎగ్గొట్టారు, స్టాంపు డ్యూటీ తక్కువ చేసుకున్నారు. ఈ రకంగా రూ. 1.00 కోటి ప్రభుత్వ ఖజానాకు నష్టం జరిగింది. ఒకే ప్రాపర్టీని 10 డిఫరెంట్ మెంబర్స్‌కు ఎలాట్ చేయడం జరిగింది. ఇందులో ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వంపైన

పెద్ద బాధ్యత వుంది. అంతేకాకుండా ఇందులో భాగస్వాములైన అధికారుల బాధ్యత కూడా వుంది. ఈ ప్రాపర్టీని ఎట్టి పరిస్థితులలోనూ అమ్మవద్దని చెప్పిన తరువాత కూడా అమ్మకాలు జరిగాయి, రిజిస్ట్రేషను జరిగింది. ల్యాండ్ రిఫార్మ్స్ యాక్ట్‌ను పట్టించుకోలేదు. చాలా ముఖ్యమైన విషయం ఒకటి నేను మనవి చేయదలచుకున్నాను. ఎక్కడ చూసినా అవినీతిని గురించి వింటున్నాము. ఉన్నత పదవులలో వున్నవారు అధికారాన్ని అడ్డంగా పెట్టుకుని ఆస్తులను సంపాదించుకుంటున్నారు అనే మాట మనం వింటున్నాం.

*10.50 ఉ.* నిన్న ప్రధానమంత్రిగారు ఒక సందర్భంలో మాట్లాడుతూ, అవినీతిని అంతమొందించాలని అన్ని రాజకీయ పార్టీలకు, ఉన్నత పదవులలో ఉన్న వారికి చెబుతూ తమ మనోవేదన వ్యక్తపరచారు. ఈ లావాదేవిలన్నీ ముఖ్యమంత్రి కార్యాలయంనుండి ఒక అధికారి రిజిస్ట్రేషన్ అధికారిమీద వత్తిడి తెచ్చి చట్టాలన్నీ తుంగలోతొక్కి రిజిస్ట్రేషన్ చేయమన్నారు. వారు ఆ విధంగా అధికారాన్ని దుర్వినియోగం చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ప్రత్యేకంగా ఇది జరిగింది. ఎస్.ఎస్.దాగా అనే వ్యక్తి తన పిల్లల పేర్లతో చివరకు 15, 13, 10 సంవత్సరాల ముక్కుపచ్చలారని పిల్లల పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించారు. ఎస్.ఎస్.దాగా 'హెరిటేజ్ ఫుడ్స్'లో ఒక భాగస్వామి. 'హెరిటేజ్ ఫుడ్స్' రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారికి సంబంధించిన సంస్థ. ఈ విషయంలో పెద్ద ఎత్తున చట్టాలు తుంగలోతొక్కి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఆదేశాలు ఇచ్చి ఈ ప్రాపర్టీని తక్కువ ధరకి ప్రభుత్వాన్ని మోసం చేసి కొనడం జరిగింది. రిజిస్ట్రేషన్ ఫీజు తగ్గించుకోవడం జరిగింది. పెద్ద ఎత్తున కుంభకోణం జరిగింది. ముఖ్యమంత్రికి సంబంధించినవారికి ఈ భూమిలో హోటల్ కట్టాలని ప్రపోజల్ ఉంది. ఈ ప్రభుత్వానికి నీతి, నిజాయితీ ఉంటే, నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఈ ఇష్యూని పరిశీలించమనండి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి నిజాయితీ గురించి మాట్లాడుతోంది. స్పష్టత గురించి మాట్లాడుతోంది. కాబట్టి ఈ విషయంలో నిజానిజాలు బయటకు రావాలంటే.....

(అంతరాయం)

ఈ భూమిని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. హైకోర్ట్ జడ్జ్‌చేత వెంటనే విచారణ జరిపించి, ఇందులో ఎవరు భాగస్వాములో వారిని వెంటనే చట్టప్రకారంగా శిక్షించేలా చేయండని తమద్వారా కోరుతున్నాను.

**Sri P. Ashok Gajapathi Raju:-** Sir, the issue he raised covers a lot of Departments. The property bearing H.No. 1-8-411 where a school ran was illegally sold despite ban from the Government, he has mentioned. That part, I will bring to the notice of the Ministry of Revenue. They have to look into it. To my mind, Brown-sugar smuggling falls within the

jurisdiction of the Excise Department. We will bring it to the notice of the Excise Department for necessary action. Then he has talked about Urban Land Ceiling law violation. That we will bring it to the notice of the Land Ceiling Department. They will look into it. We will see that they take action as per law. Then he has talked about Minicipal numbers being violated. That we will bring to the notice of the Municipal Department. Then he said that the Income Tax Department has lost some revenue. That pertains to the Government of India. We are not concerned with it. But regarding the Stamps Duty, we will refer it to the Registration and Stamps Department to look into it. Thereafter he said that some officers were involved. But, he did not mention the names of those officers. If he gives their names privately to me, I will definitely go into it. Then he has accused us of dis-honesty. I have nothing to say about it They are continuously in that habit. Then he said that the CM's office was involved. I think it is totally wrong. The CM's office will never indulge in such activities They will never encourage such things. If he has any proof and brings it to our notice, we will take necessary action Thereafter, he raised about a private citizen S S. Daga. If that private citizen has violated any law, please let us know, what law he had violated. We will look into it. I don't think the private citizen is barred from investing in any industrial activity. If there is a bar, he may tell the law under which he is barred. We will look into it Whether the Hotel as stated by him, is proposed or not, I don't know that economic activity If any law is violated in any of them, if let us know we will put it for enquiry.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- కావాలంటే మేము పేర్లు చెబుతాము. ఇందాక మంత్రిగారు మాట్లాడుతూ వారి పేర్లు చెప్పమన్నారు. అధికారుల పేర్లు చెబుతాము....

(అంతరాయం)

**Mr. Speaker:-** Every day you cannot waste time of the House.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- కోట్లాది రూపాయలకి సంబంధించింది.

**Mr. Speaker:-** If you want to insist, you give notice.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- ఎస్.ఎస్.దాగా, డైరెక్టర్... అధికారి పేరు లక్ష్మీనారాయణ, సి.యం. పేషీ..... మేము పేర్లు చెబుతున్నాము.

**Mr. Speaker:-** I advise the Minister not to give reply hereafter unless I ask.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- ముఖ్యమంత్రిగారి పి.ఎస్... ఎంక్వయిరీ చేయించండి. హౌస్ కమిటీ వేయండి

**Mr. Speaker.-** Do you follow the system or not? Being a Floor Leader, you must understand the meaning of the Zero Hour

(Interruptions)

**శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:-** అసెంబ్లీ ఏ రోజుకే ఉంది. హౌస్ కమిటీ వేయండి.

**Mr. Speaker:-** From the next Session onwards, I will remove the Zero Hour if you continue to behave like this.

(అంతరాయం)

*11 00* Mr. P. Saraiah .

**శ్రీ పి. సారయ్య (వర్ధన్నపేట).-** అధ్యక్షా, గత వారం రోజులుగా వరంగల్ జిల్లా గ్రామాల్లో...

(అంతరాయం)

**Mr. Speaker:-** You don't understand what is Zero Hour. I am very sorry. You are all senior Members. If you don't know how to utilise the Zero Hour, I am very sorry. Please take your seat.

(Interruptions)

I don't permit you. Please take your seats.

(Interruptions)

**Sri M. Kodanda Reddy:-** Sir, please give me mike

**Mr. Speaker:-** No, I don't allow. After today's session is over, I will convene a meeting with all the Floor Leaders and I will wipeout the Zero Hour from tomorrow onwards.

(Interruptions)

(At this juncture all the Members from Congress party stood at their respective seats and started appealing the Chair to permit Sri M. Kodanda Reddy to speak)

If you want to discuss you give a notice under different rule, then I will permit you to speak.

**శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:-** అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. హైదరాబాద్ నడి బొడ్డున ఉన్న విలువైన స్థలం.. .

**Mr. Speaker:-** You please wait. Here itself, I will ask the opinion of all the Floor Leaders whether Zero Hour should be there.

(Interruptions)

**శ్రీ ఎం. కోదండరెడ్డి:-** అధ్యక్షా, ఈ విషయమై హౌస్ కమిటీ వేయండి. కోట్లాది రూపాయలు విలువచేసే స్థలం అది.

(అంతరాయం)

Mr. Speaker:- I am very sorry, I will not permit you. I will convene a meeting with all the Floor Leaders.....

(Interruptions)

you have already taken more than 20 minutes during Zero Hour. Please take your seat.

(Interruptions)

I will not permit, except Mr. P. Saraiah.

శ్రీ పి. సారయ్య:- అధ్యక్షా, సింగరేణి బొగ్గు గనులు మూతపడే పరిస్థితి వచ్చింది. 50 మంది వరకు.....

(అంతరాయం)

Mr. Speaker:- This is not the way to utilise the Zero Hour. Please take your seats. Please switch off all the cameras. Mr. M. Kodanada Reddy, I am very sorry. I will go to the subject. If you fail to understand what is Zero Hour Iam helpless. I don't yeild to you.

(Interruptions)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నేను ఒక మాట చెప్పదలచుకొన్నాను. దయచేసి తమరు వినండి. తమరు మా రెస్క్యూకి రావాలి. ప్రజల సమస్యలను మేము చెప్తున్నాము.

Mr. Speaker:- Mr. M Kodanda Reddy garu, I have given you ample time and you have raise an issue. You should understand what is Zero Hour and its procedure of utilisation. Hereafter, the Government should not react for anything during Zero Hour

(Interruptions)

If you go on misuse the Zero Hour, Question Hour and 304s, I cannot help.

(Interruptions)

If you want to discuss, you give a notice under different rule. I am very sorry I will not permit anybody.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, మా దగ్గర సమాచారం ఉంది. మీరు ఇందులో ఉన్న సెంటెన్స్‌లను వినాలి. నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

Mr. Speaker:- You give me I will send it to the Government

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ప్రజల సమస్యలను మేము లేవనెత్తుతున్నాం. వారు నీతి నిజాయితీల గురించి రోజూ మాట్లాడుతూ ఉంటారు. హౌస్ కమిటీ వేయండి.

**Mr. Speaker:-** Hereafter, the Government will not give any reply during Zero Hour. Swtich off all the cameras.

(Interruptions)

I am very sorry, I don't yeild to you, Every time you are disturbing.

**శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:-** అధ్యక్షా, మీరు టీవీల పైన అన్నిటి పైనా కంట్రోల్ చేస్తున్నారు. ప్రజలు చూస్తున్నారు. మీరు టీవి లను ఎందుకు ఆఫ్ చేయించారు.

(అంతరాయం)

**Mr. Speaker:-** No, I don't yeild to anyone. I don't permit you at any cost. That is my policy.

**శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:-** ప్రజలు చూస్తున్నారు. మీరు టీవీ లను ఎందుకు ఆఫ్ చేయించారు? ఇది మంచిది కాదు.

**Mr. Speaker:-** Yes, It is my right. You cannot question. You please sit down.

(Interruptions)

*11.10 ఉ.* I am very sorry. If you want to discuss, you please give a notice But, this is not the way to stall the proceedings of the House every time.

(Interruptions)

I cannot help, this is very bad. I am once again requesting you. You should know how to utilise Zero Hour. I have given you ample time. What more you want? You were also a Minister last time.

**శ్రీ కె. బాపిరాజు (అత్తిలి):-** అధ్యక్షా, రేపు స్టేట్‌మెంట్ యివ్వమని చెప్పండి.

**Mr. Speaker:-** You give a notice under different rule. Minister for Legislatitve Affairs.

(interruptions)

I am very sorry, then I have to take action Every time you cannot go on stall the proceedings You have stalled the Question Hour, you have stalled the Zero Hour and you have stalled the 304. In that case, I have to reconsider the Zero Hour.

**Sri P. Ashok Gajapathi Raju:-** Sir, Zero Hour is a mention. It is a special mention Sir, action has to be taken.

(Interruptions)

Sir Zero Hour is a mention It is a special mention Sir, action has to be taken

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, మీరు టి.వి.ని తీసి వేయడం మంచిది కాదు మాకు హౌస్ కమిటీ కావాలి.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి:- అవినీతి ముఖ్యమంత్రి గారు పోవాలి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా.

**Sri P. Ashok Gajapathi Raju:-** This is not the way. This Government will not hide anything. This type of behaviuour...

(Interruptions)

**Mr. Speaker:-** If you want to discuss, you give a separate notice under the rule

**Sri P Ashokgajapathi Raju:-** Sir, if they want to discuss, let them give a notice

**Mr. Speaker:-** They don't want to give notice. But they want to discuss it now. This is incorrect I request the Floor Leaders to give their advice because Zero Hour is being stalled, Question Hour is being stalled and 304 is being stalled. If you go on stall everytime, how can you ran the House and how can we complete the business.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:- అధ్యక్షా, మాకు జీరో అవర్ యివ్వండి. మాకు జీరో అవర్ యివ్వవలసిందే.

(అంతరాయం)

**Mr. Speaker:-** I have already told you, if you want to discuse, you please give a notice under different rule. You are stalling the Zero Hour.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:- అధ్యక్షా, మాకు అవకాశం యివ్వండి. మాకు జీరో అవర్ యివ్వండి.

**Mr. Speaker:-** Please go back to your seats I request you personally. Don't deviate the procedure

(Interruptions)

Without giving notice, you cannot raise the issue If you give notice, it will look into it.

శ్రీ జక్కా వెంకయ్య:- అధ్యక్షా, జీరో అవర్‌ను ఒక పద్ధతి ప్రకారం నడపడానికి సదరు పార్టీవారు అంగీకరించడం మంచిది. స్పీకరు గారు ఫ్లోర్ లీడర్లనందరినీ పిలిచి సమస్యను గురించి చర్చిస్తామని, మాట్లాడతామని ఒక

హామిని యిచ్చినట్లయితే బాగుంటుంది. ఇందాక వారు అలా చేస్తామని మాట యిచ్చారు. మరి వారు ఆందోళన ముగించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

**Mr. Speaker:-** One way or the other you want to stall the proceddings.

(Interruptions)

You want to be in the T.Vs always. I don't mind, but you go according to the system

(Interruptions)

If you don't understand what is Zero Hour, what can I do? I am helpless. Mr. Ch Vidyasagar Rao garu..

**శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-** అధ్యక్షా, గౌరవనీయులు కోదండ రెడ్డిగారు ప్రస్తావించిన సమస్య మీద అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. కనుక కాంగ్రెసు పార్టీ సభ్యులంతా తమ తమ స్థానాలలో కూర్చుంటే బాగుంటుంది.

**Mr. Speaker:-** If you go on disturb Question Hour, if you go on distrub Zero Hour and if everything is being disturbed, how can you finish the agenda. I am very sorry. Please take your seats. Mr. Vidyasagar Rao garu.

**శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-** జీరో అవర్‌లో కోదండ రెడ్డిగారు లేవనెత్తిన అంశం మీద మంత్రి శ్రీ అశోక గజపతిగారు ఏదైనా హామీ యిస్తే బాగుంటుంది. మా పార్టీ ద్వారా తమకు మనవి ఏమంటే, శాసన సభలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రతిపక్షాల వారు వున్నారు. ప్రతిపక్ష హోదా లేకపోయినా అత్యధిక సభ్యులు కలిగి వున్న పార్టీ సభ్యులు ఈ విషయం ఆలోచించాలి. ప్రస్తుతం వారు లేవనెత్తిన అంశంపై ఆందోళన పరిస్థితి ఏ స్థాయికి చేరింది అంటే, స్పీకరుగారు జీరో అవర్‌నే ఎత్తివేయాలన్న ఉద్దేశానికి వచ్చారు. పరిస్థితి ఆ స్థాయికి చేరింది.

**శ్రీ పి. జనార్ధన రెడ్డి:-** సి.ఎం.కు వ్యతిరేకంగా వుంది కాబట్టి.....

**శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-** సి.ఎం.కు వ్యతిరేకంగా వుందని స్పీకరుగారు వారిని సమర్థిస్తున్నారని నేను అనను. మీరు అలా అనకూడదు. ఆ స్థానంలో వున్న వారిని మనం అలా అనకూడదు. స్పీకరుగారిని మనం గౌరవించాలి. ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన స్పీకరుగారిని తప్పకుండా మనం గౌరవించాలి. ప్రతి విషయానికి యిలా చేయడం మంచిది కాదు. మాకు కూడా సబ్జెక్టు వుంది,

ప్రజోపయోగకరమైన విషయాలను మాట్లాడవలసి వుంది. మరి మాకు కూడా అవకాశం మీరు యివ్వాలి. అవినీతిగూర్చి మీరేకాదు మేమూ పోరాడుతాము. కోదండరెడ్డి లేవనెత్తిన విషయానికి. ఆ సమస్య పట్ల మేము కూడా మిమ్ము లను సమర్థిస్తున్నాము. కానీ దీనిని మీరు 304 గానీ, మరో విధంగాగానీ మాట్లాడండి. దేనికైనా ఒక పద్ధతి, సమయం, సందర్భం వుంటుంది. మేము మిమ్ములను వ్యతిరేకించడంలేదు. మాకు కూడా సమయాన్ని యివ్వండి. ఈ విధంగా సమయాన్ని వృధా చేయడం మంచి పద్ధతికాదు. నిన్ననే మనం, మన సంస్కృతీ సంప్రదాయాల గూర్చి మాట్లాడుకున్నాము. ఒకసారి మీరు ఆ విషయాలను ఆలోచించి, మన శాసన సభను హుందాగా నడుపుకునే అవకాశం యివ్వవలసిందిగా మీద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, గౌరవ కాంగ్రెసు పార్టీ సభ్యులు జీరో అవర్‌లో లేవనెత్తిన ఈ సమస్య చాలా ముఖ్యమైనది. ఈ విషయంలో ఫైనాన్స్ మినిస్టరుగారు రిప్లయ్ చెప్పారు. ఈ సమస్యపై ఒక హౌస్ కమిటీ వుంటే బాగుంటుంది. మీరు 304లో రేపు ఎలవ్ చేస్తాము అంటున్నారు. ఒక సమస్య రోజు రోజు జీరో అవర్‌లో యిలా టైము ఎక్కువ తీసుకుంటే మాకు అవకాశం రాకుండా పోతుంది. కనుక మాకు జీరో అవర్ అవకాశం యివ్వండి. తరువాత వారిని మాట్లాడమనండి.

**Mr. Speaker:-** I will discuss about it.

*11.20 ఉ.* శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి. వీటి అన్నిటి మీద మాట్లాడవలసిన బాధ్యత అన్ని ప్రతిపక్షాల మీద ఉంది. ప్రభుత్వం మీద రోజు రోజుకు ఒకరకమైన ఆరోపణలు వస్తున్న సందర్భంలో ప్రభుత్వం వెంటనే హౌస్ కమిటీ వేస్తామని హామీ ఇస్తే ఈ తతంగం అంతా ఉండదు. హౌస్ కమిటీ వేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. జీరోఅవర్ అందరికి కేటాయించవలసిన బాధ్యత తమరి మీద కూడ ఉంది. ప్రభుత్వం వైపు నుంచి కూడ బాధ్యత ఉంది. ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేస్తామని చెప్పమనండి.

**Mr. Speaker:-** You can't expect replies in Zero Hour.

**Sri P. Janardhan Reddy:-** One minute, Sir.

**Mr. Speaker:-** Not on the subject.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, సబ్జెక్టు మీద మాట్లాడను. నేను అవినీతి విషయం గురించి చెప్పడం జరిగింది.

(అంతరాయం)

**Mr. Speaker:-** Not on the subject. Please don't misutilise the

opportunity. Your Member is advising you something. I am concerned with the procedure. Please confine to the procedure. Today very important issues are there.

**శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:-** అధ్యక్షా, అశోకగజపతిరాజు గారిని కూర్చోపెట్టండి సార్. ఆయన ఒక్కరిని కూర్చోపెట్టండి సార్. మేము 25 మంది కూర్చోమంటే కూర్చున్నాము.

**Sri P. Ashok Gajapathi Raju:-** If the Chair asks me, I will sit down.

**Mr. Speaker:-** You speak only on Zero Hour.

**శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:-** అధ్యక్షా, ప్రజా ప్రాముఖ్యం గల విషయాలు చాలా ఉన్నాయి. కోట్లాది రూపాయల విలువైన విషయం, దీని పైన.....

**Mr. Speaker:-** Don't waste the time. Not on the subject.

**శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:-** అధ్యక్షా, గతంలో చంద్రబాబునాయుడుగారు, అశోక గజపతిరాజుగారు, విద్యాధరరావుగారు, మాధవరెడ్డిగారు ఇక్కడ ఉన్నప్పుడు ఏదో ఒక జి.ఓ. తెచ్చి జీరో అవర్లో లేవనెత్తి హౌస్ కమిటీలు అడిగితే ఇంతకుముందు హౌస్ కమిటీలు వేయడం జరిగింది. మీరు సాంప్రదాయాన్ని పాటించండి.

**Mr. Speaker:-** We have got very important issues today. Tribal and Non-tribal and drought issues are there. Let us go to those subjects.

(Interruptions)

**Mr. Speaker:-** I remember very well. We did not get any replies.

(Interruptions)

I made it very clear. We did not get any replies.

**శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:-** అధ్యక్షా ముఖ్యమైన ఇష్యూను రైజ్ చేయడం జరిగింది. దయచేసి హౌస్ కమిటీకి వేయమనండి.

**Mr. Speaker:-** It is very bad Give your opinion on Zero Hour and the way we should conduct the House. You are a floor leader. Why do you deviate and misutilise? This is something peculiar.

**శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:-** అధ్యక్షా, మీరు ప్రభుత్వానికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి హౌస్ కమిటీని వేయించాలని నేను మనవి చేస్తున్నాను.

**Mr. Speaker:-** You give notice.

**Sri P. Ashok Gajapathi Raju:-** Sir, I would like to make a submission to you and through you to the August House. This Government has never gone back on any issue We have no intention to go back on any issue

In fact, we feel that issues ought to be raised and opportunities also should be given to us to answer them so that not only this House is kept informed but through this House the people of the entire State are kept informed. This is what we are trying to do Nobody stopped anybody from giving notice to the Hon'ble Speaker to raise any issue Now, during the Zero Hour, the Hon. Member has raised certain issues. These issues cut across different departments. I had categorically mentioned to the Hon. Member that if any law other than what he has mentioned is violated, let him write to us so that we can attend to it.

**Sri K. Bapi Raju:-** Sir can he go into the subject?

**Sri P. Ashok Gajapathi Raju:-** I am not going into the subject. I am just stating the facts. I have never gone into the subject. Whatever law the Hon. Member feels is violated other than the one he has mentioned, let him write to us and we will take action.

**Sri T. Jeevan Reddy:-** Anti-Corruption law...

**Sri P. Ashok Gajapathi Raju:-** Please let them write to us This Government will not encourage dishonesty I take this opportunity to appeal to the House that yesterday one hour was lost. Today also we are losing time. There are lot of important things to be discussed. One's rights do not mean trampling on the rights of other Members Let us together address ourselves to the people's problems Let us go ahead and make this institution a vibrant democratic institution We are not going to shield anybody. I categorically assure the Hon Member

**శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:-** అధ్యక్షా, హౌస్ కమిటీ వేయమనండి.

**Mr. Speaker:-** You give notice. Then, we will consider the matter.

**శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి:-** అధ్యక్షా, ట్రైబల్ ఇష్యూ చాలా ముఖ్యమైనది. నిన్నటి నుంచి ఈ రోజుకు క్యారీ ఓవర్ అయినది. దానితో బాటు కరువు మీద మాట్లాడవలసి యున్నది. ఏదో రూపకంగా హౌస్‌ను స్టాల్ చేయడం మంచి పద్ధతి కాదు. నిజంగా ఇష్యూలో ఇంటరెస్టు వుంటే ప్రాపర్ నోటీస్ ఇస్తే, అవసరం అయితే స్పీకరు గారు అడ్మిట్ చేస్తారు. ఇష్యూస్‌లో మేము కూడా డిస్కస్ చేయవలసిన అవసరం ఉంది. మాకు హక్కులు ఉన్నాయి. జీరో అవర్‌లో హీరోయిజం చూపించడం, ఇతరుల హక్కులను కాలరాయడం మంచిది కాదు. మీరు మమ్ములను ప్రొటక్టు చేయాల్సిన అవసరం ఉంది.

(M. Kodanda Reddy insisted to speak)

**Mr. Speaker:-** On the issue, I don't permit. This is my policy.

శ్రీ కోదండరెడ్డి:- అధ్యక్షా, జీరో అవర్ ఉండాలి. [illegible] అందరికీ చాలా అవసరం.

**Mr. Speaker:-** Zero Hour is for all

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఏదైనా ప్రజా సమస్య [illegible] సమస్యలు కాని ఎప్పటికప్పుడు చర్చించుకోవడానికి [illegible] జీరో అవర్ ఉండాలి.

**Mr. Speaker:-** No. to discuss. Only to raise

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, నేను జీరో అవర్లో లేవనెత్తిన సమస్య చాలా వివరంగా చెప్పాను. ఏదో పత్రికల్లో వచ్చిన వార్త ఆధారంగా చెప్పలేదు.

**Mr. Speaker.-** I have seen the time. You have taken 15 minutes.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, నేను గౌరవ ప్రతిపక్ష [illegible]లతోటి, [illegible] పార్టీలతోటి రిక్వెస్టు చేస్తున్నాను. నేను నిరాధారంగా చెప్పలేదు. డైరెక్టర్ జెనెరల్ ఇంటెలిజెన్సు ప్రొసీడింగ్సు ఆధారంగానే నేను అన్నాను ఎంక్వైరి పెట్టండని. నేను ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తున్నాను. అస్తిని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోమని చెప్పాను.

**Mr. Speaker:-** You have raised it. It is O.K.

You can't demand during Zero Hour.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, చాలా ముఖ్యమైన సమస్యలు ఉన్నాయి, చర్చించుకోవాలి. అందులో మేము కూడా పార్టిసిపేటు చేస్తున్నాము. మేము కూడా సంతకాలు పెట్టాము. మేము కూడా భాగం పంచుకోవాలి.

**Mr. Speaker:-** I am very sorry. The House is not meant for you alone.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా ఏదైనా ప్రధాన సమస్య అయినప్పుడు ప్రభుత్వం స్పందించాలి. గతంలో ఇటువంటి పద్ధతులు అవలంబించిన అనవాయితీ ఉన్నది.

**Mr. Speaker:-** It is left to the Government. Please resume your seat. During Zero Hour you can't stress everything. Now Sri Saraiah.

(Interruption)

జీరో అవర్ అంటే ఇష్యూ రైజ్‌చేసి వదిలివేయడం. ప్రభుత్వం ఏదైనా చెప్ప దలచుకుంటే కొంతవరకు చెప్పారు.

(అంతరాయం)

You give notice under different head. I will look into the matter.

**Sri P. Janardhan Reddy:-** Protest, Sir?

**Mr. Speaker:-** Protest, but don't raise the issue again.

(Interruption)

How many times should I request you?

**శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-** అధ్యక్షా, కోట్లాది రూపాయల విలువైన భూమిని..... స్వామ్రాజ్ ముర్జానీ, ఒక స్మగ్లర్, ముఖ్యమంత్రిగారికి సంబంధించిన హెరిటేజ్ పుడ్సులో, అతను కూడా బోర్డులో డైరెక్టరు.

**Mr. Speaker:-** Did you give notice under the relevant Rule to make allegation? You don't follow the procedure and at every time you deviate

11.30 ఉ. **శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-** ముఖ్యమంత్రిగారి హెరిటేజ్ బోర్డ్‌లో అతను డైరెక్టర్.

**మిస్టర్ స్పీకర్:-** ప్రొటెస్ట్ చేయండి. To make allegations without giving notice is not good. knowing very well the system and traditions, you are violating every thing, I am very sorry.

**శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-** మేము ఎందుకు వాకౌట్ చేస్తున్నామో చెప్ప నీయండి. ఎందుకు ప్రొటెస్ట్ చేస్తున్నామో చెప్పకుండా ఎట్లా బయటకు పోతాము? ప్రొటెస్ట్ చేయటానికి కూడా మీరు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

**Mr. Speaker:-** If you want to make allegation, give notice under relevant Rules. You cannot make allegations in whatever form you want. Then, why should we make Rules? Let us scrap all the Rules and conduct the business. It is very bad. Nobody is stopping you from protesting. You protest. Let us save the time. Today important issues are there.

**శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-** స్వామ్రాజ్ ముర్జానా అనే వ్యక్తి స్థలాన్ని గాని, అస్తినిగాని కొనకూడదని ఇంటలిజెన్స్ డైరెక్టర్ (సెంట్రల్ గవర్నమెంట్ ఆఫీసర్) ప్రభుత్వానికి ఒక లెటర్ వ్రాయటం జరిగింది. ఎస్.ఎస్. దాగా అనే వ్యక్తి ఎయిర్‌పోర్ట్ ఎదురుగా ఉన్న 5,000 గజాల స్థలాన్ని తాను ముఖ్యమంత్రి

మనిషినని, హెరిటేజ్‌లో డైరెక్టర్‌నని చెప్పి ఆ 5,000 గజాల సర్‌ప్లస్ ల్యాండ్‌ను .....

**Mr. Speaker:-** Is this the way to protest? I have been in the House for the last fifteen years. I am very sorry. Don't argue with me I am sticking to the provisions and the system. If you want to protest, you protest and leave the House so that the House could proceed with the rest of the business.

(Interruptions)

**శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-** అతను సర్‌ప్లస్ ల్యాండ్ కొనుక్కోవటం జరిగింది. దానిలో కొంత కుటుంబసభ్యుల పేరు మీద పెట్టుకోవటం జరిగింది, 11 సంవత్సరాల కూతురు పేరుమీద కూడా పెట్టారు. ముఖ్యమంత్రిగారి సంబంధికులతో కలసి ఫైవ్‌స్టార్ హోటల్ కట్టాలని ఆ భూమిని తీసుకోవటం జరిగింది. ముఖ్యమంత్రి పేషీలోని లక్ష్మీనారాయణ (అశోక గజపతిరాజుగారు పేరు చెప్పమని అన్నారు కదా అందుకే పేరు చెబుతున్నాను) రిజిస్ట్రేషన్ ఆఫీసుకు ఫోన్ చేసి ......

**Mr. Speaker:-** I will observe the proceedings. Don't think I am not observing the proceedings. Not only to you, the system is applicable to everybody in the House. Let us save the time. We have posted very important issue. If we cannot complete it today, I can't help I can't say so many times to a floor leader. It is left to you and your wisdom.

**శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-** అయిపోయింది సర్, వెళ్లిపోబోయే ముందు మీరు ఇట్లా చేస్తే ఎట్లా?

**Mr. Speaker:-** It is left to you and your wisdom. I cannot repeat always.

**శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-** ముఖ్యమంత్రిగారికి గాని, మంత్రులకు గాని చిత్తశుద్ధి ఉంటే దీని మీద హౌస్ కమిటి వేయమని అడిగాము. అయితే మీరు ఒప్పుకోవటం లేదు. దీనికి మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

(అనంతరం కాంగ్రెస్ పార్టీ సభ్యులందరూ వాకౌట్ చేశారు)

**Sri P. Ashok Gajapathi Raju:-** Sir, one submission. I have to be very very clear that the Government is not hiding anything. This is my submission. If any one is really keen of an answer from the Government, do they raise an issue in the Zero Hour? I was a Member in the Opposition for ten years. Zero Hour is to bring to the notice of the Government. If you want action, you come under different Rules. You are kind enough to tell them that they are wasting the time of the August House Other

Members are also protesting. They want their business to be done. My request is, kindly summon a floor leaders meeting and put some parliamentary sense into them.

**Mr. Speaker:-** I will convene a meeting of the Floor Leaders whether Zero Hour should be there in the next session or not. I will discuss before taking a decision. You can also express your views.

**శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:-** వాళ్ళ గురించి జీరో అవర్ రద్దు చేస్తారా?

**మిస్టర్ స్పీకర్:-** అందరు ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడి తరువాత వచ్చేది సమావేశాల నుండి జీరో అవర్ ఉంచాలో, వద్దో నిర్ణయిస్తాము.

**శ్రీ వంకా సత్యనారాయణ:-** మీరు దయ ఉంచి దీనిని ఎజెండాలో పెట్ట వద్దని మనవిచేస్తున్నాను. మీ యొక్క సర్వోన్నత అధికారాలతో మీరు హౌస్‌ను నడపవచ్చును. ఇతరుల అభిప్రాయాలతో సంబంధం లేకుండా నిర్ణయం తీసుకునే అధికారం మీకు ఉన్నది.

**Mr. Speaker:-** We will have a discussion in the routine. We will have a meeting with the floor leaders in which I will discuss. The Speaker has every right to do whatever he wants to do. But, that is not the thing. All Members should understand the importance of the House and we have to adjust the time according to the issues. On a single issue, you are not supposed to drag on for hours together. The result is, you are losing the time for other important issues. Today, we have posted tribal and non-tribal issue, drought and farmers problems as demanded by you. If you don't discuss them today, we have to carry forward them to tomorrow. If you carry forward these two issues for tomorrow, what will happen to tomorrow's agenda?

**Sri K. Subba Raju:-** They are not in the House.

**Mr. Speaker:-** They must be hearing from the mike.

**శ్రీ పి. సారయ్య:-** నేను ఈ విషయాన్ని బాధతో, ఆవేదనతో సభ దృష్టికి తీసుకువస్తున్నాను. వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి బొగ్గుగని మూతపడే పరిస్థితి ఈ రోజు ఏర్పడింది. 52 మంది భూనిర్వాసితులైనారు. వారు పేదలు. నిరుద్యోగులుగా ఉన్నటువంటి వారి యొక్క సర్టిఫికెట్లు వెరిఫై చేసి, వారిని ఎంపిక చేసి, వారికి ట్రైనింగ్ కూడా ఇచ్చిన తరువాత వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా సింగరేణి యాజమాన్యం వారిని ముప్పతిప్పలు పెడుతుంది. ఈ సమస్య గురించి గౌరవ ముఖ్యమంత్రిగారికి, సింగరేణి యాజమాన్యానికి ఎన్ని

విజ్ఞప్తులు చేసినప్పటికీ పరిష్కారం లభించలేదు. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిపోయిందన్నట్లుగా అక్కడ ఉన్నటువంటి జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని గోదావరిఖనికి తరలించాలని ఆలోచన చేస్తున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వము, గౌరవ ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకొని జిల్లా కలెక్టర్‌ను సింగరేణి యాజమాన్యమును ఆదేశించటం ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలని మనవిచేస్తున్నాను. భూపాలపల్లిలో నాణ్యమైనటువంటి బొగ్గు దొరుకుతుంది. సహజ సంపదలు కూడా అపారంగా ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారికి ఈ విషయమై గతంలో వెళ్ళి కలిసినప్పుడు లక్కడ సూపర్ థర్మల్ పవర్ కేంద్రము ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అక్కడ నక్సలైట్ల సమస్య ఉన్నదని నరి పెట్టుకోవటం సరికాదు. నక్సలైట్ల సమస్య ఉన్నప్పటికి నిష్పాక్షికమైన దృష్టితో, ధైర్యంతో దానిని ఎదుర్కోవాలి. 52 మంది భూనిర్వాసితులకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలి మరియు జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని అక్కడే ఉంచేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు సూచించినటువంటి 52 మంది నిర్వాసితుల విషయం మరియు జనరల్ మేనేజర్ కార్యాలయం విషయం పరిశీలించి వెంటనే ప్రభుత్వ పరంగా ఎంతవరకు చర్యలు తీసుకోవచ్చో అంతవరకూ తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

*11.40 ఉ.* శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి):- అధ్యక్షా, నేడు రాష్ట్రంలో 1995 వ సంవత్సరానికి పూర్వం ఉన్న పరిస్థితులు సంభవించాయి. గత 1992వ సంవత్సరం నుండి 1994 డిసెంబర్‌లో నేటి ప్రభుత్వం ఏర్పడే వరకు ఆంధ్ర రాష్ట్రంలో దాదాపు మూడు సంవత్సరాలు నిర్విరామంగా ఉద్యమం నడచింది మద్యానికి వ్యతిరేకంగా. ముందు సారా వ్యతిరేక ఉద్యమంగా, తరువాత సంపూర్ణ మద్యపాన నిషేధ ఉద్యమంగా కొనసాగింది దానిని వేలాది మంది మహిళలు, యువకులు, సంఘ శ్రేయోభిలాషులు బలపరచి, ప్రోత్సహించారు. ఆ సందర్భంలో వచ్చిన 1994 ఎన్నికలలో మద్య నిషేధ చట్టాన్ని తీసుకువస్తామని వాగ్దానం చేశారు. అదేవిధంగానే ప్రభుత్వం ఏర్పాటయిన అరగంటలోనే సంపూర్ణ మద్యపాన నిషేధ చట్టాన్ని స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు అమలులోకి తీసుకురావడం జరిగింది. ఆ ఘనత వారికి మాత్రమే దక్కింది. ఆ తరువాత సంవత్సరం గడచినప్పటి నుండి చంద్రబాబు ప్రభుత్వం ఇది విఫలమయిందని ప్రజలతో చెప్పించడం జరిగింది. ఇది ఒక ప్లాన్‌గా జరిగింది. ఆ విధంగా చెప్పించి దానిని ఎత్తివేసే వరకు తీసుకొచ్చారు. మళ్లీ మద్యాన్ని

ప్రారంభించడానికి గత మే నెలలో టెండర్లు పిలిచారు.

డాక్టర్ డి. శివరాం (కందుకూరు) :- దానివల్ల మాఫియా గ్యాంగులు తలయెత్తాయి. పైగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా బాగాలేదు కాబట్టి ఎత్తివేయవలసి వచ్చింది.

శ్రీమతి పి. భారతి:- మీ శ్రేయోభిలాషులుగా మేము దానిని వ్యతిరేకించాము. మీరు దానిని పట్టించుకోలేదు.

(అంతరాయం)

కొంచెం ఓపిక పట్టండి. మీరు ఇక్కడ కూర్చోవలసివుంటుంది.... అదే విధంగా కిలో రెండు రూపాయల బియ్యానికి కూడా రేటు పెంచి ప్రజల పొట్ట మీద కొట్టారు. అదేవిధంగా అనేక సంక్షేమ పథకాలు రద్దు చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నా వారి పొట్టలు కొట్టేలా సంక్షేమ పథకాలను రద్దు చేశారు. శ్రీకాకుళం, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో ఉద్యమకారుల మీద పోలీసులు చేసిన దమనకాండ అంతా ఇంతా కాదు. మహిళలను చిత్రహింసలకు గురి చేయడం జరిగింది. ఇది ప్రజా ప్రభుత్వమా లేక రజాకార్ల ప్రభుత్వమా? చంద్రబాబు గారు ఎంత స్ట్రాంగ్‌గా చేయించారంటే మహిళలు, పేదవారు, బలహీనవర్గాల వారు ఎవరినైనా అణచివేస్తామని నిరూపించారు మద్యం టెండర్ల సందర్భంగా, మూడు వందల కోట్ల రూపాయలు మద్యం టెండర్ల వల్ల వచ్చాయని చెబుతున్నారు. ఈ నిధులను సంక్షేమ పథకాలకు కేటాయించారా అన్నది నా ప్రశ్న. నెల్లూరు జిల్లాలో మేము వెళ్లి చూశాము. అక్కడ శేషమ్మ, నాగమణి, ఉషారాణి, కొండమ్మ అనే మహిళా కార్యకర్తలను లాఠీ దెబ్బలకు గురి చేశారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- గౌరవ సభ్యురాలు ఏమి అడుగుతున్నారో మాకు తెలియడం లేదు. వారు ప్రభుత్వం నుండి ఏమి సమాధానం కావాలో స్పష్టంగా చెబితే బాగుంటుంది.

శ్రీమతి పి. భారతి:- పోలీసుల దమనకాండ మీద ఏమైనా చర్య తీసుకుంటుందా ఈ ప్రభుత్వం? మద్యం నిధులను సంక్షేమ పథకాలకు మళ్లిస్తారా? కిలో రెండు రూపాయల బియ్యాన్ని పెంచి పేద ప్రజల పొట్ట కొట్టి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం తిరిగి పెంచిన నిధులను ప్రజలకు కేటాయిస్తారా అని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు నిధులను సంక్షేమ కార్యక్రమాలకు పెడుతున్నరా అని అడగడం జరిగింది. పెడుతున్నాము అధ్యక్షా.

శ్రీమతి పి. భారతి:- పోలీసుల మీద ఏమి యాక్షన్ తీసుకుంటున్నారు? పోలీసుల దమనకాండ జరుగుతోంది. ఎన్ని కేసులు పెట్టారు?

శ్రీ బి. వెంకటేశ్వర రావు:- కేసులు పెట్టారండీ. కేసుల విషయంలో ఏమి చేశారు?

శ్రీ ఎం.ఎ. గఫూర్:- కేసులు ఎత్తివేయమని అడుగుతున్నారు.

శ్రీమతి పి. భారతి:- దాని కారణంగానే హత్యలు కూడా జరుగుతున్నాయి..

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవ సభ్యురాలు విషయం వివరంగా చెబితే యాక్షన్ తీసుకోవచ్చు.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- అధ్యక్షా, జంటనగరాలలో గత రెండు దశాబ్దాలుగా మంచినీటి ఎద్దడి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. గత కాంగ్రెస్ ప్రభుత్వం కాని, నేటి ప్రభుత్వం కాని కృష్ణా నది నుండి అని, గోదావరి నది నుండి అని వాగ్దానాలు చేస్తూ నీరు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నందువల్ల హైదరాబాదు నగరానికి, పరిసర మునిసిపాలిటీలకు ప్రొటెక్టెడ్ వాటర్ లభించకుండా కలుషితమైన నీరు లభిస్తున్నందున ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. జంటనగరాలకు నీరు సరఫరా చేయాలంటే రోజుకు రెండు ఎం.జి.ల గ్యాలన్ల నీరు అవసరం కాగా 150 గ్యాలన్ల నీరు మాత్రమే ఇవ్వడం జరుగుతోంది. బచావత్ అవార్డు ప్రకారం 16.5 టి.ఎం.సి.ల కృష్ణా నదీ జలాలను జంటనగరాలకు తీసుకు వస్తామని చెప్పారు. ఆ మేరకు పథకం రూపొందించి, సెంట్రల్ గవర్నమెంట్ క్లియరెన్స్ ఇచ్చినా ఇప్పటివరకు చేపట్టలేదు. కోట్ల రూపాయల పెండింగ్ ప్రాజెక్టులను సి.ఎం. గారు పూర్తి చేస్తామని చెబుతున్నారు. కాని జంటనగరాలకు మంచినీటి సమస్య తీరడం లేదు. జంటనగరాలకు మంచినీటి సమస్య ఉన్నా మద్రాసు నగరానికి మంచినీరు ఇస్తున్నారు. జంటనగరాల ప్రజలు చేసుకున్న పాపమేమిటి? మద్రాసుకు మంచినీరు ఇవ్వడాన్ని మేము వ్యతిరేకించడం లేదు. జంటనగరాలకు వంద కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. ప్రపంచ బ్యాంకు నుండి డబ్బు ఇస్తామన్నా ముందుకు రావడం లేదు. హైదరాబాదు మెట్రోవాటర్ సప్లయ్ బోర్డు వారు నీటిని సక్రమంగా సరఫరా చేయడం లేదు. ఈ విషయంలో జంటనగరాల ప్రజలను మోసం చేస్తున్నారు. 20 సంవత్సరాల నుండి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, మొన్ననే గౌరవ మంత్రిగారు హైదరాబాదు సిటీ మరియు పరిసర 9 మునిసిపాలిటీలకు సంబంధించి మంచినీటి సరఫరా మీద రెవ్యూ చేశారు. 9 మునిసిపాలిటీలలో డ్రింకింగ్ వాటర్ గురించి

చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. వరల్డ్ బ్యాంక్ అప్రూవ్ చేసింది. వారు కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు. అవి కూడా పూర్తి చేస్తాము. తొందరలోనే ప్రారంభిస్తాము.

11.50 ఉ. శ్రీ బద్దం బాల్ రెడ్డి:- అది ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పమనండి సార్. ఒక దశాబ్దంనుంచి యిలాగే చెబుతున్నారు సర్టెన్ టైమ్ చెప్పమనండి సార్. వరల్డ్ బ్యాంక్ గ్యారెంటీస్ యిచ్చిన తర్వాత, క్లియరెన్స్ ఇచ్చిన తర్వాత కూడా వీళ్లు ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదు. దీనికి సంబంధించి రెండు మూడు సార్లు శంఖుస్థాపన కూడా చేశారు సార్. ప్రతి ఎలక్షన్ సందర్భంలో ఈ విధంగా చెబుతూనే వస్తున్నారు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అమానుల్లాఖాన్‌గారూ మీరు మాట్లాడండి.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- ఈ వాటర్ సమస్య 20 సంవత్సరాల నుంచి వుంది. ఏ గవర్నమెంట్ వచ్చినా ఈ విధంగానే చెబుతుంది. రెండు వేల సంవత్సరాల నాటికి నగరానికి కృష్ణా నీళ్లు రాకపోతే చెవి పట్టుకోమని యింతకుముందు వున్న మున్సిపల్ మినిస్టర్‌గారు అన్నారు సార్. ఎప్పటిలోగా నీళ్లు తెస్తారో ఒక టైమ్ చెప్పమనండి సార్.

(అంతరాయం)

రెండువేల సంవత్సరానికి నీళ్ళు రాకపోతే చెవి పట్టుకోమని చెప్పారు సార్. యింతవరకు నీళ్లు రాలేదు.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- దీనికి సంబంధించి పని ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పమనండి సార్. మినిస్టర్‌గారు వచ్చారు సమాధానం చెప్పమనండి సార్.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అందరూ ఒకేసారి మాట్లాడితే ఎలా అర్థం అవుతుంది.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- 20 సంవత్సరాలు అవుతోంది. కృష్ణా నీళ్ళు యివ్వడం లేదు.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- మినిస్టర్ గారు వచ్చారు. ఆయనను సమాధానం చెప్పమనండి సార్.

(అంతరాయం)

శ్రీ బస్వం బాల్‌రెడ్డి:- మునిసిపల్ మినిస్టర్‌గారు వచ్చారు. సమాధానం చెప్పమనండి సార్.

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):- ప్రజలు డ్రింకింగ్ వాటర్ గురించి అడుగుతున్నారు. మంత్రిగారిని సమాధానం చెప్పమనండి అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రామస్వామిగారు మీరు పెద్దవాళ్లు. దయచేసి కూర్చోండి. మినిస్టర్ గారు సమాధానం చెబుతున్నారు.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, కృష్ణా - వాటర్ ప్రాజెక్ట్ సెకండ్ ఫేజ్‌కు సంబంధించి వరల్డ్ బ్యాంకుకు రిపోర్టును మేము సబ్‌మిట్ చేశాం. వాళ్లు సాటిస్‌ఫై అయ్యారు. వరల్డ్ బ్యాంక్ ఫైనాన్స్ [illegible] వారి సభ్యులు కూడా వచ్చారు. మనం సి.ఎం. గారితో కూడా వారు మాట్లాడారు. మనం సబ్‌మిట్ చేసిన రిపోర్టును చూసి వారు సహాయం చేయడానికి అంగీకరించారు. మనం సబ్‌మిట్ చేసిన రిపోర్టులోని పాయింట్లను వాళ్లు అబ్జర్వ్ చేశారు. 1998 మార్చి నాటికి ఈ పని పూర్తి అవుతుంది. దీనికి 14 వందల కోట్లు అవసరం అవుతుంది. ఏది ఏమయినప్పటికి మార్చి 1998 నాటకు ఈ కృష్ణా వాటర్‌కు సంబంధించిన పని పూర్తి అవుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అమానుల్లాఖాన్‌గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, ఈ ప్రశ్న ఫైనాన్స్ మినిస్టర్‌గారికి సంబంధించినది. జి.ఓ.నెం. 214 కు సంబంధించి అమెండ్‌మెంట్స్ చేయాలని లాస్ట్ సెషన్‌లో చాలా సార్లు రెయిజ్ చేశాను. ఈ జి.ఓ. ప్రకారం గవర్నమెంట్ ఎంప్లాయికి అయిదు సంవత్సరాల సర్వీసుంటే అబ్రాడ్‌కు వెళ్ళి అక్కడ పనిచేసుకోవచ్చని వుంది. లాస్ట్ బడ్జెట్ సెషన్‌లో ఫైనాన్స్ మినిస్టర్‌గారిని ఈ అయిదు సంవత్సరాలను రెండు సంవత్సరాలుగా మార్చాలని కోరగా, అందుకు ఆయన అస్యూరెన్స్ యిచ్చారు. ఈ విషయానికి సంబంధించి ఎంప్లాయీస్ ప్రతిసారి సెక్రటేరియట్‌లోని జి.ఎ.డి. వెళ్లాలంటే వాళ్లు చాలా యిబ్బంది పడుతున్నారు. అలా కాకుండా దీనికి సంబంధించిన విషయాలన్నింటినీ కన్‌సర్న్ డిపార్టుమెంట్‌కు గాని హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌కు గాని ఎన్‌ట్రస్ట్ చేస్తే బాగుంటుంది. అమెండ్‌మెంట్ చేస్తామని ఒక సంవత్సరం క్రితం చెప్పారు. యిప్పటివరకు చేయలేదు. 5 సంవత్సరాలకు బదులు 2 సంవత్సరాలు చేసి దీన్ని గట్టిగా యింప్లిమెంట్ చేయాలని ఫైనాన్స్ మినిస్టర్‌గారికి మీ ద్వారా మనవి చేస్తున్నాను.

**Sri T. Devender Goud:-** Sorry, Sir. Let him repeat.

**శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:-** మేమంటే అంత ఈజీగా తీసుకుంటారా సార్!

**Sri P. Ashok Gajapathi Raju:-** Sir, we thought that he was talking about drinking water in the Twin Cities. I am not sleeping. I am going through the telecasting matter of the proceedings and the rules governing it.

**Sri Mohd. Amanullah Khan:-** I have asked the Government through you, Sir.

**Sri P Ashok Gajapathi Raju:-** I do not understand what he is talking

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-** అమానుల్లాఖాన్‌గారు. మరొకసారి చెప్పండి.

**శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:-** వినండి అధ్యక్షా, మీ ద్వారా ఫైనాన్స్ మినిష్టర్ గారిని అడుగుతున్నాను. జి.ఓ.నెం. 214లో గవర్నమెంట్ ఎంప్లాయీస్ అబ్రాడ్‌కు పోవడానికి పర్మిషన్ యిచ్చారు. అయితే కనీసం అయిదు సంవత్సరాల సర్వీసు పుటప్ చేసి వుండాలని అన్నారు. అయిదు సంవత్సరాల బదులుగా రెండు సంవత్సరాలు పెట్టండని నేను లాస్ట్ బడ్జెట్ సెషన్‌లో ఫైనాన్స్ మినిష్టర్‌గారిని అడిగాను. అందుకు ఆయన ఎస్యూరెన్స్ యిచ్చారు. అయితే ఇంతవరకు దాన్ని యింప్లిమెంట్ చేయలేదు. అంతేగాకుండా పర్మిషన్ కోసం ప్రతిసారి సెక్రటేరియట్‌లో జిఎడికి వెళ్లాలంటే ఎంప్లాయీస్ యిబ్బంది పడుతున్నారు. కాబట్టి ఈ విషయాలన్నింటిని కన్‌సర్న్ డిపార్టుమెంట్‌కు గాని, హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటుకు గాని ఎన్‌ట్రస్ట్ చేస్తే బాగుంటుంది. పోయిన బడ్జెట్ సమావేశాలలో అమెండ్‌మెంట్ గురించి వాళ్లు ఒప్పుకున్నారు. 5 సంవత్సరాలకు బదులు రోండు సంవత్సరాలు చేస్తామని చెప్పారు. అయితే వాళ్లు యింప్లిమెంట్ చేయలేదు. కాబట్టి యిప్పడైనా ఆర్డర్స్ పాస్ చేసి యింప్లిమెంట్ చేయాలని· మీ ద్వారా ఫైనాన్స్ మినిష్టర్‌గారిని కోరుతున్నాను.

**Sri P. Ashok Gajapathi Raju:-** Mr Deputy Speaker, Sir, this Government has permited employees to work abroad after taking permission from the Government. We feel that it is necessary for the concerned employee to take the permission of the Government Primarily, the Government Servant is supposed to serve the people of the State. He has asked for change in the guidelines given already. He has made a suggestion that there should be change in the guidelines We will look into it

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- నో సార్. లాస్ట్ యియర్ వాళ్లు ఒప్పుకున్నారు. అయిదు సంవత్సరాలకు బదులు రెండు సంవత్సరాలు చేస్తామని కూడా ఒప్పుకున్నారు. జిఏడి విషయం గురించి కూడా వాళ్లు అగ్రీ అయ్యారు. లాస్ట్ యియర్ బడ్జెట్ సెషన్‌లో వాళ్లు ఎస్యూరెన్స్ యిచ్చారు. ఆల్‌రెడీ దె హేవ్ అగ్రీడ్ ఆన్ ది ఫ్లోర్ ఆఫ్ ది హౌస్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చేస్తామని చెప్పారు కదా. దయచేసి కూర్చోండి.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- నో సార్. మినిష్టర్‌గారు సరిగా సమాధానం చెప్పడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చెబుతున్నారు కదా. ప్రతిదానికి సమాధానం కావాలంటే ఎలా? ఐ యామ్ వేరీ సారీ. దయచేసి కూర్చోండి.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- పోయిన బడ్జెట్ సెషన్‌లో వాళ్లు ఒప్పుకున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏమండీ ఫైనాన్స్ మినిష్టర్‌గారూ, ఎస్యూరెన్స్ యిచ్చారా?

**Sri P. Ashok Gajapathi Raju:-** If he does not want us to look into it, we will not look into it The thing is that we have given certain guidelines. According to the guidelines permissions are being given. He is asking us to change the guidelines He said that the concerned Head of the Department should give permission. This is the suggestion. Basically, a Government Servant is supposed to serve the people of the State. So, fundamentally, we are not encouraging the people to serve any other country. He says that there is a problem However, we do not object the Government Servants going abroad

*12.00 ని.* We do not object to Government Servant's going abroad provided certain conditions are satisfied We would like those conditions to be satisfied Sir, he is talking of periods of stay abroad. O K., we will look into it

**Sri Asaduddin Owaisi (Charminar):-** Speaker Sir, on 7th July, 1997, a news item was published in all the newspapers This was regarding a review meeting held by the Hon'ble Chief Minister to address the problems of the minorities. Sir, in that it was stated that the Government was going to introduce a Bill to confer statutory powers on the Minorities Commission This was promised by the Hon'ble Chief Minister I have various paper cuttings of the newspapers, in which the Hon'ble Chief Minister was reported to have promised that in this Assembly

Session a Bill would be brought to confer statutory powers on Minoritie Commission. Now I want to know what steps the Government is goin to take to bring the Bill. Secondly, the Minorities Commission, as of nov has no existence and it has no offices of its own. There is no Chairmar and office of its own. I want to know whether this is only an empt promise or whether something is going to come out of it and whethe the Government is going to bring the Bill in this Session or not.

Sir, the Hon'ble Chief Minister also said that on the lines of DWACRA a scheme for the benefit of minority women in urban areas has beer started for implementation by the Woman and Child Welfare Department I want to know whether that scheme is only on paper, and whether this is only an empty promise. We want to see it in flesh and blood

Sir, in the last Budget Session, on the Bill for giving powers to the Wakf Board, the Hon'ble Minister concerned was directed to convene a meeting with us. I want the Government to convene a meeting.

I request that the Bill be brought in this Session I am sending the paper cuttings to you, Sir.

**Sri Basheeruddin Babu Khan:-** Sir, on the issues raised by the Hon'ble Member, i.e , A P. State Wakf Bill as well as giving statutory powers to the Minorities Commission, I will certainly bring this to the notice of the Hon'ble Chief Minister and see that the Bill is brought before this House

**Sri Asaduddin Owaisi:-** Sir, last time we requested the Government to convene a meeting

**Sri Basheeruddin Babu Khan:-** Sir, the Chief Minister has assured the Hon'ble Members that he would call the Muslim Members to consider the Wakf Bill. I will again bring this to the notice of the Hon'ble Chief Minister, who will certainly call them before introducing the Bill.

**Sri Asaduddin Owaisi:-** The Minorities Commission Bill is ready. Let it be brought before this House. The Commission has no existence at all.

**Sri Basheeruddin Babu Khan:-** The Minorities Commission is in existence Only the Chairman is not there. It has its own office. There is staff and everybody. Only the Chairman is not there.

**శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-** అధ్యక్షా, ముందు ఈ శాసన సభలో మా హక్కులను కాపాడి మాకు న్యాయం చేయడం ద్వారా ఏడు కోట్ల ఆంధ్రులకు న్యాయం చేయాలని మిమ్ములను కోరుతున్నాను. ఎందుకంటే ఏ

ప్రభుత్వంలోనూ లేని విధంగా ఈ ప్రభుత్వంలో జరుగుతున్నటువంటి ప్రత్యేక సమావేశాల గురించి చెప్పవలసిన అవసరం ఉంది. బడ్జెట్ సమావేశాలలో బడ్జెట్ ఉండదు, వర్షాకాల సమావేశాలలో వర్షాలు వుండవు. ఇక ఏమైనా సమస్యల మీద మీకు నోటీసు ఇస్తే నోటీసుకు ఇప్పుడు టైం కాదు అంటారు. జీరో అవర్‌లో మాట్లాడితే ఇది జీరో అవర్ అంటారు. రోగం వచ్చి జనం చనిపోతున్నారు. నిన్నటికి ఈ రోజుకు ఇద్దరు చనిపోయారు. దానిమీద మాట్లాడదామంటే వైద్య శాఖా మంత్రిగారు రాలేదు అంటారు. ఈ విధంగా సమస్యలన్నీ డైవర్ట్ అయిపోతోంటే ప్రజా సమస్యల పరిష్కారం ఎప్పుడు జరుగుతుంది?...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సబ్జక్ట్ మీద మాట్లాడండి.....

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సబ్జెక్ట్ మీదే మాట్లాడుతున్నాను. పోయినసారి సమావేశాలలో బంజారాహిల్స్ లోని రోడ్ నెం. 3లో వున్న భూమి మీద వివాదం వచ్చింది. దానిమీద స్పీకర్‌గారి సమక్షంలో అఖిలపక్ష కమిటీలో కూడా నిర్ణయం జరిగింది. అయితే ఇంపార్టెంట్ ఫైల్స్ ఏవీ సబ్మిట్ చేయలేదు. దానిమీద జుడిషియల్ ఎంక్వయిరీ వేయాలని ఆ రోజున ప్రతిపక్ష నాయకులందరూ చెప్పడం జరిగింది. అయినా దాని గురించి ప్రభుత్వం ఇదివరకు పట్టించుకోలేదు. ఈ రోజున మరొక విషయం వెలుగులోకి వచ్చింది. ఎ. సుకుమార్ రెడ్డికి సంబంధించిన భూముల మీద సైగల్ అనే వ్యక్తి అవి ప్రైవేటు భూములని కోర్టుకు వెళ్లడం జరిగింది. స్పెషల్ ఆఫీసర్ అండ్ కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, హైదరాబాదు మరియు కమీషనర్, ల్యాండ్ రిఫామ్స్ అండ్ అర్బన్ ల్యాండ్ సీలింగ్, హైదరాబాద్ వాళ్లు ఫైల్స్ ఛేంజ్ చేసుకొని చివరికి ఏం చెప్పారంటే అవి నిజంగా ప్రైవేటు భూములని అంటూ అవి ప్రైవేటు భూములన్న వాదాన్ని సమర్థించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ పరిస్థితులలో అసలు దీని వెనక ఏ వెయిన్ వ్యక్తి వుండి నడిపిస్తున్నారో తెలుసుకోవలసిన అవసరం ఉంది. గతంలో ముఖ్యమంత్రి గారి మీది ఆరోపణలు చేయడం జరిగింది. దానిమీద సరైన ఎంక్వయిరీ వేయలేదు. ఈ రకంగా అవినీతిని మరింతగా పెంచుకుంటుపోవడం తప్ప దానికి సరైన సంజాయిషీ ఇవ్వకపోతే అది ముఖ్యమంత్రిగారికి మరింత ప్రమాదం అన్న విషయం కూడా మరిచిపో తున్నారు. అసలు ముఖ్యమంత్రిగారు ఫైల్‌మీద సంతకం పెట్టినప్పుడు, దానికి శిక్షా బాధ్యులు అయినప్పుడు దానిమీద ఏం చర్య తీసుకొన్నారు? జుడిషియల్ ఎంక్వయిరీ వేయకపోతే లోకాయుక్తచే సి.ఎం. మీద ఏ విధంగా విచారణకు ఆదేశం తీసుకొంటారు? అందువల్ల ఎంక్వయిరీ వేసి వుంటే సి.ఎం. గారు బాధ్యులో, కాదో ఈ రోజు విచారణకు వచ్చి వుండేది. ఇంతవరకూ దీనిపై బాధ్యత తీసుకోలేదు కనుక ఇప్పుడైనా ప్రభుత్వం బాధ్యత తీసుకొంటుందన్న నమ్మకం మాకు లేదు. అందువల్ల అవినీతి విధానాలను అరికట్టడానికి ప్రభుత్వం

చిత్తశుద్ధితో తీసుకునే చర్యలు ఏమిటని మేము గట్టిగా అడుగుతున్నాం...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బంజారాహిల్స్ భూమి విషయంలో స్పీకర్‌గారి ఛాంబర్‌లో వారి సమక్షంలో మీటింగ్ జరిగింది. మంత్రిగారు వచ్చారు, నేను వచ్చాను, మీరు వచ్చారు, అందరూ వచ్చారు, డిస్కషన్ జరిగింది.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- స్పీకర్‌గారి ఛాంబర్‌లో మీటింగ్ జరిగినప్పుడు ఎ.సి.బి. ఎంక్వయిరీ వేస్తున్నామన్నారు. ఆ ఎంక్వయిరీ ఫైల్స్ సబ్మిట్ చేయలేదు, ఇంపార్టెంట్ ఫైల్స్ తారుమారు అయిపోయిన దానిమీద ప్రభుత్వం ఇంతవరకూ ఎందుకు స్పందించలేకపోయింది?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, మొదట హౌస్ ఫంక్షనింగ్ గురించి వారు మీ దృష్టికి తెచ్చారు. అసెంబ్లీ అన్నప్పుడు రూల్స్ ఉంటాయి, ఒక ప్రొసీజర్ వుంది, పద్ధతి వుంది. ఆ విధంగానే నడుస్తోందని మేము అనుకొంటున్నాం. ఆమెకు అర్థం కాకపోతే మేము ఏమీ చెప్పలేం, అది తమరు చెప్పింది అధ్యక్షా. ఇక రెండవది రోడ్ నెం. 3 భూమి విషయం వారు చెప్పారు. మీ ముందు ఫైల్స్ పెడతమన్నాం. గత సెషన్లో ఆ ప్రకారం ఫైల్స ఇవ్వడం జరిగింది. వారు కూడా వచ్చి చూశారు. ఇంకా ఏమైనా కొత్త విషయం వారు కనుక్కొంటే చెప్పమనండి. అంతేతప్ప ఏమీ చూడలేదని చాలా అన్యాయంగా ఆమె మాట్లాడుతున్నారు. దానికి తమరే జవాబు చెప్పాలి...

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సత్యనారాయణగారు వచ్చారు, వారిని చెప్పమనండి, తప్పుదారి పట్టిస్తున్నారు.

***12.10* మ.** సభను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇది చాలా అన్యాయం. ప్రతిపక్షనాయకులున్నారు - వారిని చెప్పమనండి?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- మీ అధ్వర్యంలో జరిగింది. (డెప్యూటీ స్పీకరు గారినుద్దేశించి)

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. చిట్టినాయుడు:- విశాఖపట్నం జిల్లాలో....

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- మా గౌరవాన్ని కాపాడాలి. ఎన్నో సమావేశాలు దాటిపోతున్నాయి కాని చర్య తీసుకోవడం లేదు. యిది న్యాయం కాదు. ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నది. మీరు న్యాయం చేయండి? ముఖ్యమంత్రిగారు అవినీతి పనులు చేస్తుంటే, సపోర్టు చేస్తారా సార్ ఏలేరు స్కామ్ నుంచి బంజారాహిల్స్ లాంటి కుంభకోణాలు జరుగుతున్నాయి. ఒకటి కూడా ఎంక్వయిరీ చేయలేకపోతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇది జీరో అవర్ అండి... కూర్చోండి ప్లీజ్... Nothing should go on record.

(ఇంటర్ప్షన్స్)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- వెంటనే జుడిషియల్ ఎంక్వయిరీ చేయమనండి? ఆన్సర్ చెప్పమనండి? ఫైలు మీద సంతకం పెట్టిన ముఖ్యమంత్రిగారిని జవాబు చెప్పమనండి? (ఇంటర్ప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్‌లో ఆన్సర్ రాదు. మంత్రిగారు క్లియర్‌గా చెప్పారు కదా? నేను కూడా వున్నాను. మీరు కూర్చోండమ్మా....

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సమాధానం చెప్పమనండి! ఇది తీవ్రమైన విషయం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు నోటీసు యివ్వండి?

శ్రీ కె. చిట్టినాయుడు:- అధ్యక్షా..

(ఇంటర్ప్షన్స్)

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి:- గవర్నమెంటు ఏమి చర్య తీసుకుంటుంది? సమాధానం ఎచ్చేవరకు నేను కూర్చోను. లోకాయుక్తకు అప్పచెప్పి చర్య తీసుకోవాలి. ప్రభుత్వం ఏమి చేస్తున్నది. ఎంక్వయిరీ వేస్తామని చెప్పండి?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- ఫంక్షనింగు ఆఫ్ లెజిస్లేచరుకు సంబంధించింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు మెన్షన్ చేశారు, మంత్రిగారు రిప్లయి ఇచ్చారు కదా విద్యాసాగరరావుగారూ?....

(ఇంటర్ప్షన్స్)

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- మీరు నిర్ణయం తీసుకోండి సార్...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను నిర్ణయం తీసుకోనండి?...

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- యీ విషయం అంత ఈజీగా వదిలి వేయవద్దు సార్..

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ప్రతిపక్షనాయకులు అంటావున్నారు. ఫైల్స్ సరిగా సబ్‌మిట్ చేయలేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ప్రభుత్వాన్ని ఆన్సర్ చెప్పమనండి?

(ఇంటర్ప్షన్స్)

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- సబ్జెక్టు అంతా తమరికి తెలిసిందే.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సమాధానం ఏమి చెప్పారండి? ప్రజలు హర్షిస్తారనుకుంటున్నారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి?....

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ప్రభుత్వం రోజు రోజుకు అవినీతిలో కూరుకుపోతున్నది. ప్రజాధనం యీ విధంగా దుర్వినియోగం చేస్తున్నది.

**Sri Ch. Vidyasagar Rao:-** Sir, we were present on that day...

**Sri P. Ashok Gajapathi Raju:-** Sir, some legislature procedures are sought to be raised... There was an issued before this House for which a House Committee was appointed, whcih you chaired. Now what the House Committee does is not within the purview of the Government. If there is anything, they may kindly bring it to the notice of the House Committee.

(Interruptions)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- హౌసు కమిటి లేదండి? స్పీకరుగారి సమక్షంలోనే మాట్లాడడం జరిగింది. ఆ రోజు ఫైల్సు సబ్‌మిట్ చేయలేదు. తరువాత ఇస్తామన్నారు. కాని గవర్నమెంటు పట్టించుకోలేదు. ఇదిగో అధారాలున్నాయి (పేపర్లు చూపుతారు.) గవర్నమెంటు బాధ్యత వహించవలసి వుంది.

**Sri P. Ashok Gajapathi Raju:-** Sir, I stand corrected. There is no House Committee. The matter was brought before you. I stand corrected because I did not know about that. I understand that the Court is also seized of the matter. So both ways things are working

(ఈ సందర్భంలో శ్రీమతి లక్ష్మీపార్వతి గారు పోడియంలోకి వచ్చి డెప్యూటీ స్పీకరుగారి ప్రక్కన నిల్చుని ఉన్నారు)

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. చిట్టినాయుడు:- ఇది సెకండరీ ఎడ్యుకేషన్ శాఖమంత్రిగారికి సంబంధించిన విషయం. పాడేరు నియోజకవర్గంలో...

(ఇంటరప్షన్స్)

9వ తరగతి నుండి 10వ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేయాలి. జూనియర్ కళాశాల 1995-96 సంవత్సరంలో శాంక్షన్ చేస్తూ జీవో ఇచ్చారు. అది ఇంతవరకు అమలు చేయలేదు. మా గిరిజనులకోసం అమలు చేయాలని కోరుచున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- జుడిషియల్ ఎంక్వయిరీ వేయాలి.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- 9-10 తరగతివరకు అప్‌గ్రేడేషన్ కోసం కాకినాడు ఆర్ జెడి సరైన నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారు నిర్ణయాలు తీసుకుంటారని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- హౌస్ ఆర్డర్‌లో లేదు సార్....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు చెప్పనవసరం లేదు - కూర్చోండి..

(ఈ సందర్భంలో శ్రీ హెచ్. అప్పయ్య దొర కూడా పోడియంలోకి వచ్చారు. ఆయనతో పాటు శ్రీ టి.ఎన్.ఎల్. నాయకర్, శ్రీ మధుసూధనాచారిగారు కూడా వచ్చారు.)

(ఇంటరప్షన్స్)

12.20 ఉ. శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- జీరో అవర్‌లో మాట్లాడనివ్వరు. నోటీస్ ఇస్తే పర్మిషన్ ఇవ్వరు. ఎట్లా?

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి):- జీరో అవర్‌లో వారి వ్యూ చెప్పాలి. సమస్య రెయిజ్ చెయ్యాలి. జీరో అవర్ అంటే ఏమిటి అనేది ముందు మీరు రూలింగ్ ఇవ్వండి అధ్యక్షా.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- అధ్యక్షా, సభను అశోక్ గజపతిరాజుగారు ఇచ్చిన సమాధానంలో మిస్‌గైడ్ వేశారు. క్లారిఫై చెయ్యమనండి. హౌస్ కమిటీ కాదు అది. కోర్టులో లేదు.

(ఇంటరప్షన్స్)

క్లారిఫై చెయ్యమనండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ప్రభుత్వాన్ని సమాధానం చెప్పమనండి. ప్రభుత్వం నుంచి స్పష్టంగా రాలేదు. ఎంక్వయిరీ వెయ్యలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఒక్క అవకాశం ఇవ్వండి. Sir, I cannot speak without mike. I want to make an appeal to the House, Please provide me mike facility.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, ఒక్క విషయం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లక్ష్మీపార్వతి గారూ, వెళ్లి కూర్చోండి. డిమాండ్ చేస్తే ఎట్లా? విద్యాసాగర రావుగారూ మీరు చెప్పండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఒకటి చాలా స్పష్టంగా ఉంది. శ్రీమతి లక్ష్మీపార్వతి గారు అన్నది శాసన సభలో ఒకసారి వచ్చిన అంశం యొక్క

పురోగతి ఏమిటి అని అడిగారు. సమాధానం చెప్పమనండి. కూర్చుంటారు. ఇది హౌస్ కమిటీలో ఉందని పొరపాటుగా చెప్పారు. కోర్టులో ఉంది అన్నారు. ఇది ఇంకొక పొరపాటు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మెంబర్స్ కూడా శాటిస్‌ఫై కావాలి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు:- సరైన సమాధానం చెప్పకపోతే ఎట్లా శాటిస్‌ఫై అవుతారు, శాసన సభలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఏ విధంగా కూర్చుని చేసిన నిర్ణయాలకు సంబంధించి చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అన్ని రాజకీయ పార్టీలు స్పష్టంగా చెప్పాయి. ఇందులో పొరపాటు జరిగింది. అధికారులమీద యాక్షన్ తీసుకోమంటే ఇంత వరకూ తీసుకోలేదు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ అన్నారు. ఇంతవరకూ లేదు. ముఖ్యమంత్రి గారిని కూడా లోకాయుక్తా పరిధిలోకి తెచ్చి, చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దాని మీదా ఏమీ లేదు. దీనికి సమాధానం చెప్పమనండి. ఏమీ లేదు సమాధానం అంటే ఎట్లా! ఇది శాసన సభ. ఈ ప్రభుత్వం ఏ విధంగా ఫంక్షన్ చేస్తోంది. ప్రభుత్వం ప్రజలకు ఏ విధంగా నమ్మకం కలిగిస్తోంది అని చెప్పవలసింది పోయి, దాటవేస్తే మంచిది కాదు. ప్రభుత్వానికి మంచిది కాదు. రుజువు చేసుకోవలసిన బాధ్యత ఉంది. నీతివంతమైన ప్రభుత్వాన్ని ఇస్తామన్నారు. సరిగ్గా ఫంక్షన్ చేస్తున్నాము. చర్యలు తీసుకున్నాము అని చెప్పాలి. సమాధానంలో హౌస్ కమిటీ ఉంది అంటూ అసంపూర్తిగా చెప్పడం కాదు. చెప్పమనండి. వెంటనే వారు కూర్చుంటారు. లక్ష్మీపార్వతి గారూ, వచ్చి కూర్చోండి.

(శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి తమ స్థానంలోకి వచ్చి కూర్చున్నారు.)

(శ్రీ హెచ్. అప్పయ్య దొర, శ్రీ టి.ఎస్.ఎన్. నాయకర్, శ్రీ మధుసూధనాచారి తమ స్థానాలకు వెళ్లారు.)

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- మేము ఒక తప్పు చేసిన మాట వాస్తవం. హౌస్ కమిటీ అని చెప్పాను. తప్పు చెప్పామని తెలిసిన వెంటనే లేచి, I corrected myself. I know that Sri Vidyasagar Rao Garu also made certain mistakes. It do happen in a Parliamentary Democracy..

**Sri Ch. Vidyasagara Rao:-** If you are not able to point out my mistake, how can you say that I committed a mistake?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- యాక్సెప్ట్ చేసిన తరువాత ..... there is no reason why we should make it a big issue. But it this is going to be Parliamentary Democracy, I have no objection, for that. But I certainly know where it is going to fall. Sir, the issue is very simple. An allegation was raised on the Floor of the House and concerned files were placed at

the disposal of the Hon'ble Speaker. Some Members raised objections and some have gone to Court. Now, the Court is looking into that. This Government is not going to shield any one. As a matter of fact, there is no reason to shiled anybody. But we are certainly against to the practice of Floor Leaders rushing to the Podium. That is not an accepted Parliamentary Practice. No Member have a right to rush to the podium and argue with the Chair, and go on filibustering the House. That is my appeal.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కాశిరెడ్డిగారూ చెప్పండి.

(ఇంటరప్షన్)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- లేదు అధ్యక్షా, ఆన్సర్ రాలేదు. డెమోక్రసి గురించి మంత్రిగారు చెబుతున్నారు. ఇది డెమోక్రసీనా? ప్రభుత్వమే అవినీతికి పాల్పడుతున్నది. ప్రజాధనం దుర్వినియోగం చేస్తోంది అనే అంశం వస్తే సమాధానం చెప్పవలసిన అవసరం లేదా?

(ఇంటరప్షన్స్)

సర్, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని చెబుతున్నారు వారు. ఇది పూర్తిగా ప్రజాస్వామ్య వ్యతిరేకమైన చర్య కాదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి. కాశిరెడ్డిగారికి ఇచ్చాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ప్రభుత్వ భూములను ప్రయివేటు భూములుగా మారుస్తున్నారు. ఎంక్వయిరీ వేస్తారా, లేదా? ముఖ్యమంత్రిగారే స్వయంగా ఫైల్ మీద సంతకం పెట్టారు.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి:- అధికారుల మీద చర్య తీసుకోమని మేము చెప్పాము కదా? ఎవరెవరికి సంబంధం ఉందో వారి మీద చర్య తీసుకోమని వ్రాశాము కదా? గవర్నమెంట్ ఇంతవరకూ ఎందుకు చర్య తీసుకోలేదు? కోర్టుకు పోయిన సమస్య వేరు. ఇద్దరు ఎం.ఎల్.ఎలు కోర్టుకు పోయారు. ఆ సబ్జెక్ట్ వేరు. ఇందులో ఇన్‌వాల్వ్ అయిన వారి పేర్లతో సహా మేము వ్రాశాము. ఆ అధికారులమీద చర్య తీసుకోమని వ్రాశాము. అధికారుల మీద చర్య తీసుకునే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దాని మీద ఏం చర్య తీసుకున్నారో చెప్పమనండి.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- జీరో అవర్‌లో మెన్షన్ ఇది. నిజంగానే సమాధానం కావాలంటే నోటీస్ ఇవ్వమనండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నోటీసు ఇచ్చాము.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- పోడియం వద్దకు వెళ్లడం... is this the way to express our view point There are some other ways to do the same. We can give a separate notice.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నోటీస్ ఇస్తే సమాధానం ఇవ్వరు. జీరో అవర్ అంటారు. న్యాయం ఉందా? గవర్నమెంట్ స్పష్టంగా సమాధానం ఇవ్వాలి. నోటీస్‌కి సమాధానం రాలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు నోటీస్ ఇవ్వండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- గవర్నమెంట్ నుంచి ఇప్పుడే మాకు సమాధానం కావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్‌లో సమాధానం వెంటనే రాదు. రూల్స్ తెలుసుకోండి.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఆ రోజున ప్రతిపక్ష నాయకులు అందరూ చెప్పారు. వెంటనే ఎంక్వయిరీ వేసి, సంబంధిత అధికారుల మీద చట్టపరంగా చర్య తీసుకోమని చెప్పారు.

(ఇంటరప్షన్)

శ్రీ ఎం. కాశిరెడ్డి:- అధ్యక్షా, సెకెండరీ ఎడ్యూకేషన్‌కి సంబంధించినది. ఇది చాలా ముఖ్యమైనది. జూన్ ఆఖరుకు ప్రకాశం జిల్లాలో 600 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి, పాఠశాలలు తెరిచారు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సర్. ఇది పూర్తిగా అన్యాయం. సమాధానం చెప్పమనండి.

(ఇంటరప్షన్)

స్పష్టంగా హామీ ఇచ్చేవరకూ విడిచిపెట్టేది లేదు. ప్రభుత్వం స్పష్టంగా హామీ ఇవ్వాలి. ముఖ్యమంత్రిగారి మీదనే వచ్చింది. అటువంటప్పుడు జ్యుడిషియల్ ఎంక్వయిరీ వెయ్యాలి.

(అంతరాయం)

*12.30 మ.* మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- స్టాప్ ది రన్నింగ్ కామెంటరీ.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:- సర్. ఈ ఇస్యూ మన గౌరవ శాసన సభ్యులే ఇద్దరు హైకోర్టులో కేసు వేశారు. హైకోర్టులో నడుస్తున్నది. అసెంబ్లీలో ఆ విషయం ప్రస్తావించడం సబ్‌జుడీస్ అవుతుంది. హైకోర్టులో ఆ మ్యాటర్ నడుస్తూ ఉంది కనుక దాని విషయం హౌస్‌లో ప్రస్తావించ వద్దని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ప్రభుత్వం తరపున ఏమీ తెలియనట్లు మాట్లాడుతున్నారు. శాసన సభను పూర్తిగా తప్పు దోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నది.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రభుత్వం తప్పు చేసిందని చెప్పడానికి మీరెవరు? హూ ఆర్ యు?

శ్రీ ఎం. కాశిరెడ్డి:- జీరో అవర్ ఉద్దేశ్యం ఏమిటి? జీరో అవర్‌ని దుర్వినియోగం చేస్తున్నారు. జీరో అవర్ రద్దు చేయండి. గొడవ లేకుండా పోతుంది. టైం వేస్ట్ కాకుండా ఉంటుంది.

శ్రీ పి. రామస్వామి:- ఈ హౌస్‌లో ప్రభుత్వం పైన ఎలాంటి ఎలిగేషన్స్ చేయవద్దని రూలింగ్ ఇచ్చేయండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సర్....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లక్ష్మీ పార్వతిగారు ఏమి మాటాడినా రికార్డులోకి పోదు. ఏమిటమ్మా ఇది? బయటకు పోయి చూసుకోండి. నాట్ హియర్. అసెంబ్లీ రన్ చేయాలా, వద్దా? మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడానికి ఉన్నదా, అసెంబ్లీ. ఇదేమయినా పబ్లిక్ ఇష్యూనా? రామస్వామి గారు ప్రతి దానికి మీరెందుకు లేస్తారు. కూర్చోండి. నా నోటీసు లేకుండా మీరు మాట్లాడడానికి లేదు.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:- అధ్యక్షా, మీ సమక్షంలో పెట్టించండి. హైకోర్టు స్టే ఏమయినా ఇచ్చిందా? ఎలాంటి చర్య తీసుకోవద్దని అన్నదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విఠల్ రెడ్డి గారూ కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ ఎమ్, కాశిరెడ్డి:- ప్రతిసారి మా హక్కులకు భంగం కలుగజేస్తున్నారు. వారు మాట్లాడేటప్పుడు కూడా మేము పదే పదే అడ్డుపడతాము. మాకు వచ్చే అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకోనివ్వడం లేదు. దుర్వినియోగం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో 600 టీచర్ల పోస్టులు ఖాళీగా ఉండి అప్ ల్యాండ్ ఏరియాలో, వెనుకబడిన ప్రాంతాలలో చాలా ఖాళీలున్నాయి.

(అంతరాయం)

(శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి తమకు సమాధానం కావాలంటూ స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు అక్కడే నిలబడి మాట్లాడసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఏమి మాట్లాడినా రికార్డులలోకి పోదు.

(అంతరాయం)

రామారావు గారు ఇలా బిహేవ్ చేయలేదు. మీరు రామారావు గారి వైఫ్‌గా బిహేవ్ చేయండి.

(అంతరాయం)

శ్రీ ఎం. కాశిరెడ్డి:- స్పీకర్ గారిని డైరెక్ట్ చేసే రైట్ ఎవరికీ లేదు. చైర్‌కి ఆ వాల్యూ ఉంది.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- సర్. ఏదయినా ఉంటే వారు అడగడం, విషయాన్ని తెలుసుకోవడానికి ఏమీ తప్పలేదు.

There is nothing wrong in asking for information and there are specific ways to get information If that is done, information will be placed before the House. There will be no problem at all. This Government is not going to shield anybody. But if the Members is bent upon filibustering and go on obstructing the procedings of the House, then it is difficult to transact the business It is against the ethics of Parliamentary Democracy.

**Sri Ch. Vidyasagar Rao:-** Concealing of information also does not come under Parliamentary Democracy.

**Sri P. Ashoka Gajapathi Raju:-** It is a Zero Hour mention If you are really serious about knowing the information, you can come under a different from You can give a separate notice. But the Member cannot go on stalling the proceedings of the House. If this is the case, then we have powers tot direct and take action.

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇప్పుడు జీరో అవర్‌లో అంశం కాదు. ప్రభుత్వ పని తీరుకు సంబంధించిన అంశం.

(Interruptions)

**Sri P. Ashoka Gajapathi Raju:-** That is exactly what I mean to say. There are some rules within which we function. You can obtain information by giving a separate notice. But not like this.

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- (శ్రీమతి లక్ష్మీపార్వతిని ఉద్దేశించి) ప్లీజ్ టేక్ యువర్ సీట్.

(అంతరాయం)

లక్ష్మీపార్వతిగారు మాట్లాడినది ఏమీ రికార్డులలోకి పోదు. మీరు నోటీసు ఇచ్చారా?

ఇచ్చి ఉంటే నేను స్పీకర్ గారితో మాట్లాడతాను. మీరు వెళ్లి మీ స్థానంలో కూర్చోండి. అంతే కాని టైం అంతా ఇలా వేస్ట్ చేస్తే ఎలా?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- (పోడియం వద్ద నుంచి) మీరు హామీ ఇవ్వండి నేను వెళ్లి కూర్చుంటాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు వెళ్లి కూర్చోండి. కూర్చుని అక్కడ నుండి మాట్లాడండి. అంతేకాని ఇది డయాస్ కాదు. ఇటీజ్ నాట్ పబ్లిక్ ప్లాట్‌ఫారమ్.

**Sri P. Ramaswamy:-** Sir, the Government is not in a co-operative mood. In the Floor Leaders meeting an assurance was given to initiate action against the concerned officers. But in the mena-while the Govenrment is issuing G.O.s. So far no action has been taken. Now, the concerned Minister says that as the case reffered to High Court, the Government is not able to comment on the issue. Sir, I will ask does the High Court instructed the Government not to take action against the concerned officials.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ రామస్వామిగారూ మీరు కూర్చోండి. మీరు కోప్పడితేఎలా?

(శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి పోడియం వద్ద నిలబడి మాట్లాడసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఇక్కడ నిలబడి మాట్లాడినది ఏదీ రికార్డులలోకి రాదు. మీరు మంత్రి గారితో బయట చెప్పుకోండి.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:- ఏమిటమ్మా ఇది? మీరు అక్కడ నిలబడి ఉపన్యాసం ఇచ్చేది ఏమిటి? ఇది మంచి పద్ధతి కాదు. శాసన సభ నిబంధనలకు విరుద్ధం. మీరు వచ్చి కూర్చోండి. మంత్రిగారు సమాధానం చెబుతారు.

*12.40 మ.* మేడంని కూర్చోమని చెప్పండి. వారు సమాధానం చెబుతారు. జరిగిన విషయాలు చెబుతారు. మా ఒపీనియన్ చెబుతాము. దాని మీద చర్చ కూడా చెబుతారు. దయచేసి వారిని సీటుకు వచ్చి కూర్చోమనండి.

(శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి తమ స్థానంలోకి వచ్చి కూర్చున్నారు.)

**Sri P. Ashok Gajapathi Raju:-** Under your Chairmanship a few Floor Leaders sat and perused all the files. I understand that they also have said that certain officers were responsible for these lapses. I understand that the Hon'ble Chief Minister orders were also fleated by these officers and I also understand that one of these officers involved has been suspended in a different case.

(Interruptions)

He has been suspended in a different case but he is also involved in this case. The Hon'ble Chief Minister has referred this matter to the Anti Corruption Bureau and the report is awaited. Further, the Anti Corruption Bureau has been directed to submit its report within one month. It is also a fact that some people have gone to the court but on the other side the Government is not inactive totally. This is what I am submitting through you to this august House. I appeal to the Members that this is not the way to run the House.

**శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-** సర్, ఇది చాలా అన్యాయం. మంత్రిగారు విషయం సమగ్రంగా తెలుసుకున్నారో, లేదా? మండవ వెంకటేశ్వరరావుగారు కూడా సమావేశంలో ఉన్నారు. కేసు తప్పుదారి పట్టిస్తున్నారు.

**శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:-** నిర్ణయాల ప్రకారం గవర్నమెంట్ కొందరి మీద చర్య తీసుకుంది. సి.బి.సి.ఐ.డి కి ఇవ్వాలంటే ఇచ్చారు. విచారణ చేస్తున్నారు. ఇంతకంటే ఎక్కువ సమాధానం చెప్పవలసింది ఏమి ఉంది? ఏమీ లేదు.

**శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-** ప్రయివేటు భూములుగా వేశారు. దానికి గవర్నమెంట్ సపోర్ట్ చేస్తోంది.

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-** వేరే రకంగా రండి.

**శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-** నాకు పర్మిషన్ ఇవ్వండి. అన్యాయం జరుగుతోంది.

**శ్రీ ఎం. కాశీరెడ్డి:-** ప్రకాశం జిల్లాలో 600 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పాఠశాలలు మూతపడ్డాయి.

(ఇంటరప్షన్)

**శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-** సర్, సర్, సమాధానం చెప్పమనండి.

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-** చెప్పారు. కూర్చోండి.

**శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-** అధ్యక్షా, .....

(అధికార పక్షం నుండి తీవ్ర అంతరాయం)

**శ్రీ కె. విద్యాధరరావు:-** ఇదేమిటండి?

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-** లక్ష్మీపార్వతిగారు మాట్లాడేది రికార్డ్‌లోకి పోదు.

**శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-** ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.

(ఇంటరప్షన్)

కోర్టులో ప్రయివేటు భూములుగా వేశారు. అర్బన్ ల్యాండ్స్‌కి సంబంధించినవి ప్రయివేట్ భూములుగా నిర్ధారిస్తున్నారు. ఇది అన్యాయం.

శ్రీ ఎం. కాశిరెడ్డి:- ఇదేమిటండీ? నన్ను చెప్పనివ్వరు. నాకు అవకాశం ఇచ్చారు. మా హక్కులను వారు హరిస్తున్నారు. ఇది జీరో అవరా? జీరో డేనా? ఎట్లా?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ముఖ్యమంత్రిగారి నుండే ఇంత అవినీతి జరిగితే ఈ రాష్ట్రానికి ఎవరు న్యాయం చేస్తారు?

(అధికారపక్షం నుండి తీవ్ర అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ అంతా కూర్చోండి.

శ్రీ ఎం. కాశిరెడ్డి:- జీరో అవర్‌లో నాకు అవకాశం ఇచ్చారు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సర్, గవర్నమెంట్ యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- లేదు సర్. చెప్పమనండి, లేకపోతే ఊరుకునేదిలేదు. ప్రభుత్వం నుంచి స్పష్టంగా హామీ రావాలి. సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. పూర్తిగా అవినీతి ఆరోపణలతో కూడుకున్న ప్రభుత్వం ఈ రోజు చాలా అన్యాయం చేస్తోంది.

(ఇంటరప్షన్స్)

రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేస్తున్నారు ముఖ్యమంత్రి. దీనిమీద న్యాయం అడిగితె సమాధానం లేదా?

**Sri P. Ashok Gajapathi Raju:-** Sir, this amounts to wilful holding of this august House to ransom. I request you to seek suggestions from all the Floor Leaders to run the House in a proper way. Primarily we are here to solve the problems.

(Interruptions)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- దీనిమీద జ్యుడిషియల్ ఎంక్వయిరీ వెయ్యాలంటే వెయ్యడం లేదు. ప్రజలకు న్యాయం జరగలేదు.

(ఇంటరప్షన్)

ఏం సమాధానం వచ్చింది? ఏం చేస్తారు? సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆరు నెలలు అయింది. తవరకూ యాక్షన్ లేదు. ఈ రోజ ప్రయివేటు భూమి అని చెప్పి, అమ్మే ప్రయత్నం చేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి. ఇది పద్ధతి కాదు.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- చర్చించుకోవలసిన విషయాలు ముఖ్యమైనవి ఇంకా ఉన్నాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నాయి. వర్షాలు లేవు.

జనం చస్తున్నారు. రైతులకు పంటలు లేవు. చాలా ఇబ్బందికరంగా ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లక్ష్మీపార్వతిగారూ కూర్చోండి. మీరు ఒక్కరే మాట్లాడితే ఎట్లా?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఒక్కమాట చెబితే సరిపోతుంది. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేస్తాము సి.ఎం. మీద అని చెప్పమనండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, నాది ఒక సజెషన్. వారి పార్టీ సభ్యులు ఇంకా ముగ్గురు ఉన్నారు. వారిని ఆమెతో అయిదు నిమిషాలు ప్రక్కకు పిలిచి మాట్లాడమనండి. ఆమె ఏం కోరుతున్నారో క్లారిటీగా మాకు చెబితే, మాకు చెప్పే అవకాశం ఉంటుంది. ఆమెకే క్లారిటీ ఉండాలి. తమరి ముందు ఫైల్స్ పెట్టాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అప్పయ్యదొరగారికి అప్పుడే చెప్పాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- ఆమెతో మాట్లాడమనండి. వాస్తవంగా ఆమెకు కావలసింది ఏమిటి అనేది చెబితే చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఏమి రాజకీయం చేస్తున్నారండీ వాళ్ళు?

శ్రీ ఎం. కాశిరెడ్డి:- అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో టీచర్ పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సభా మర్యాదలేకుండా ప్రవర్తిస్తున్నారు. న్యాయం చెయ్యడం చాతకాని వారు ఈ విధంగా చెయ్యడం అన్యాయం. ఆ రోజు ఎన్.టి.ఆర్. తెలుగుదేశం పార్టీ లీడర్‌గా నేను వచ్చాను.

(అధికార పక్షం నుండి అంతరాయం)

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- విషయం అర్థం కానట్లుగా క్లారిటీ లేదని, ప్రక్కకు పోయి ఒక కన్‌క్లూజన్‌కి వస్తే జవాబు చెబుతాము అని చెప్పే పద్ధతి సరైనది కాదు. క్లారిటీ చాలా స్పష్టంగా ఉంది.

(అధికార పక్షం నుండి అంతరాయం)

రెండు యాస్పెక్ట్సు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- నేను ఒకటే అడుగుతున్నాను. దేవేందర్ గౌడ్‌గారు అర్థం చేసుకోవాలి. ఆనాడు యునానిమిటీ వచ్చింది. ఫోర్ స్పేస్ ఇండెక్స్‌కి సంబంధించి యునానిమస్ ఒపీనియన్ వచ్చింది. ఎఫ్.ఎస్.ఐ.లో

పొరపాటు జరిగింది. జి.వో. ఉండగా చేశారు కనుక వారు బాధ్యులు. బాధ్యులయిన అధికారుల ప్రిన్సిపుల్ సెక్రెటరీతో సహా వారిమీద చర్య తీసుకోవలసిన అవసరం ఉందని వచ్చింది. ఇంకా క్లారిటీ ఏమిటి? తెలుగుదేశం పార్టీకి చెందిన మండవ వెంకటేశ్వరరావుగారు ఉన్నారు. మీరు కూడా సమర్ధించారు. యాక్షన్ తీసుకోలేదు. ఇంకా క్లారిటీ ఏం కావాలి? యాక్షన్ తీసుకోకపోతే అది మీ బలహీనత అవుతుంది. దానిమీద మీరు కూర్చుని ఆలోచించండి. దేవేందర్ గౌడ్‌గారు ఉన్నారు, బి. వెంకటేశ్వరరావుగారు, విఠల్‌రెడ్డిగారు ఉన్నారు. వారిని అడగమనండి. హౌవుస్‌కి క్లారిటీ ఇవ్వమని చెప్పండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- రికార్డ్ అంతా స్పీకర్‌గారి ఛేంబర్‌లో ఉంచిన సందర్భంలో పరిశీలించి స్పాట్‌మీదకు కూడా వేళ్ళాము. యునానిమస్‌గా వచ్చింది. ఇందులో ముఖ్యమంత్రిగారు చెప్పిన దానిని వయొలేట్ చేశారు అధికారులు. వారిమీద చర్య తీసుకోలేదు. ప్రిన్సిపుల్ సెక్రెటరీతో సహా ఇన్‌వాల్వ్ అయినారు. ఎ.సి.బి ఎంక్వయిరీ వేశారు. అది ఒక భాగం.

12.50 మ. దానిమీద యాక్షన్ తీసుకొంటామనో లేదో చెప్పమనండి అయిపోతుంది. మేమందరం ఆనాడు యునానిమస్‌గా తీర్మానం చేశాం-ఇందులో ముఖ్యమంత్రికి సంబంధంలేదు, ఆయన ఆర్డర్‌ను అధికారులు వయులేట్ చేశారు. అయితే కొంతమంది హైకోర్టుకు పోయారు. దానికి, దీనికి సంబంధంలేదు. మేము కోరేది ఏమిటంటే, మీరు అధికారులమీద యాక్షన్ తీసుకొన్నారో, లేదో చెప్పండి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- సరెండర్ చేసిన భూమి ఇప్పుడు కలెక్టరు ఆధీనంలో ఉంది. మీ ఆధ్వర్యంలో మేము ఆ ప్లేస్‌ను విజిట్ చేశాం. మేమందరం డిసైడ్ చేసిన దానిమీద కాంగ్రెస్ వాళ్ళు వ్యతిరేకించారు. వారు ఇందులో సి.ఎం. ఇన్‌వాల్వ్‌మెంట్ ఉందన్నారు. మేము మాత్రం సంతృప్తిపడి, సి.ఎం.గారి ఇన్‌వాల్వ్‌మెంట్ ఏమి లేదని స్పష్టంగా చెప్పాం. అయితే అధికారులు మాత్రం, సి.ఎం. ఇచ్చిన ఆదేశాల్ని ధిక్కరించారు. కాబట్టి వెంటనే అధికారులను సస్పెండు చేయవలసిందిగా, తరువాత సిబిసిఐడి ద్వారా ఇంకా లోతుగా పోయి పరిశీలించి, విచారణ చేయమని మేము చెప్పాం. మీరు కూడ అంగీకరించారు. సి.ఎం.గారు కూడ సిబిసిఐడి ఎంక్వయిరీ వేశారు. అధికారులమీద చర్య తీసుకొంటామని సి.ఎం.గారు చెప్పారు కాబట్టి చర్యలు తీసుకొన్నారా, లేదా చెప్పండి. అది ఒకటి. రెండవది, సిబిసిఐడి ఎంక్వయిరీకి మీరు ఆర్డర్ వేశారా, లేదా? ఈ రెండు విషయాలపై మీరు సమాధానం చెప్పినట్లయితే ఇంత సభా సమయం వృధా అయ్యేదికాదు. మీరు సమాధానం స్పష్టంగా చెప్పి ఉంటే ఇంత లాంగ్ పోవలసిన అవసరం ఉండేదికాదు. మనం ఒక గంటకు ఎన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం చేస్తున్నామో దయచేసి అందరూ ఆలోచించాలి. కాబట్టి మీరు

సమాధానం చక్కగా చెప్పండి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- లెట్ మీ క్లారిఫై ఇట్ సార్. యాక్చువల్ పొజిషన్ డిస్కషన్ చేసుకోవాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్‌లో డిస్కషన్ ఏమిటండీ?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- ఇట్ ఈజ్ ది ఇష్యూ డిసైడెండ్ బిఫోర్ యు. విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లుగా, ఎఫ్.ఎస్.ఐ.కి సంబంధించి అక్కడ మిస్టేక్ జరిగింది, ముఖ్యమంత్రిగారి ఆఫీస్‌ద్వారా పోయింది. రెండవది, ఇందులో అధికారుల పాత్ర వేరు, ముఖ్యమంత్రిగారి పాత్ర వేరు. జ్యుడీషియల్ ఎంక్వయిరీ దీనిని సాల్వ్ చేస్తుంది. అయితే ఎఫ్.ఎస్.ఐ. కి సంబంధించినంతవరకు అధికారులు చాల స్పష్టంగా పొరపాటు చేశారు. భూమి లేకుండానే, భూమిని చూడకుండానే వేరే ఇళ్ళకు ఇవ్వడం జరిగింది. మీ ముందే నిర్ణయించడబడిన అంశం ఇది. అయినా చర్యలు తీసుకోలేదు. ఇది ప్రభుత్వం యొక్క పనితీరుకు సంబంధించిన అంశం కాబట్టి, మీరు స్పందించండి అని అడుగుతున్నాం. ఇంత క్లారిటీ ఉన్న తరువాత కూడ క్లారిటీ లేదంటే ఎట్లా?

**Sri P. Ashok Gajapathi Raju:-** It is a very, very simple thing. An issue was raised in this House. All the papers were placed before the Hon'ble Speaker and the same were perused by them. Some of them came to the conclusion that tthe Chief Minister is not involved and the Officers were involved in the case. The Members of the Congress Party have perused the files here and then went to the court. I am thankful that some of you have come to the conclusion that the chief Minister is not involved but the officers have violated the norms and also the Chief Minister's order You have recommended that the action has to be taken against the officers Now, one particular officer is already under suspension but not in this case. But the suspended officer is also involved here in this case. The matter has been entrusted to A.C.B , for investigation and they were directed to submit report within one month. This is what I want to submit to the House We have given clarity.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- దిస్ ఈజ్ ఓన్లీ ఎఫ్.ఎస్.ఐ. దానికి యాక్షన్ తీసుకొంటామన్నారు. ఎ.సి.బి. అనే దానిని వదిలిపెట్టండి. ఎఫ్.ఎస్.ఐ. పొరపాటు జరిగింది. ప్రిన్సిపాల్ సెక్రటరియే మెంబర్స్‌ను అపాయింట్ చేస్తాడు.

**Sri P. Ashok Gajapathi Raju:-** Nobody is going to shield anybody. The enquiry is going on.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- ఎఫ్.ఎస్.ఐ. గురించి చర్యలు అంటున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్ ఈజ్ ఓవర్.....

(అనేక మంది గౌరవ సభ్యులు అందుకు అభ్యంతరం తెలిపారు)

ఇప్పుడు 304 తీసుకొంటున్నాను....

("నో" "నో" అని అనేక మంది సభ్యులు తిరిగి అన్నారు)

(ఈ దశలో సభలోకి కాంగ్రెస్‌పార్టీ సభ్యులు ప్రవేశించారు.)

**శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-** సార్... స్పీకర్ సార్....

(శ్రీ జి. బుచ్చయ్య చౌదరి స్పీకర్ పోడియం దగ్గరకు వచ్చి జీరో అవర్‌లో తనకు అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు తరువాత తమ స్థానానికి వెళ్ళారు)

**శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (*రాజమండ్రి*):-** మాకు అవకాశం ఇవ్వకపోతే మేము ఎట్లా చెప్పకోవాలి? ఇక్కడ చెప్పకోలేకపోతే మేము ఇక ఏ ఫ్లోర్ మీదకు వెళ్ళాలి. మా హక్కుల్ని మేము కాపాడుకోవాలి. ప్రభుత్వపరంగా సరైన సమాధానం వస్తే ఇంత సేపు సభా సమయం వృధా అయ్యేది కాదు.

(ఈ దశలో శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి తిరిగి స్పీకర్ పోడియం దగ్గరకు వచ్చారు)

**శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-** స్పీకర్ సార్, గవర్నమెంట్ నుండి స్పష్టమైన హామీ ఇప్పించండి. ఒక్క మాటతో అయిపోతుంది. ఎంక్వయిరీ వేయిస్తామని చెప్పమనండి.....

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-** లేదమ్మ, జీరో అవర్ అయిపోయింది. చాల టైమ్ అయిపోయింది. 304 మీద పువ్వాడ నాగేశ్వరరావుగారు, మీరు మాట్లాడుతారా?

*1.00* మ. **శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-** ఎంక్వయిరీ వేయాలి. ఈ గవర్నమెంటు మోసం చేస్తోంది. వాళ్ళ నుంచి హామీ రావాలి. దయచేసి ఎంక్వయిరీ వేస్తామని ఒక్కమాట చెప్పమనండి.

**శ్రీ బి. వెంకటేశ్వరరావు:-** అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో పోలవరం, బుట్టాయిగూడెం....

**శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-** స్పష్టమైన హామీ యివ్వమనండి అధ్యక్షా. ఎంక్వయిరీ వేయమనండి. సభను తప్పదోవ పట్టించారు సార్.

(శ్రీ కె. హనుమంతరావు, డా. డి. శివరామ్, శ్రీ ఎం. కాశిరెడ్డిలేచి ఒక్కసారిగా అందరూ మాట్లాడటానికి ప్రయత్నించారు.)

(అంతరాయం)

**శ్రీ పి. సింగన్నదొర (*పోలవరం*):-** అధ్యక్షా, పశ్చిమగోదావరి పోలవరం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాలల్లో......

(శ్రీ హెచ్. అప్పయదొర, శ్రీ టి.ఎస్.ఎల్. నాయకర్, శ్రీ ఎస్. మధుసూదనాచారి స్పీకర్ పోడియంవద్దకు వచ్చి శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతిని తమ స్థానంలోకి వెళ్ళి కూర్చోవలసిందిగా అభ్యర్థించారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెళ్ళి కూర్చోండి. ప్లీజ్.

శ్రీ పి. సింగన్నదొర:- మా హక్కుల్ని కాపాడండి సార్. మా గిరిజనుల బాధలను చెప్పనివ్వండి.

(శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు, శ్రీ పి. రామస్వామి పోడియంవద్దకు వెళ్ళి శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతిని తమ స్థానంలోకి వెళ్ళి కూర్చోవలసిందిగా కోరారు.)

శ్రీ పి. సింగన్నదొర:- హౌసును ఆర్డర్‌లో పెట్టండి సార్. మా గిరిజనుల సమస్యలను చెప్పకోడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను సార్. మా నియోజకవర్గంలో పోలవరం, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం అని మూడు మండలాలున్నాయి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నాకు అకవాశం యివ్వండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చెప్పిందే మళ్ళీ రిపీట్ చేయడం ఎందుకండి? నేను అలవ్ చేయను. వెళ్ళి కూర్చోండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మాకు వినిపించడం లేదండి. హౌసు ఆర్డర్‌లో లేదు.

శ్రీ పి. సింగన్నదొర:- ఈ గిరిజనులు, గిరిజనేతరుల సమస్య దాదాపు 150 సంవత్సరాల నుంచి వుంది. 1917లో బ్రిటిష్ పాలకులు ఏజన్సీ ప్రాంతంలో గిరిజనుల హక్కులు కాపాఆడటానికి...

శ్రీ డి. రాజగోపాల్:- మాకు ఏమీ వినిపించడం లేదండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నాకు అవకాశం యివ్వండి. దయచేసి నన్ను

1.10 మ. రెండు నిముషాలు మాట్లాడనివ్వండి. అధ్యక్షా.... చెప్పనివ్వండి సార్..

శ్రీ పి. సింగన్నదొర:- సార్, హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సార్, నన్ను చెప్పనివ్వండి సార్.

శ్రీ పి. సింగన్నదొర:- అధ్యక్షా, మీరు మా గిరిజనుల హక్కులను పరిరక్షించాలి. తమరు హౌస్ ఆర్డర్‌లోకి తేవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నన్ను చెప్పనివ్వండి.. అధ్యక్షా...

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, దయచేసి విద్యాసాగరరావుగారిని అడగమనండి. ప్రభుత్వం వైపు నుండి వారు ఎటువంటి వివరణ కావాలని కోరుతున్నారో స్పష్టంగా చెప్పమనండి. వారు అడిగిన వివరణ ఇవ్వడానికి నేను సిద్ధంగా వున్నాను. గత సమావేశంలో ఈ ప్రస్తావన వచ్చినప్పుడు సంబంధిత రికార్డులన్నీ స్పీకర్‌గారి

ముందు పెడతామని అన్నాము. అన్న మాట ప్రకారం రికార్డులు మీముందు ఉంచాము. ఆ స్పాట్‌కు కూడా వెళ్ళి చూడమని చెప్పాము. గౌరవ సభ్యులు ఆ స్పాట్‌కు వెళ్ళి చూచి ఇందులో ముఖ్యమంత్రిగారి ప్రమేయం లేదు, కొంతమంది ఆఫీసర్స్ తప్పుచేశారు వారిమీద చర్య తీసుకోవాలని చెప్పారు. ఎ.సి.బి.కి రిఫర్ చేయాలని అడిగారు. ఒక నెలరోజుల లోపల ఎసిబి రిపోర్టు తెప్పించి సంబంధిత అధికారులు ఎవరు తప్పు చేశారో వారిపై ఖచ్చితంగా యాక్షన్ తీసుకొంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇప్పుడు దేవేందర్‌గౌడ్‌గారిని, ఆ అధికారులకు సస్పెన్షన్ ఆర్డర్లు ఇవ్వమని అడగడంలేదు. మంత్రిగారు విషయాన్ని మరొకసారి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. మీ సమక్షంలో అయిన అంశాన్ని వక్రీకరించి చెప్పడానికి వీలులేదు. ఎఫ్.ఎస్.ఐ.కి మించిన వాటికి సంబంధించిన విషయాలపై ప్రిన్సిపల్ సెక్రటరీకి అధికారం ఇస్తూ, ప్రభుత్వం జి.వో. ఇచ్చింది. దానిని అనుసరించి ప్రిన్సిపల్ సెక్రటరీ ఆ భూమి విషయంలో ఒక 8 మందిని కమిటీగా వేశారు. వారందరూ కలిసి, భూమిని చూడకుండా, ఎన్ని అభ్యంతరాలు ఉన్నా చూడకుండా ఎఫ్.ఎస్.ఐ. పర్మిషన్ ఇచ్చారు. ఆ తరువాతనే హైదరాబాదులో భూమి పెడికే అవకాశం కల్పించారు. ఇందులో ఆఫీసర్స్‌మీద యాక్షన్ తీసుకోవాలనేది ఒకటి, ముఖ్యమంత్రిగారు సంతకాలు చేసిన ఆ పేపర్లకు సంబంధించిన విషయంలో సిబిఐ చర్య తీసుకోలేరు. దీనిమీద జుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి. లేకపోతే లోకాయుక్త ముఖ్యమంత్రి పరిధిలోకి తెస్తారా లేక జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తారా? ప్రిన్సిపల్ సెక్రటరీతోపాటు సంబంధిత అధికారులమీద, ముఖ్యంగా శ్రీ మండవ వెంకటేశ్వరరావుగారు కూడా ఇందులో ఉన్నారు కాబట్టి అందరిమీద యునానిమస్‌గా యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాము. దీనిమీద మీ చర్య ఏమిటి? దీనిపై తగుచర్య ఈ రోజు తీసుకొంటారా? రేపు తీసుకొంటారా? ఈ విషయంలో ప్రజలకు ఏవిధంగా నమ్మకం కలిగిస్తారు?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సమాధానం చెప్పండి సార్.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- మాకు సమాధానం చెప్పాలి. మీ ముందే నిర్ణయం తీసుకొన్నాము, ఆల్ ఫ్లోర్ లీడర్స్ వున్నారు అని కాకుండా you have to take action You are the witness to the proceedings. You are the proper person to take action. If you fail to take action, it will reflect on you. We request you to direct the Govt.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు, మీ సమక్షంలో జరిగిన విషయానికి, తీసుకొన్న నిర్ణయానికి నాకు తెలిసినంతవరకు జుడీషియల్

ఎంక్వయిరీ అడిగినట్లు తెలియదు. ఫ్లోర్ లీడర్స్ ఆఫీసర్స్‌మీద యాక్షన్ తీసుకో వాలని చెప్పారు. దానికి మేము కట్టుబడి వున్నాము. ఎసిబికి అడిగారు. మనం ఎవరినయితే పాయింటవుట్ చేస్తున్నామో వారికి వారి అభిప్రాయం చెప్పకొనే అవకాశం కలిగించాలి. సీనియర్ ఆఫీసర్ తప్పు చేశారా లేదా అన్నప్పుడు యాక్షన్ తీసుకొనే ముందు వారికి సమాధానం చెప్పే అవకాశం కలిగించాలి. అదే విషయం గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఈ విషయంలో ఎలాంటి అనుమానానికి అవకాశం లేదు. పొరబాటు చేసిన వ్యక్తులమీద ఖచ్చితంగా చర్య తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా,... అధ్యక్షా...

శ్రీ పి. సింగన్నదొర:- అధ్యక్షా, గిరిజన శాసనసభ్యులు మాట్లాడుతుంటే, తోటి శాసనసభ్యులు ఎంటువంటి గౌరవం ఇస్తున్నారో తమరు చూస్తున్నారు. గిరిజన శాసనసభ్యులకు అవకాశం ఇవ్వరా?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఎఫ్.ఎస్.ఐ.మీద ముఖ్యమంత్రిగారు సంతకం పెట్టారు.

శ్రీ పి. సింగన్నదొర:- మా హక్కులను హరిస్తారా అధ్యక్షా......

(అంతరాయం)

ఒక గిరిజన శాసనసభ్యునికి అవకాశం ఇవ్వరా.. అధ్యక్షా....

(Interruptions)

**Sri P. Ashok Gajapathi Raju:-** Sir, they are not interested in the discussions regardig the people's problems. Eleven issues have been before the House.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి మీరంతా కూర్చోవాలి.... కూర్చోండి.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, హౌస్‌ను కంట్రోల్ చేయండి.

శ్రీ పి. సింగన్నదొర:- అధ్యక్షా, మా గిరిజన శాసనసభ్యుల హక్కులను పరిరక్షించండి. అధ్యక్షా...

(తెలుగుదేశం పార్టీ గిరిజన శాసనసభ్యులయిన శ్రీ ఎ. గోవిందనాయక్, శ్రీ పి. సింగన్నదొర, శ్రీ కె. చిట్టినాయుడు, శ్రీ ఎల్.బి. దుక్కు, సిపిఐ పార్టీ సభ్యుడు శ్రీ జి. దేముడు పోడియం వద్దకు వచ్చి గిరిజన శాసనసభ్యుల హక్కులు పరిరక్షించాలని నినాదాలు చేశారు)

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, ఇది చాలా బాధాకరమైన విషయం. The Tribal MLAs are geting agitated as they are not being allowed to speak.

(పోడియం దగ్గర ఉన్న సభ్యులు తమ స్థానాలకు వెళ్ళారు)

1.20 మ. **Sri P. Ashok Gajapathi Raju:-** Speaker Sir, there are lots of other issues which we have to discuss. As per the decisions taken in the Business Advisory Committee meeting, we are supposed to discuss on the issues of adverse seasonal conditions on account of late monsoons in the state, law and order situation, restructuring and closure of public sector undertakings, problems relating to the sale of mirchi by the farmers, construction of Upper Tunga and Almatti, Karsnaka Vignana Sadassulu followed by Janmabhoomi programme, sanction of new engineering and medical colleges, collection of excess revenue from the farmers etc. We cannot throw-up all these important issues. We are willing to discuss all these issues and there is no question of hiding anything Inspite of three days of sitting, we could not be able to discuss anyone of those issues. Does it justify our existence? We are all answerable to the people. Sir, in this august House, it was decided that anybody who comes to the Speaker's Podium, suo motu he can be suspended. Suspending of any collegue is definitely a matter of pain but it is not a pleasure. What is this Sir? Are we accountable to the people? What is it? Parliamentary practices are there which have to be followed by everybody. Nobody is stopping from raising anything. I am just appealing to them to co- operate with the Chair to complete the agenda.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సభ నిర్వహించడానికి ఒక నిమిషానికి రూ. 8,000/- ఖర్చవుతుంది. మీరు 2 గంటల టైమ్ తీసుకున్నారు.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- నిన్న ఒక గంట వేస్టయింది. ఈవాళ 2 గంటలు వేస్టవుతోంది. The tax-payer is paying the bill Sir. తమరి అబ్జర్వేషన్ గంటకు రూ. 8,000/- ఖర్చవుతోందని. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తామంటే ప్రజలు ఏమనుకుంటారు?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- కోట్లాది రూపాయల ప్రజా ధనం దుర్వినియోగమయింది. ఇది ప్రజల సమస్య కాదా? నేనేమీ నా సమస్య అడగలేదు.

(అంతరాయం)

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- ఆమె ఎంతవరకూ వెళ్ళిపోయారంటే,

స్పీకరుగారి మీద డౌట్ ఎక్స్‌ప్రెస్ చేశారు. అంతవరకూ వెళ్ళిపోయారు.

(అంతరాయం)

ఈవాళ ఇంకా అరగంట సమయం వుంది. ఈ అరగంటనూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:-అధ్యక్షా, ఈ సమస్య గురించి అందరూ చర్చించారు. జీరో అవర్‌లో ఈ సమస్యను తీసుకురావడం జరిగింది. చర్చించారు, మా అభిప్రాయాలు మేము చెప్పాము. ప్రభుత్వం కూడా తమ అభిప్రాయాన్ని లాస్టులో చెప్పడం జరిగింది. దీనిపైన ఇంక చర్చ ఏముంది? చర్చ వుండకూడదు కదా. కాబట్టి ప్రొసీడింగ్స్ ప్రారంభించాలి, అందుకు తమరు రూలింగు ఇవ్వాలి. మీరు ఇచ్చే రూలింగుకు వ్యతిరేకంగా ఎవరైనా పట్టుదలకు పోయినట్లయితే మీ అధికారాన్ని ఉపయోగించి ఈ అసెంబ్లీని నడిపించడానికి ప్రయత్నం చేయండి.

(శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతిచే అంతరాయం)

**Mr. Deputy Speaker:-** Whether I have to give a chance to others or not?

**Sri P. Ashok Gajapathi Raju:-** It is left to you Sir. Ultimately, we have to run this august House.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ముఖ్యమంత్రిగారు తప్పుచేసినపుడు వారికి ఒప్పుకోవడానికి బాధ ఏముంది? వారు నీతివంతులైతే సంబంధిత అధికారులమీద చర్య తీసుకోవడానికి బాధ ఏమిటి? సంతకం పెట్టిన ముఖ్యమంత్రిగారిమీద చర్య ఏమి తీసుకున్నారు? కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అది. ఇది ఎవరూ కూడా.....

(అంతరాయం)

అవినీతిని ఎన్నాళ్ళు కాపాడుకుంటారు?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బాపిరాజుగారూ, ఈ రకంగా అయితే నేను హౌజ్‌ను రన్‌చేయలేను. మీ అభిప్రాయం చెప్పండి.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- ఇంతవరకూ మీరే తీసుకొచ్చారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది తరువాత సంగతి. ఎవరు చేశారు, ఎవరు

చేయలేదు అనేదికాదు. మీరు మీ ఒపీనియన్ చెప్పండి.

**Sri Gade Venkat Reddy:-** Speaker Sir, I am not going into the merits and demirts of the case. The matter which has been figured in Zero Hour was also figured in an yesterday's Adjournment Motion. But it was rejected. Earlier also this matter was raised on more than one occasion and the Hon'ble Speaker had convened a meeting with all the Floor Leaders After going through the files, Sri Ch. Vidyasagar Rao has been persistently demanding the Government to take action against the concerned guilty officers, but so far no action has been taken-up and that is the grievance of our Leaders now. But, what I feel is when the matter is already pending before the Court of Law, it is not desirable to go on dragging the issue and let the Government fix a time bound programme as to when they are going to initiate the action if there is any mistake comitted by any person. Let the Government give an assurance with regard to this issue. Once if the Government give an assurance in this direction, let us all be respectable to the concerned Minister, Government and also to the Hon'ble Speaker's ruling Therefore, I request Madam, Smt. N Lakshmi Parvathi to wait for one more month and if the Government do not take action against the concerned guilty, then you can raise the same and fight for action. I request her to sit as we have to discuss other important issues like problems of farmers, tribal people etc.

(అంతరాయం)

*1.30 మ.* ***శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-*** అధ్యక్షా, నాయకులు చెప్పారు. దానితో ఏకీభవిస్తున్నాను. గాదె వెంకటరెడ్డిగారు చాలా స్పష్టంగా చెప్పారు. శాసన సభ కార్యక్రమాలు ఏ విధంగా నడవాలో, శాసనసభ సమయాన్ని ఏ విధంగా వృధా చేయకూడదో వారు బాగా చెప్పినందుకు తమద్వారా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తమకొక న్యాయం, మరొకరికి ఒక న్యాయం అనే పద్ధతిలో వారు చెప్పడం సమంజసంకాదు. ఈ అంశం కోర్టులో పెండింగ్‌లో లేదు ప్రభుత్వం గౌరవప్రదంగా ఉండడానికే నేను చెబుతున్నాను. ఇబ్బంది పెట్టడానికి, వక్రీకరించి ముందు పెట్టడంలేదు. కోర్టులో పెండింగ్‌లో లేదు. ఇందులో రెండు అంశాలు స్పష్టంగా ఉన్నాయి. జనార్ధన్‌రెడ్డిగారు, మేము అందరం ఉన్నాము. అధికారులమీద వెంటనే చర్యలు తీసుకోమన్నాము. అధికారులకి పూర్తి అధికారాలు ధారాదత్తము చేయమని ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చినప్పటికి తాను తప్పుడు నిర్ణయం తీసుకోవడం ముఖ్యమంత్రి పేషీకి పంపడం, ముఖ్యమంత్రి సంతకం చేయడం, ఈ అంశాన్ని జ్యుడిషియరీ అధికారులకు, ముఖ్యమంత్రిగారికి మధ్య ఉన్న సంబంధాలు తేల్చి చెప్పాలి. ఏ.సి.బి. చేయలేదు....

(అంతరాయం)

ఈ రోజు ఈ అంశం మీద మంత్రిగారు ఒక సమాధానం చబితే బాగుంటుంది. ఇప్పుడే కావాలని అనడంలేదు. 10 రోజులకో, 15 రోజులకో, నెల రోజులకో చర్య తీసుకుంటామని చెబితే సరిపోతుంది. ఈ అంశాన్ని ఆమె రిజార్డ్ చేయాలి. సభా సమయాన్ని వృథా చేయడంకాదు. మంత్రిగారు సమాధానం చెబితే సభ సద్దుమణుగుతుంది.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, నేను దీనిని క్లారిఫై చేయదలచాను. విద్యాసాగరరావు మాట్లాడారు. I am not going into the merits and demirts of the case now. పబ్లిక్ లిటిగేషన్ క్రింద కోర్టులో ఇది పెండింగ్‌లో ఉన్నదనే విషయాన్ని క్లారిఫై చేయడానికి నేను నిలబడ్డాను. It is still pending before the Court of Law and the Court has already taken congizance of the matter. విద్యాసాగరరావుగారికి తెలియదు. రెడ్యానాయక్‌గారు పబ్లిక్ లిటిగేషన్ క్రింద దావా కూడా వేస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ వంకా సత్యనారాయణ:-అధ్యక్షా, ఈనాడు కరువు విషయం గురించి చర్చించాలి. శాంతిభద్రతలు చర్చించాలి. గిరిజనులకు సంబంధించిన అంశం చర్చించాలి. రాష్ట్రంలో ముఖ్యమయిన విషయాలు చర్చకు ఉంటే ఇవి ఏమీ దృష్టిలో పెట్టుకోకుండా కేవలం ప్రొసీజరల్ మ్యాటర్స్ మీద సమయాన్ని వృథా చేస్తున్నారు. ప్రజలకు ఏమయితే వాగ్దానాలు చేశారో, ఆ వాగ్దానాలకు భిన్నంగా నడిచే దుస్థితి ఈ రోజు ఈ అసెంబ్లీలో వచ్చింది. దీనిని కాపాడడానికి మీకు అనేక హక్కులు ఉన్నాయి. అయినప్పటికీ ఈ విధంగా సమయం అంతా వృథా చేయడంపట్ల మా పార్టీ ప్రొటెస్ట్ చేస్తూ ఈ టైమ్ వేస్ట్ చేసేవారికి వ్యతిరేకంగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. శాసనసభ్యులు వాకౌట్ చేశారు)

## సంతాప ప్రతిపాదన

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వి.కె. ఆదినారాయణరెడ్డి మృతిపట్ల

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ కె. ఆదినారాయణరెడ్డిగారి మృతిపట్ల సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తపరుస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ ఆదినారాయణరెడ్డిగారు 1962లో గుత్తి నియోజకవర్గంనుండి శాసనసభ్యులుగా

ఎన్నికయ్యారు. వారు స్వాతంత్ర్య సమరయోధులు. సీనియర్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు. 1997 జూలై 18వ తేదీన గుండెపోటుతో మరణించారు. వీరి వయస్సు 80 సంవత్సరాలు. వీరి ఆత్మకు శాంతి చేకూర్చవలసిందిగా ప్రార్థిస్తూ రెండు నిమిషాలపాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిముషాలపాటు మౌనం పాటించింది)

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

**Mr. Deputy Speaker:-** All the papers are deemed to have been laid on the table of the House.

1 A copy of the Notification containing amendment to the A.P. Public Service Commission Regulation, 1963 issued in G.O.Ms.No. 300, General Administration (Services-A) Department, dt. 8-7-1996 as required under Article 320 (5) of the Constitution of India.

2. A copy of the Notification issued in G.O.Rt No. 135, Industries and Commerce (Tex.) Department, dt. 25-2-1997 as required under Section 6 of the A P. Relief Undertakings (Special Provisions) Act, 1971.

3 A copy of the 10th Annual Report of the A.P. State Textile Development Corporation Ltd., Hyderabad for the year 1984-85 together with Audit Report in compliance with Section 619-A (3) of the Companies Act, 1956.

## ప్రభుత్వబిల్లు

## 1997, ఆంధ్రప్రదేశ్ అటవీ (సవరణ) బిల్లు

**Minister for Forests and Environment (Sri N. Ramakishan Rao):-** I beg to move.

"That leave be granted to introduce the Andhra Pradesh Forest (Amendment) Bill, 1997"

**Mr. Deputy Speaker:-** Motion moved.

The Question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Forest (Amendment) Bill, 1997".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

(ప్రవేశపెట్టబడినది)

## సభా కార్యక్రమం

1.40
మ.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- స్పీకర్ సార్, నా హక్కులకోసం పోరాడుతున్నాను.

(అంతరాయం)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, సభా నిబంధనల ప్రకారం ఎవరైనా కొన్ని పద్ధతులు తప్పనిసరిగా పాటించాలి. దానికిగాను కొంత సమయం ఉంటుంది. మా హక్కులను కాపాడుటకు గాను, మీరు చర్యలు తీసుకోవాలి. హౌస్ పీస్‌ఫుల్‌గా లేకపోతే నిబంధనల ప్రకారంగా మీరు చర్యలు తీసుకోవాలి. మేము (సభ్యులం) కంట్రోల్‌లోకి రాము. ఆ విధంగా కంట్రోల్ చేసే బాధ్యత మీపైన ఉంది. హౌస్‌ని ఆర్డర్‌లో పెట్టడానికి మీరు సభా నిబంధనల ప్రకారంగా ఏమి చర్యలు తీసుకొంటారో తీసుకోండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గారు మీరేమైనా చెప్తారా?

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, అధికారులు ముఖ్యమంత్రిగార్కి పంపించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు సంతకం పెట్టారు. జుడీషియల్ విచారణ జరపమని మేము చెప్పాము. మైక్ ఇవ్వండి...

(అంతరాయం)

**Sri P. Ashok Gajapathi Raju:-** If the Members are not interested, we can adjourn

శ్రీ ఎం. కోందడరెడ్డి:- అధ్యక్షా, ట్రైబల్ భూములకు సంబంధించి చర్చ చేసుకోవలసి ఉంది. 304 నిబంధన క్రింద మాట్లాడమని శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావుగారి పేరు మీరు చెప్పారు. మేము అప్పుడే వాకౌట్ చేసి లోపలకి వచ్చాము. మా పార్టీ పక్షాన ఈ విషయంకి సంబంధించినంతవరకు మా అభిప్రాయం చెప్పమంటే చెప్తాము. ఏదేమైనా ప్రధానమైన సమస్యలు చర్చించుకోవాలి. చాలా తక్కువ సమయం ఉంది. వర్షాభావంవల్ల ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు. ఆ అంశాలు కూడా మాట్లాడవలసి ఉంది. విద్యాసాగర్‌రావుగార్కి మనవి చేస్తున్నాను మీరైనా లక్ష్మీపార్వతిగార్కి చెప్పండి. విద్యాసాగర్‌రావు మరి కొంత మంది కొన్ని కొన్ని సందర్భాలలో మాకు సలహాలు ఇస్తే మేము పాటించాము. అందుచేత దయచేసి ఈ సమస్యను ఇంతటితో ముగించి మిగతా కార్యక్రమాలు తీసుకోవాలని కోరుతున్నాను.

**Mr. Deputy Speaker:-** The House is adjourned to meet again at 9 00 a.m. tomorrow.

(Then the House is adjourned at 1.44 p.m. to meet again at 9.00 a.m. on Thursday, the 24th July, 1997.)

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."